

మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

GSTIN 37AMRPM5719R1ZX

RNI-APTEL/2023/88162

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ , ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 186 | ఆదివారం 12- 07 -2026 | పేజీలు : 12 | వెల-3 | No: KNL/3-77(D)/2026-2028

## రైతాంగాన్ని రేవంత్ నిలువునా ముంచేస్తున్నారు



## పిల్లలే మన నిజమైన సంపద

జనాభా నియంత్రణ కాదు..

జనాభా సంరక్షణ నినాదం రావాలి

దక్షిణాదిలో జనాభా తగ్గడం ఆందోళనకరం

ప్రపంచ జనాభా దినోత్సవంలో చంద్రబాబు

2లో




జనాభా నియంత్రణ కాదు.. జనాభా సంరక్షణ నినాదం రావాలని సీఎం చంద్రబాబు అన్నారు. ఒకప్పుడు జనాభా తగ్గాలని అందరం కోరుకున్నామని, ఇద్దరికంటే ఎక్కువ మంది ఉంటే స్థానిక సంస్థల్లో పోటీకి అనర్హులని చెప్పామని అన్నారు. కానీ, ఇప్పుడు పరిస్థితులు మారుతు న్నాయని తెలిపారు. పిల్లలే సంపద అనే మాటను నిజం చేస్తామన్నారు.

## కాళేశ్వరం నీళ్లు ఎత్తిపోయడం కుదరదు

మేడిగడ్డ గేట్లు ఎత్తే ఉంచాలని ఎన్‌డిఎస్‌ఎ ఆదేశాలు

గేట్లు మూస్తేనే నీరు ఎత్తి పోయడానికి అవకాశం

గేట్లు మూస్తే ప్రాజెక్ట్ కొట్టుకు పోతుందని హెచ్చరిక

ప్రజలను తప్పదోవ పట్టించేలా ఈటెల వ్యాఖ్యలు

బిఆర్ఎస్ నేతల సూచనలతోనే మాట మార్చిన ఈటెల

జలశక్తి మంత్రిత్వ శాఖను కలిసి అనుమతి తెస్తే అభ్యంతరం లేదు

ఈటెల, బిఆర్ఎస్ నేతలకే నిర్వహణ బాధ్యత అప్పగిస్తా

మీడియా సమావేశంలో సిఎం రేవంత్ స్పష్టీకరణ

కాళేశ్వరం విషయంలో తమ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వాన్ని దోషిగా నిలబెట్టాలని బీజేపీ నేతలు కుట్రలు చేస్తున్నారని దుయ్యబట్టారు.

2లో



## "పల్లి పల్లి మినిస్టర్"..

### విజయవంతంగా ముగిసిన మంత్రి లోకేశ్ కొరియా పర్యటన



వారం రోజుల్లో 50కి పైగా కంపెనీలతో పెట్టుబడుల కోసం చర్చలు

2లో

ఎల్జీ, హ్యుందాయ్, శాంసంగ్ వంటి దిగ్గజ సంస్థల సానుకూల స్పందన

బుసాన్‌లో ఏపీ పెట్టుబడిదారుల సహాయక కేంద్రాన్ని ప్రారంభించిన లోకేష్

లోకేశ్ వేగాన్ని చూసి 'పల్లి పల్లి' (త్వరగా త్వరగా) మంత్రి అని ప్రశంసించిన కొరియన్లు

ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ చేపట్టిన వారం రోజుల దక్షిణ కొరియా పర్యటన అద్భుతరీతిలో విజయవంతమైంది. భారత్-కొరియా మధ్య వాణిజ్య, ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసే క్రమంలో ఈ పర్యటన ఒక నూతన అధ్యాయానికి

# ధవళేశ్వరం మరింత పటిష్టం..



## కొత్తగేట్లు అమర్చే పనుల్ని ఈనెల 13న ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు

ధవళేశ్వరం బ్యారేజీకి కొత్త గేట్ల ఏర్పాటుకు శ్రీకారం

2లో

రూ.153 కోట్లతో 117 పాత గేట్ల స్థానంలో కొత్తవి

ఈనెల 13న పనులను ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు

పిచ్చుకలంకలో రైతులతో భేటీ, పోలవరం ప్రాజెక్టు పరిశీలన

సీడబ్ల్యూసీ సిఫార్సుల మేరకు బ్యారేజీ ఆధునికీకరణ

ఉభయ గోదావరి జిల్లాలకు జీవనాడిగా, లక్షలాది ఎకరాలకు సాగు, తాగునీరు అందిస్తున్న సర్ ఆర్థర్ కాటన్ ధవళేశ్వరం బ్యారేజీ ఆధునికీకరణకు ఏపీలోని కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. కాలం చెల్లిన పాత గేట్ల స్థానంలో కొత్తవి అమర్చే పనులను ఈ నెల 13న ముఖ్యమంత్రి చంద్రబాబు లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఈ బృహత్ కార్యక్రమం ద్వారా బ్యారేజీని మరింత పటిష్ఠం చేసేందుకు ప్రజా ప్రభుత్వం ముందడుగు వేసింది. బ్యారేజీ గేట్లను నిర్మించి 50 ఏళ్లు దాటడంతో వాటి సర్వీస్ లైఫ్ ముగిసిందని, వాటిని మార్చాలని కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) గతంలోనే సిఫార్సు చేసింది. ఈ సూచనల మేరకు, ప్రస్తుత ప్రభుత్వం బ్యారేజీ భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, ఆధునికీకరణ పనులకు పరిపాలనా ఆమోదం తెలిపింది. మొత్తం రూ.152.95 కోట్ల వ్యయంతో ఈ పనులను చేపట్టనున్నారు. ఇందులో భాగంగా, శిథిలావస్థకు చేరిన 117 ఫ్లడ్ గేట్లను పూర్తిగా తొలగించి, వాటి స్థానంలో అధునాతనమైన కొత్త గేట్లను బిగించనున్నారు. దీంతోపాటు, 12 హెడ్ స్లూయిజ్ గేట్లకు మరమ్మతులు, 175 క్రస్ట్ గేట్లకు

## పరిశోధనలు,ఆవిష్కరణలు, స్టార్టప్‌లపై దృష్టి




యువతకు గవర్నర్ అబ్దుల్ నజీర్ పిలుపు

గురజాడ విశ్వవిద్యాలయ స్నాతకోత్సవంలో పట్టాలు పంపిణీ

2లో

యువత పరిశోధనలు, ఆవిష్కరణలు స్టార్టప్‌ల వైపు అడుగులు వేయాలని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ పిలుపునిచ్చారు. విశాఖపట్నంలో ఏయూ కన్వెన్షన్ హాల్లో జేఎన్టీయూ గురజాడ విశ్విద్యాలయం ప్రథమ స్నాతకోత్సవం జరిగింది. 2023, 2024, 2025 విద్యా సంవత్సరాలకు చెందిన ఉత్తీర్ణులైన విద్యార్థులకు పట్టాలు, ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు బంగారు పతకాలు, ఎండోమెంట్ అవార్డులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ఏపీ గవర్నర్ నజీర్, వీసీ వీవీ.సుబ్బారావు, నిర్మాణ్ ఆర్గనైజేషన్ సీఈఓ మయూర్ పట్నాల, వివిధ యూనివర్శిటీల వీసీలు, రిజిస్ట్రార్లు, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా గవర్నర్ ప్రసంగించారు. విద్యార్థులు కేవలం డిగ్రీలకే పరిమితం కాకూడదని గవర్నర్ వ్యాఖ్యానించారు. మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా ఉపాధి నైపుణ్యాలను పెంపొందించుకోవాలని దిశానిర్దేశర చేశారు.

## సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో మున్సిపల్ ఎన్నికలు

### పురపాలక శాఖ మంత్రి నారాయణ వెల్లడి



మధుర గాయని ఎస్.జానకి గుండెపోటుతో కన్నుమూత

ప్రముఖ గాయని ఎస్. జానకి (88) మైసూరులో కన్నుమూత

2లో



# మోడీ నేరుగా ప్రజలతోనే కనెక్ట్ అవుతారు

మధ్యలో ఇతరుల జోక్యం కోరుకోరు

2లో

మీడియాను దూరంగా పెట్టడంపై జర్నలిస్ట్ ప్రశ్న

విదేశాంగ అధికారి రుద్రేంద్ర టాండన్ జవాబు



ప్రస్తుతం మూడు దేశాల పర్యటనలో భాగంగా న్యూజిలాండ్‌లో ఉన్న భారత ప్రధాని నరేంద్ర మోదీ పొలిటికల్ కమ్యూనికేషన్ స్టైల్‌పై అంతర్జాతీయ మీడియా నుంచి ఆసక్తికర ప్రశ్న ఎదురైంది. భారత రాయబార కార్యాలయ అధికారులతో జరిగిన ఓ ముఖాముఖి సమావేశంలో, ఓ స్థానిక జర్నలిస్ట్ నేరుగా దౌత్యవేత్తలను

## షాబాద్ పరిధిలో కనీవినీ ఎరుగని దారుణం

ఆరుగురని దారుణంగా హత్య చేసిన సైకో

ఫోక్సో కేసు పెట్టారని ముగ్గురి హత్య

విచిత్రంగా భార్యా ఇద్దరు పిల్లల నరికివేత

అనంతరం గ్రామం నుంచి పరార్

2లో

నిందితుడి కోసం గాలిస్తున్న పోలీసులు

సైకోను పట్టుకోవాలంటూ గ్రామస్థుల ఆందోళన



# "పల్లి పల్లి మినిస్టర్"..

శ్రీకారం చుట్టింది. దక్షిణ కొరియా విదేశాంగ శాఖ అధికారిక ఆహ్వానం మేరకు ఈ నెల 5 నుంచి 11 వరకు సాగిన ఈ పర్యటనలో మంత్రి లోకేశ్, ఆయన బృందం అక్కడి ప్రభుత్వ, పారిశ్రామిక వర్గాల నుంచి విశేష గౌరవాన్ని అందుకుంది.

**50కి పైగా కంపెనీలతో కీలక చర్చలు** ఈ పర్యటనలో భాగంగా మంత్రి లోకేశ్ 50కి పైగా కార్పొరేట్ సంస్థల ఉన్నత స్థాయి ప్రతినిధులతో సమావేశమై ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించారు. ఎల్జీ, హ్యుందాయ్, శాంసంగ్, బీఎన్‌కే ఫైనాన్షియల్ వంటి ప్రపంచ ప్రఖ్యాత సంస్థల ప్రతినిధులతో జరిపిన చర్చలు ఫలవంతమయ్యాయి. ముఖ్యంగా ఎల్జీ సంస్థ తమ ప్రధాన కార్యాలయానికి లోకేశ్‌ను ప్రత్యేకంగా ఆహ్వానించి, ఉన్నత స్థాయి బృందంతో గౌరవ విందు ఇవ్వడం ఈ పర్యటనకు లభించిన ప్రాధాన్యతను చాటుతోంది. ఏపీలో కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న పారదర్శక పారిశ్రామిక విధానాలు, మౌలిక సదుపాయాలు, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలపై లోకేశ్ ఇచ్చిన ప్రజెంటేషన్‌కు కొరియన్ కంపెనీల నుంచి అద్భుత స్పందన లభించింది. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను తమ ఉన్నత యాజమాన్యంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని ఆయా సంస్థలు హామీ ఇచ్చాయి.

**బుసాన్‌లో 'అపెక్స్–కొరియా' సెల్ ప్రారంభం** పెట్టుబడిదారులకు మరింత చేరువయ్యేందుకు, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కొరియాలోని ప్రముఖ వాణిజ్య కేంద్రమైన బుసాన్‌లో మంత్రి లోకేశ్ 'అపెక్స్–కొరియా' (ఆంధ్రప్రదేశ్ ఎక్స్‌టర్నల్ ఎంగేజ్‌మెంట్–కొరియా) కేంద్రాన్ని ప్రారంభించారు. ఏపీఈడీబీ ఆధ్వర్యంలో పనిచేసే ఈ ఇన్వెస్టర్ ఫెసిలిటేషన్ సెల్, రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలనుకునే కొరియన్ కంపెనీలకు ఒక వారధిగా పనిచేస్తుంది. ఇప్పటికే శ్రీసిటీ పరిసర ప్రాంతాల్లో 40కి పైగా కొరియన్ కంపెనీలు కార్యకలాపాలు సాగిస్తుండగా, ఈ కొత్త కేంద్రం ఏర్పాటుతో మరిన్ని కంపెనీలు రాష్ట్రానికి వచ్చేందుకు మార్గం సుగమమైంది. పర్యటన ప్రారంభంలో సియోల్‌లోని భారత రాయబారి గౌరంగలాల్ దాస్‌తో భేటీ అయిన లోకేశ్, కొరియాలోని కీలక పరిశ్రమలను ఏపీకి తీసుకురావడంలో చొరవ చూపాలని కోరారు.

**'పల్లి పల్లి' మినిస్టర్ అంటూ ప్రశంసలు** ఆంధ్రప్రదేశ్‌లో 'కియా' మోటార్స్ కేవలం రెండేళ్లలో సాధించిన అసాధారణ విజయాన్ని లోకేశ్ తన ప్రసంగాల్లో ఉదహరించారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న '3ఎస్' మోడల్ (స్పీడ్, స్టెబిలిటీ, సర్వీస్), వేగవంతమైన అనుమతుల విధానం కొరియన్లను అమితంగా ఆకట్టుకుంది. మంత్రి లోకేశ్ పని వేగాన్ని, చొరవను చూసి ముగ్ధులైన కొరియన్ ప్రతినిధులు ఆయన్ను 'పల్లి.. పల్లి మంత్రి' అని ముద్దుగా పిలుచుకున్నారు. కొరియన్ భాషలో 'పల్లి పల్లి' అంటే 'త్వరగా త్వరగా' అని అర్థం. లోకేశ్ బృందం పర్యటన అద్భుతమని కొరియా వాణిజ్య ప్రోత్సాహక సంస్థ (కోట్రా) దక్షిణాసియా విభాగాధిపతి క్యుంగ్‌హూన్ కిమ్ ఎక్స్ వేదికగా ప్రశంసించారు.

# సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో మున్సిపల్ ఎన్నికలు

సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో మున్సిపల్ ఎన్నికలు జరిగే అవకాశం ఉందని ఆంధ్రప్రదేశ్ పురపాలక శాఖ మంత్రి నారాయణ పేర్కొన్నారు. ఈ ఎన్నికలు జరపడానికి సీఎం చంద్రబాబు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారని తెలిపారు. శనివారం పశ్చిమగోదావరి జిల్లాలోని నర్సాపురంలో మంత్రి నారాయణ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పట్టణంలో రోడ్లు, డ్రైనేజీలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మంత్రి నారాయణ వెంట ఎమ్మెల్యే నాయకర్, ప్రజాప్రతినిధులు,అధికారులు ఉన్నారు. అనంతరం నర్సాపురం మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడారు. గోదావరి పుష్కరాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తామని వ్యాఖ్యానించారు. గోదావరి పుష్కరాలకు సుమారుగా 10 కోట్ల మంది భక్తులు వస్తారని ప్రభుత్వం అంచనా వేసిందని తెలిపారు. గత పుష్కరాలకు నాలుగు కోట్ల మంది భక్తులు వచ్చారని పేర్కొన్నారు. ఇప్పటివరకు మున్సిపల్ శాఖకు పుష్కర అభివృద్ధి పనుల నిమిత్తం రూ.150 కోట్లు మంజూరు చేశామని మంత్రి వెల్లడించారు. పుష్కరాలు జరిగే ప్రాంతాల్లో స్పెషల్ ఆఫీసర్ల పర్యవేక్షణలో అభివృద్ధి పనులను పరిశీలిస్తున్నామని చెప్పుకొచ్చారు. త్వరలో శాఖల వారీగా పుష్కర నిధులు మంజూరు చేస్తామని ప్రకటించారు. నిధులు లేకపోయినా తమ ప్రభుత్వం పుష్కరాలకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. రాష్ట్రంలోని పురపాలక సంఘాలకు రూ.1400 కోట్లు యుసీఎఫ్ నిధులు మంజూరు చేశామని వివరించారు. పుష్కరాల నాటికి రోడ్లు, డ్రైన్‌లు, పార్కులు పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారని పేర్కొన్నారు. అర్బన్ ఛాలెంజ్ ఫండ్ ద్వారా నర్సాపురం మున్సిపాలిటీకి రూ.34 కోట్లు కేటాయించామని ప్రస్తావించారు. కేంద్రం ప్రభుత్వం నుంచి అనుమతి రాగానే పనులు ప్రారంభిస్తామని మంత్రి తెలిపారు. ఏపీకి కేంద్రం రూ.14,000 కోట్లు నిధులు కేటాయించిందని వెల్లడించారు. మరో రూ.16 కోట్లు సీఎం కేటాయించారని అన్నారు. ఈ నిధులతో ఏయే ప్రాజెక్టులు చేపట్టాలనే దానిపై డీపీఆర్ సిద్ధం చేస్తున్నామని తెలిపారు. అమృత్ 2.0 ద్వారా రూ.125 కోట్లతో డ్రింకింగ్ వాటర్ పనులు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. పట్టణంలో రెండు ఎస్‌టీపీలను పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నిధులతో నిర్మిస్తున్నామని అన్నారు. జగన్ ప్రభుత్వం ఖజానా ఖాళీ చేసి వెళ్లిపోయిందని విమర్శించారు. అయినా సీఎం చంద్రబాబు కేంద్ర సహకారంతో అభివృద్ధి పనుల కోసం ఎక్కువ నిధులు ఖర్చు చేస్తున్నారని మంత్రి నారాయణ పేర్కొన్నారు

# మధుర గాయని ఎస్.జానకి గుండెపోటుతో కన్నుమూత

భారతీయ సినీ సంగీత ప్రపంచంలో తనకంటూ ఒక సువర్ణాధ్యాయాన్ని లిఖించుకున్న ప్రముఖ గాయని, 'దక్షిణ భారత గాన కోకిల'గా ప్రఖ్యాతి గాంచిన ఎస్.జానకి (శిష్టా శ్రీరామమూర్తి జానకి) ఇకలేరు. గత కొంతకాలంగా వయోభారంతో బాధపడుతున్న ఆమె, శనివారం, జూలై 11న కర్ణాటకలోని మైసూరులో గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు. ఆమె వయసు 88 సంవత్సరాలు. ఆరు దశాబ్దాల పాటు తన గాన మాధుర్యంతో కోట్లాది మంది సంగీత ప్రియులను మంత్రముగ్ధులను చేసిన జానకమ్మ మరణంతో భారతీయ సినీ సంగీత ప్రపంచంలో ఒక శకం ముగిసినట్లయింది. ఆమె మనవరాలు అప్సర వైద్యుల ఈ విషయాన్ని ధ్రువీకరించారు. జానకికి గుండెపోటు రావడంతో ఈ మధ్యాహ్నం 12.49 గంటలకు అపోలో ఆసుపత్రిలో చేర్చారు. అయితే, చికిత్స పొందుతూ రాత్రి 7.30 గంటలకు తుదిశ్వాస విడిచినట్టు ఆసుపత్రి వర్గాలు ప్రత్యేక బులెటిన్ ద్వారా వెల్లడించాయి. ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లా రేపల్లె తాలూకా పల్లపట్ల గ్రామంలో 1938 ఏప్రిల్ 23న శిష్టా శ్రీరామమూర్తి, సత్యవతి దంపతులకు జానకి జన్మించారు. ఆమె తండ్రి ఆయుర్వేద వైద్యుడు, ఉపాధ్యాయుడు. బాల్యం ఎక్కువగా సిరిసిల్లలో గడిచింది. తొమ్మిదేళ్ల వయసులోనే తొలిసారి వేదికపై పాడి తనలోని గాన ప్రతిభను చాటుకున్నారు. మేనమామ సలహాతో మద్రాసు చేరిన ఆమె, ఏవీఎం స్టూడియోస్‌లో సంగీత దర్శకుడు ఆర్. సుదర్శనం వద్ద తన ప్రస్థానాన్ని ప్రారంభించారు. 1957లో తమిళ చిత్రం 'విధియిన్ విలైయాట్టు'తో నేపథ్య గాయనిగా అరంగేట్రం చేసిన జానకి, అదే ఏడాది తెలుగులో 'ఎమ్మెల్యే' చిత్రంలో పాడారు. తొలి సంవత్సరంలోనే ఏకంగా ఆరు భాషల్లో పాటలు పాడి అబ్బురపరిచారు. ఆమె ఆరు దశాబ్దాల సుదీర్ఘ సంగీత ప్రస్థానంలో తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీతో పాటు 20 భారతీయ భాషల్లో, అలాగే ఇంగ్లీష్, జపనీస్, జర్మన్ వంటి విదేశీ భాషల్లోనూ కలిపి 48,000కు పైగా పాటలను రికార్డ్ చేశారు. తన మాతృభాష తెలుగు అయినప్పటికీ, ఆమె అత్యధికంగా కన్నడంలో, ఆ తర్వాత మలయాళంలో పాటలు పాడారు. భావాన్ని బట్టి స్వరాన్ని మార్చడంలో ఆమెకు ఆమే సాటి. అందుకే ఆమెను 'క్వీన్ ఆఫ్ ఎక్స్‌ప్రెషన్ అండ్ మాడ్యులేషన్' అని పిలుస్తారు. పీబీ శ్రీనివాస్, ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం, డాక్టర్ రాజ్‌కుమార్‌లతో కలిసి ఆమె పాడిన యుగళగీతాలు ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచిపోతాయి. ఇళయరాజా, ఎం.ఎస్. విశ్వనాథన్, ఏ.ఆర్. రెహమాన్ వంటి దిగ్గజ సంగీత దర్శకులతో ఆమె చేసిన పని అజరామరం. ఆమె గాత్రానికి 4 జాతీయ పురస్కారాలు, 33 రాష్ట్ర స్థాయి పురస్కారాలు లభించాయి. మైసూరు విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్‌తో సత్కరించింది. 2013లో కేంద్ర ప్రభుత్వం ఆమెను 'పద్మభూషణ్' పురస్కారానికి ఎంపిక చేయగా, తన సంగీత సేవలకు 'భారతరత్న' రావాలని భావిస్తూ ఆ పురస్కారాన్ని సున్నితంగా తిరస్కరించి తన ఆత్మగౌరవాన్ని చాటుకున్నారు. 2017 అక్టోబర్ 28న మైసూరులో నిర్వహించిన కచేరీతో ఆమె తన గాన ప్రస్థానానికి వీడ్కోలు పలికారు. 1959లో వి. రామ్‌ప్రసాద్‌ను వివాహం చేసుకున్న ఆమెకు ఒక కుమారుడు మురళీ కృష్ణ ఉన్నారు. భర్త రామ్‌ప్రసాద్ 1997లో గుండెపోటుతో మరణించారు. కాగా, ఈ ఏడాది జనవరిలోనే ఆమె ఏకైక కుమారుడు మురళీకృష్ణ అనారోగ్యంతో కన్నుమూయడం ఆమెను తీవ్రంగా కలచివేసింది. కుమారుడిని కోల్పోయిన కొద్ది నెలలకే జానకి కూడా భౌతికంగా దూరమవ్వడంతో సంగీత ప్రపంచం శోకసంద్రంలో మునిగిపోయింది.

# మోడీ నేరుగా ప్రజలతోనే కనెక్ట్ అవుతారు

ఉద్దేశించి 'ప్రధాని మోదీ మీడియా సమావేశాలు ఎందుకు నిర్వహించరని ప్రశ్నించారు. దీనికి భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారి, ప్రముఖ దౌత్యవేత్త రుద్రేంద్ర టాండన్ అత్యంత చాకచక్యంగా స్పష్టమైన సమాధానమిచ్చారు. జర్నలిస్ట్ అడిగిన ప్రశ్నకు విదేశాంగ అధికారి రుద్రేంద్ర టాండన్ స్పందిస్తూ.. ప్రధాని రాజకీయ వ్యూహాలను ఒక ప్రభుత్వ అధికారిగా తాను ప్రశ్నించలేనని చెప్తూనే, భారతీయ రాజకీయాల నేపథ్యాన్ని వివరించారు. 'ప్రధాని మోదీ పక్కా భారతీయ రాజకీయవేత్త. సాధారణంగా భారతీయ నాయకులు తమ ఓటర్లతో నేరుగా సంబంధాలు కలిగి ఉండటానికే ఇష్టపడతారు. మధ్యవర్తులు లేదా మీడియా ద్వారా ప్రజలతో మాట్లాడటం కంటే, నేరుగా ప్రజలకే తమ సందేశాన్ని చేరవేయాలని భావిస్తారు' అని టాండన్ పేర్కొన్నారు. ప్రధాని మోదీ ఈ 'డైరెక్ట్ కాంటాక్ట్' విధానంలో అద్భుతమైన నైపుణ్యం సాధించారని, అందువల్లే ఆయన భారతదేశంలో అత్యధిక కాలం పనిచేసిన ప్రధానులలో ఒకరిగా నిలిచారని గుర్తుచేశారు. ప్రజలు ఆయన విధానాన్ని ఆదరించబట్టే వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చారని దౌత్యవేత్త స్పష్టం చేశారు. ప్రధాని మోదీ విదేశీ పర్యటనల్లో ఇలాంటి ప్రశ్నలు రావడం ఇదేం మొదటిసారి కాదు. గత మేలో నార్వే రాజధాని ఓస్లో పర్యటన సందర్భంగా కూడా అక్కడి ప్రధాని జోనాస్ గహర్ స్టోర్‌తో కలిసి మోదీ సంయుక్తంగా మీడియా ముందుకు వచ్చినప్పుడు.. హెల్ లింగ్ అనే నార్వేజియన్ జర్నలిస్ట్ ప్రధాని మోదీని ఉద్దేశించి 'మీరు జర్నలిస్టుల ప్రశ్నలకు ఎందుకు సమాధానం ఇవ్వరు?' అని బహిరంగంగా అడిగారు. అప్పట్లో ఈ అంశం సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారితీసింది.

# షాబాద్ పరిధిలో కనీవినీ ఎరుగని దారుణం

రంగారెడ్డి జిల్లాలోని షాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం జరిగింది. పోక్సో కేసులో జైలు నుంచి వచ్చిన ఓ కిరతాకుడు నరమేథం సృష్టించాడు. ఏకంగా ఆరుగురిని దారుణంగా నరికి చంపాడు. ఆరుగురు హత్యకు గురైన ఘటన కలకలం సృష్టించింది. షాబాద్ మండల కేంద్రంలోని దైవాలగూడలో శుక్రవారం అర్ధరాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. పోక్సో కేసు పెట్టారనే కక్షతో రాజ్‌కుమార్ (28) అనే దుర్మార్గుడు ఈ ఘాతుకానికి ఒడిగట్టాడు. దైవాలగూడకు చెందిన పార్వతి రాజ్ కుమార్ కట్టుకున్న భార్య, ఇద్దరు కుమారులతో పాటు, తనపై పోక్సో కేసు పెట్టిన మైనర్ బాలిక, ఆమె తల్లి లక్ష్మీ, నాయనమ్మ రుక్కమ్మలను కత్తితో నరికి చంపాడు. మొదట షాబాద్ పీఆర్ఆర్ స్టేడియం సమీపంలో ఉన్న మైనరు బాలిక (17)ఇంట్లోకి ప్రవేశించి.. ఆమెను బలవంతంగా లాక్కెళ్లే క్రమంలో బాలిక తల్లి, నాయనమ్మ అడ్డు పడ్డారు. నిందితుడు వారిద్దరినీ కత్తితో పొడిచి చంపాడు. అనంతరం బాలికను దైవాల గూడ సమీపంలోని అఖిల్ సాగర్ చెరువు సమీపంలోకి తీసుకెళ్లి పీక కోసి హత్య చేశాడు. అనంతరం దైవాలగూడలోని తన ఇంటికొచ్చి భార్య సరిత (33)తో పాటు ఇద్దరు కుమారులు పరీక్షిత్ (4), దైవీక్షిత్ (2)లను కత్తితో పీకలు కోసి దారుణంగా హతమార్చాడు. ఆ తర్వాత తండ్రి అరుణ్ కుమార్‌కు ఫోన్ చేసి నేనే ఆరుగురిని చంపాను, నేను కూడా చనిపోతున్నానని చెప్పాడు. దీంతో అరుణ్‌కుమార్ పోలీసులకు సమాచారం అందించారు. షాబాద్ పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఘటనాస్థలిని ఫ్యూచర్‌సిటీ సీపీ తరుణ్ జోషి పరిశీలించారు. బాలికను వేధించాడని ఆమె తల్లి మే 16న పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోక్సో కేసు నమోదు చేసి రాజ్‌కుమార్‌ను అరెస్టు చేశారు. బెయిల్‌పై తిరిగొచ్చిన నిందితుడు.. అర్ధరాత్రి ఈ దారుణానికి పాల్పడ్డాడు. నిందితుడు రాజ్‌కుమార్.. ఏడేళ్ల క్రితం సరితను ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. అయినా భార్యను ఇద్దరు పిల్లలను కూడా చంపడం అతని సైకో మనస్తత్వానికి నిదర్శనంగా చూడాలి. ఆరుగురి హత్య కేసులో మృతుల బంధువుల ఆందోళనతో షాబాద్‌లో ఉద్రిక్తత నెలకొంది. నిందితుడిని తమకు అప్పగించాలంటూ షాబాద్–కంది రహదారిపై బైఠాయించి ధర్నాకు దిగారు. రాజ్‌కుమార్‌ను వెంటనే అరెస్ట్ చేయకపోతే మరొకరి ప్రాణం తీస్తాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిందితుడు రాజ్‌కుమార్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడని, ఏడు ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నామని ఫ్యూచర్‌సిటీ సీపీ తరుణ్ జోషి తెలిపారు. నిందితుడు భార్య, పిల్లలను కూడా హత్య చేయడం పోలీసులను సైతం ఆశ్చర్యానికి గురి చేసిందని సీపీ తెలిపారు.

# సమాచారంతో పూర్తి చేసిన ఎన్యుమరేషన్ ఫారాలను బి.ఎల్.ఓ లకు అందజేయండి.

**నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి శారదా దేవి.**



**తిరుపతి బ్యూరో చీఫ్ జూలై 11 నంది పత్రిక**ప్రత్యేక ఓటర్ల సవరణ ( ఎస్ ఐ ఆర్) ప్రక్రియ లో భాగంగా మీకు అందించిన ఎన్యుమరేషన్ ఫారాలను పూర్తి చేసి బూత్ లెవెల్ ఆఫీసర్లకు అందజేయాలని తిరుపతి నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ శారదా దేవి ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం నగరంలోని కెనడీ నగర్, ప్రకాశం పార్క్, కొర్లగుంట, కృష్ణాపురం ఠానా తదితర ప్రాంతాల్లోను, సచివాలయాల్లో జరుగుతున్న ప్రత్యేక ఓటర్ల సవరణ ప్రక్రియను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రత్యేక ఓటర్ల సవరణ( ఎస్ ఐ ఆర్) ప్రక్రియను వీలైనంత త్వరగా రెండు రోజుల్లో. పూర్తి చేయాలని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన ఎన్యుమరేషన్ ఫారాలను పరిశీలించి సేకరించాలని తెలిపారు. తగు సమాచారంతో పూర్తి చేసిన చేసిన ఎన్యుమరేషన్ ఫారాలను బూత్ లెవెల్ ఆఫీసర్లకు అందజేయాలని ప్రజలను కోరారు. పూర్తి చేసి ఇచ్చిన ఫారాలను వెంటనే డిజిటలైజేషన్ చేయాలని సూచించారు. బి.ఎల్.ఓ లు, సిబ్బంది అధికారులతో పరస్పరం సహకరించుకుని ప్రత్యేక ఓటర్ల సవరణ (హ×=) ప్రక్రియను గడువు లోపు పూర్తి చేయాలని తెలిపారు. తద్వారా ఖచ్చితమైన, పాదర్శకమైన ఓటర్ల జాబితా సిద్ధం చేసేందుకు వీలుంటుందని తెలిపారు. ప్రజలు కూడా ఈ సర్ కార్యక్రమానికి సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఈఆర్ఓ లు గుణశేఖర్, మూర్తి, కరుణాకర్, సూపర్ వైజర్లు, బూత్ లెవెల్ ఆఫీసర్లు, తదితరులు ఉన్నారు.



# పిల్లలే మన నిజమైన సంపద

విజయవాడలో నిర్వహించిన ప్రపంచ జనాభా దినోత్సవ కార్యక్రమంలో చంద్రబాబు ప్రసంగించారు. ప్రపంచవ్యాప్తంగా జనాభా తగ్గిపోతోంది. యువత ఆశలు, ఆకాంక్షలను సాకారం చేయాలి. ఆడపిల్లలు ఇప్పుడు ఇంటికి భారం కాదు.. ఆస్తి. ఐటీ చదువుకోవాలని గతంలో ఆడపిల్లలను ప్రోత్సహించా. వరకట్నం కాదు.. ఆడపిల్లలకే ఎదురుకట్నం ఇచ్చే పరిస్థితి వచ్చింది. పిల్లలు వద్దనుకునే దంపతులు పెరగడం దురదృష్టకరం అన్నారు. దక్షిణాది రాష్ట్రాల్లో ఏటా జనాభా తగ్గిపోతోంది. నగరాలు, అర్బన్ ప్రాంతాల్లో జనాభా బాగా తగ్గిపోతోంది. పిల్లల సంఖ్య తగ్గి.. వృద్ధుల సంఖ్య పెరుగుతోంది. ఇంట్లో పెద్దలు లేకపోతే పిల్లల పెంపకంలో అనేక ఇబ్బందులు వస్తాయి. పిల్లలే మన రాష్ట్ర సంపద.. వారితోనే ఆర్థిక ప్రగతి. సరిపడా జనాభా లేకుంటే అనేక సమస్యలు వస్తాయని హెచ్చరించారు. పిల్లల్ని పెంచే బాధ్యతను తండ్రి కూడా తీసుకోవాలి. ఇంటిపని, వంటపని అనే తేడా లేదు. అన్నింట్లోనూ మగవాళ్లు సాయం చేయాలి. సంజీవిని కింద డిజిటల్ ఆరోగ్య రికార్డులు తీసుకుంటున్నాం. మెంటల్ సిక్‌నెస్ అతిపెద్ద సమస్యగా తయారైంది. సోషల్ మీడియా వల్ల మానసిక సమస్యలు పెరుగుతున్నాయి. విలువైన సమయం వృథా చేసుకుంటున్నారు. నేటి యువత యోగా, ధ్యానం అలవరచుకోవాలని సూచించారు. 60 ఏళ్లు దాటాక సమాజం కోసం పని చేయాలి. జీవితాంతం నేర్చుకుంటూనే ఉండాలి. నైపుణ్యాలు పెంచుకోవాలి. నియంత్రణ లేకుంటే ఏ టెక్నాలజీ అయినా ప్రమాదమే. ప్రతి ఒక్కరూ జీవితాన్ని సరిగా ప్లాన్ చేసుకోవాలి. జనాభా తగ్గిపోతే అనుకున్న లక్ష్యాలు సాధించలేం. 2040కే స్వర్ణాంధ్ర సాధించుకునే సత్తా మనకుందఅని చంద్రబాబు అన్నారు.ప్రపంచ జనాభా దినోత్సవం 2026 చరిత్రలో నిలిచిపోతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. విజయవాడలోని అంబేద్కర్ కళావేదిక వద్ద ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. వైద్య ఆరోగ్యం, కుటుంబ సంక్షేమశాఖ ఏర్పాటు చేసిన స్టాళ్లను ఆసక్తిగా తిలకించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి వైద్యులు, వైద్య కళాశాలకు చెందిన విద్యార్థులు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. నేడు ప్రపంచంలో ఎక్కడ చూసినా అత్యధిక ఆదాయం సంపాదించేవారు తెలుగువారేనని తెలిపారు. ఆరోజు ఐటీ గురించి మాట్లాడానని.. ఈరోజు ఏఐ గురించి మాట్లాడుతున్నానని చెప్పారు. ఆనాడు తల్లిదండ్రులు ఆడపిల్లలను చదివించాలంటే చాలా ఆలోచన చేసే వారని పేర్కొన్నారు. ఆనాడు త్వరగా పెళ్లిళ్లు చేసి అత్తగారింటికి పంపిస్తే బాధ్యత అయిపోతుందని అనుకునేవారని సీఎం చంద్రబాబు చెప్పారు. అప్పుడు మగపిల్లలకు పోటీగా ఆడపిల్లలు ఎదగాలని బాగా చదివించాలని చెప్పానని గుర్తుచేశారు. ఉద్యోగాల్లో, కాలేజీల్లో 33 శాతం రిజర్వేషన్లు కూడా ప్రవేశపెట్టామని తెలిపారు. అప్పుడు వరకట్నం ఉండేదని.. ఇప్పుడు ఎదురు కట్నం వచ్చిందని ప్రస్తావించారు. ఆడపిల్లలే ఎదురు కట్నం తీసుకునే పరిస్థితి వచ్చిందని తెలిపారు. నేడు భర్తల కన్నా భార్యల ఆదాయం ఎక్కువగా ఉందని వివరించారు. తనకన్న తన సతీమణి ఆదాయం, తన కొడుకు కంటే.. తన కోడలు ఆదాయమే ఇప్పుడు ఎక్కువుగా ఉందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# కాళేశ్వరం నీళ్లు ఎత్తిపోయడం కుదరదు

మాజీమంత్రి హరీశ్‌రావు సూచనల మేరకే ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడారని ఆరోపించారు. కాళేశ్వరంపై ఎంపీ ఈటల అవాస్తవాలు చెప్పారని ధ్వజమెత్తారు. ఎంపీ ఈటల అంటే తమకు గౌరవమేనని తెలిపారు. ఆ వ్యాఖ్యలతో ఈటల తన గౌరవం పోగొట్టుకున్నారని విమర్శించారు. ప్రజలకు వాస్తవాలు తెలిపేందుకే తాము ప్రయత్నిస్తున్నామని అన్నారు. శనివారం మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, ప్రజలను తప్పుదోవ పట్టించేలా బిఆర్ఎస్ నేతలు, ఎంపి ఈటెల చేస్తున్న ప్రకటనలు దారుణమని అన్నారు. డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ కూడా మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఎన్‌డిఎస్‌ఎ ఇచ్చిన నివేదిక, ఆదేశాల మేరకు తాము నడుచుకుంటున్నామని స్పష్టం చేశారు. కేంద్రంలో పలుకుబడి ఉన్న బిజెపి ఎంపిగా ఈటెల రాజేందర్ జలశక్తి మంత్రిత్వ శాఖను కలిసి, ఎన్‌డిఎస్‌ఎ ఆధ్వర్యంలో కాళేశ్వరం నీటిని ఎత్తి పోస్తే తమకు అభ్యంతరం లేదని తేల్చి చెప్పారు. ఎన్‌డిఎస్‌ను కలసి నీటిని ఎత్తి పోసేందుకు అనుమతి తెస్తే అందుకు ప్రభుత్వానికి ఎలాంటి అభ్యంతరం ఉండబోదన్నారు. ఎన్‌డిఎస్‌ఎ ఆదేశాల మేరకు మేడిగడ్డ గేట్లు ఎత్తే ఉంచామని అన్నారు. మేడిగడ్డ గేట్లు మూస్తేనే కన్నెపల్లి వద్ద పంపులు నడపడానికి వీలుంటుంద న్నారు. అలా కాకుండా పారుతున్న నీటని ఎత్తిపోయడం సాధ్యం కాదన్నారు. ఇకపోతే పట్టిసీమ కోసం నీటిని వదులుతున్నామని చేస్తున్న ఆరోపణలపైనా సిఎం మండిపడ్డారు. పోలవరం పూర్తి చేసుకునే వరకు పట్టిసీమను కట్టుకున్న విషయం ఆనాటి మంత్రి హరీష్ రావుకు తెలియదా అన్నారు. కావాలనే బురదజల్లే ప్రయత్నాలు చేయడంపై మండిపడ్డారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో నీటిని ఎత్తి ప ఓయడం కుదరదని సిఎం తేల్చారు. ఒకవేళ గేట్లు మూస్తే భద్రాచలం వరకు ముంపు తప్పదని ఎన్‌డిఎస్‌ఎ తెలిపిందని అన్నారు. కేసీఆర్ హయాంలో 2019 జూన్ 21వ తేదీన కాళేశ్వరం ప్రారంభించాక, కేసీఆర్ హయాంలోనే మేడిగడ్డ లోపాలు బయటపడ్డాయని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు ప్రారంభించిన 11 నెలల్లోనే లోపాలు బయటపడ్డాయని చెప్పుకొచ్చారు. మేడిగడ్డ బ్యారేజ్ నిర్మాణంలో లోపాలు ఉన్నాయని.. 2020 మే 18వ తేదీన ఈఈ రమణారెడ్డి కేసీఆర్ ప్రభుత్వానికి లేఖ రాశారని ప్రస్తావించారు. లోపాలు సవరించాలని అప్పట్లోనే ఇంజినీర్లు సూచించారని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో నిర్లక్ష్యంతో లోపాలు పెరిగి పెద్దవై బ్యారేజ్ కుప్పకూలిందన్నారు. 2022 జులై 14వ తేదీన వరదలకు కన్నెపల్లి పంప్‌హౌస్ దెబ్బతిందని చెప్పారు. ఇప్పటికీ కన్నెపల్లి పంప్‌హౌస్ వినియోగంలోకి రాలేదని తెలిపారు. 2023 అక్టోబర్ 21వ తేదీన మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోయిందని ప్రస్తావించారు. మేడిగడ్డ బ్యారేజ్ కుంగుబాటుపై.. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడే ఎన్డీఎస్ఏ కమిటీ ఏర్పాటు చేసిందని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీలు నీటి నిల్వకు అనుకూలం కావని ఎన్డీఎస్ఏ తేల్చిచెప్పిందని అన్నారు. ప్లానింగ్, డిజైనింగ్, నిర్మాణం, నిర్వహణ లోపాలపై.. గతంలోనే ఎన్డీఎస్ఏ కమిటీ నివేదిక ఇచ్చిందని ప్రస్తావించారు. ప్రాథమిక, తుది నివేదికల్లో ఎన్డీఎస్ఏ అదే విషయం చెప్పిందని అన్నారు. లోపాలు సవరించాలని నిపుణులు చెప్పినా ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. మొదట్లోనే స్పందించకపోవడంతో ఈ సమస్య పెద్దది అయిందని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, హరీశ్‌రావు తమ ప్రభుత్వంపై పదేపదే అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ధవళేశ్వరం మరింత పటిష్ఠం...

కొత్త రబ్బరు సీల్స్, 734 రోలర్ బేరింగ్స్ అమర్చనున్నారు. బీఈసీఓఎమ్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఈ పనులను దక్కించుకోగా, రెండేళ్లలో పూర్తిచేసి ప్రభుత్వానికి అప్పగించనుంది. గత వైసీపీ ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణపై తీవ్ర నిర్లక్ష్యం చూపిందన్న విమర్శలు ఉన్నాయి. పులిచింతల, గుండ్లకమ్మ ప్రాజెక్టుల గేట్లు కొట్టుకుపోయినా పట్టించుకోలేదని, ధవళేశ్వరం బ్యారేజీ విషయంలోనూ కనీస మరమ్మతులు చేపట్టలేదని ఆరోపణలు వచ్చాయి. అయితే, 2014లో టీడీపీ ప్రభుత్వం రూ.31.77 కోట్లతో 58 గేట్లకు మరమ్మతులు చేయించింది. ఇప్పుడు పూర్తిస్థాయి ఆధునికీకరణకు నూతన ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

**ముఖ్యమంత్రి పర్యటన వివరాలు** ఈ నెల 13న ఉదయం 10:25 గంటలకు ఉండవల్లి నివాసం నుంచి బయలుదేరనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, 11:25 గంటలకు ధవళేశ్వరం బ్యారేజీ వద్ద నూతన గేట్ల ఏర్పాటు పనులకు శంకుస్థాపన చేస్తారు. అనంతరం 11:45 గంటలకు ఆత్రేయాపురం మండలం పిచ్చుకలంక గ్రామంలో రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 1:20 గంటలకు పోలవరం ప్రాజెక్టును సందర్శిస్తారు. అక్కడ ఈసీఆర్ఎఫ్ గ్యాప్ 2 పనులు, పవర్ హౌస్ నిర్మాణాన్ని పరిశీలించి, అధికారులతో సమీక్ష నిర్వహిస్తారు. సాయంత్రం 5:20 గంటలకు పోలవరం పర్యటన ముగించుకుని తిరిగి అమరావతికి చేరుకుంటారు.

# పరిశోధనలు,ఆవిష్కరణలు, స్టార్టప్‌లపై దృష్టి

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటాసైన్స్, రోబోటిక్స్ వంటి సాంకేతికతను సమాజ శ్రేయస్సు కోసం ఉపయోగించాలని మార్గనిర్దేశర చేశారు. విద్యార్థులను ప్రపంచస్థాయి పౌరులుగా తీర్చిదిద్దడంలో అధ్యాపకులు, విద్యాసంస్థలదే కీలక పాత్ర అని తెలిపారు. జేఎన్‌టీయూ జేవీ క్యాంపస్‌లో ఉన్నత విద్యా ప్రమాణాలతో విద్యాబోధన అందిస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థులకు అవసరమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వెల్లడించారు. క్యాంపస్‌లో జల సంరక్షణ పటిష్ఠంగా అమలు చేస్తున్నారని గవర్నర్ కొనియాడారు. సింగిల్ యూజ్ ఎ÷–లాస్టిక్‌ను నిషేధించడం, క్యాంపస్ అంతటా ఎలక్ట్రిక్ వాహనాల వాడకాన్ని ప్రోత్సహించడం ద్వారా యూనివర్శిటీని 'నెట్ జీరో క్యాంపస్'గా మార్చేందుకు కృషి చేస్తున్నారని కితాబు ఇచ్చారు. సమ్మర్ ఇంటర్న్‌గా సివిల్ ఇంజినీరింగ్ విద్యార్థులు హాస్టల్ బిల్డింగ్‌ల రిపేర్లు, రినోవేషన్ పనులను స్వయంగా పూర్తి చేయడం గొప్ప విషయమని ప్రశంసించారు. జాతీయ విద్యా విధానం 2020 ద్వారా సృజనాత్మకత, విమర్శనాత్మక ఆలోచన, నైతిక విలువలతో కూడిన విద్య అందుతుందని గవర్నర్ నజీర్ పేర్కొన్నారు.

# నంద్యాలలో తొలిసారిగా శ్రీ జగన్నాథ స్వామి వారి రథయాత్ర.






## జూలై 16 గురువారం మద్యాహ్నం 3 నుంచి రథయాత్ర ప్రారంభం.

**నంద్యాల సిటీ బ్యూరో జులై 11 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణంలో తొలిసారిగా ఇస్కాన్ ఆధ్వర్యంలో శ్రీ జగన్నాథ స్వామివారి రథయాత్ర నిర్వహిస్తున్నట్టు ఇస్కాన్ టెంపుల్ రఘు వంశ రామ్ దాస్ పేర్కొన్నారు.నంద్యాల ఎస్బిఐ కాలనీలోని ఇస్కాన్ టెంపుల్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనకు ఎంతో దూరంలో ఉన్నా పూరీ క్షేత్రంలో ,ఒరిస్సా రాష్ట్రంలో జరిగే ప్రపంచంలోనే అతి పెద్ద సంఖ్యలో పాల్గొనే శ్రీ జగన్నాథ రథ యాత్ర మన నంద్యాలలో తొలిసారి శ్రీ జగన్నాథ రథయాత్ర జూలై 16 న గురువారం మధ్యాహ్నం 3 గంటల నుంచి ప్రారంభం అవుతుందన్నారు.నిత్యం పూజలందుకునే శ్రీ జగన్నాథ బలదేవ,సుభద్రల మూలవరులనే రథం మీద దర్శించుకొని సేవించుకునే మహాభాగ్యం నంద్యాల ప్రజలకు దక్కింది అన్నారు.దేశ నలుమూలల నుంచి వైష్ణవ భక్తుల రాక,రథయాత్ర సమయంలో అందరిని ఆనందోత్సాహాలతో ముంచెత్తే నృత్యాలు,హరినామ సంకీర్తన లు ఉంటాయన్నారు.పూరీ జగన్నాథ రథయాత్ర తరహాలో నిర్వహించనున్న ఈ మహోత్సవం ఈ నెల 16వ తేదీ గురువారం మధ్యాహ్నం 3 గంటలకు టెక్కె మార్కెట్ యార్డ్ నుంచి ప్రారంభం కానుంది. రథయాత్ర టెక్కె మార్కెట్ యార్డ్ నుంచి పద్మావతి నగర్, టీటీడీ రోడ్, శ్రీనివాస్ సెంటర్, గాంధీ చౌక్, సంజీవ నగర్ గేట్ మీదుగా సౌజన్య కళ్యాణ మండపం వరకు వైభవంగా సాగనుంది.

ముగింపు వేదిక వద్ద స్వామివారికి ప్రత్యేక పూజలు, 56 రకాల మహాభోగ నివేదన, మహా హారతి, జగన్నాథ లీలా ప్రవచనాలు నిర్వహించనున్నారు. భక్తులు స్వయంగా నేతి దీపాలు సమర్పించే అవకాశంతో పాటు... సుమారు రెండు వేల మందికి అన్నదాన ప్రసాద వితరణ కూడా చేపట్టనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

ఈ ఆధ్యాత్మిక మహోత్సవంలో నంద్యాల ప్రజలందరూ పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని ఇస్కాన్ ప్రతినిధులు పిలుపునిచ్చారు.







# గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్తున్నారా...?

## అయితే ఆ దారిలో వెళ్లేముందు ఒక్కసారి ఆలోచించండి!

### సగం కూల్చిన వాటర్ ట్యాంక్...

### మిగతా సగం ఎందుకు అలాగే వదిలేశారు?





**క్యాపిటల్ వాయిస్, గుంటూరు** :-గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి ప్రాంగణంలో సగం వరకు కూల్చివేసి అలాగే వదిలేసిన వాటర్ ట్యాంక్ తీవ్ర ప్రమాదానికి కారణమయ్యే పరిస్థితి నెలకొంది. ఎప్పుడు పై నుంచి శిథిలాలు కూలిపోతాయో తెలియని పరిస్థితిలో రోగులు, వారి బంధువులు భయాందోళనకు గురవుతున్నారు. ఈ మార్గంలో ప్రతిరోజూ వందల సంఖ్యలో రోగులు, వారి సహాయకులు రాకపోకలు సాగిస్తుంటారు. ముఖ్యంగా ఎం.సి.హెచ్. (మదర్ అండ్ చైల్డ్ హెల్త్) బ్లాక్‌కు వెళ్లే గర్భిణీ స్త్రీలు ఇదే మార్గాన్ని ఉపయోగిస్తున్నారు. అయినప్పటికీ ప్రమాదకరంగా మారిన ఈ నిర్మాణాన్ని పూర్తిగా తొలగించడంలో అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అంతేకాకుండా, ఇదే ప్రాంతంలో ద్విచక్ర వాహనాల పార్కింగ్ ఏర్పాటు చేయడంతో వందల సంఖ్యలో వాహనాలు నిలిపివేస్తున్నారు. ఒకవేళ శిథిలాలు కూలిపోతే ప్రాణనష్టం, ఆస్తినష్టం సంభవించే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత సూపరింటెండెంట్ హయాంలోనే ఈ సమస్యను పట్టించుకోలేదని, అదే నిర్లక్ష్య ధోరణి ఇప్పటికీ కొనసాగుతోందని ఆసుపత్రికి వచ్చే ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రస్తుత సూపరింటెండెంట్ అయినా ఈ ప్రమాదకర పరిస్థితిపై వెంటనే స్పందించి వాటర్ ట్యాంక్‌ను పూర్తిగా తొలగించి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పిస్తారా? లేక గత సూపరింటెండెంట్ మాదిరిగానే ఈ సమస్యను పట్టించుకోకుండా వదిలేస్తారా? అనే ప్రశ్నలు ఇప్పుడు సర్వత్రా వినిపిస్తున్నాయి.

# సర్ ను వేగవంతం చేయండి...

## టిడిపి కో క్లస్టర్ రవి కుమార్ యాదవ్

### ఒక్క ఓటు కూడా సర్ తో తొలగించ రాదు.



**జూపాడుబంగ్లా,జూలై :11:( నందిపత్రిక )** మండలంలో సర్ ఓట్ల నమోదు కార్యక్రమంను వేగవంతం చేయాలని బిఎల్ఓ లను మండల టిడిపి కో క్లస్టర్ రవి యాదవ్ కోరారు. మండలంలో సర్ కార్యక్రమం నమోదు కార్యక్రమం జరుగుతుందని ఏ ఒక్కరి ఓటు నమోదు కాకుండా ఉండరాదని ఆ విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. శనివారం జూపాడు బంగ్లా మండల కేంద్రంలోని ఐదు బూతులలో జరుగుతున్న సర్ కార్యక్రమం ఆయన పరిశీలించారు. ఓటు నమోదు పారంను నింపే విధానంలో ఓటర్లకు బిఎల్వోలు సహకరించాలని ఆయన తెలిపారు. సర్ కార్యక్రమం చివరి తేదీ నాలుగు రోజులు మాత్రమే ఉందని ప్రజలు త్వరపడి ఓటు నమోదు చేయించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుధాకర్, చిన్న నరసింహులు, షాలు, భరత్, సుబ్బన్న, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గాజులపల్లె గిద్దలూరు రహదారిలో సర్వ లక్ష్మి నరసింహ స్వామినీ దర్శించుకున్న “జబర్దస్త్ కామెడీ షో“ వర్ష.

### ఆలయ చైర్మన్ రేచర్ల నాగేంద్ర,చిన్న ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం.

### పూజా కార్యక్రమాన్ని నిర్వహించిన ఆలయ పూజారులు రంగనాయకులు, పవన్

**శిరివెళ్ల (నంది పత్రిక)** నంద్యాలబి ఒంగోలు జాతీయ రహదారిలో అభయరణ్యం లో మహదేవపురం గ్రామ సమీపంలో వెలిసిన నల్లమల అడవిలో గల శ్రీ సర్వ లక్ష్మి నరసింహ స్వామి ఆలయాన్ని జబర్దస్త్ కామెడీ షో తో మంచి గుర్తింపు తెచ్చుకున్న జోడి టీం వర్ష సమేతంగా దర్శించి స్వామివారికి పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో జయచంద్ర రెడ్డి ఆదేశాల మేరకు సర్వ నరసింహ స్వామి ఆలయ చైర్మన్ రేచర్ల నాగేంద్ర, చిన్న ఆధ్వర్యంలో అర్చక స్వాములు రంగనాయకులు, పవన్ “జబర్దస్త్“ వర్ష వారికి పూర్ణకుంభంతో వేదమంత్రాల మధ్య ఘన స్వాగతం పలికి ప్రత్యేక రకరకాల రంగులతో కూడిన పుష్పాలతో, వివిధ రకాల పండ్లతో నరసింహస్వామిని అలంకరించి పూజలు నిర్వహించి ఆశీర్వదించారు. వివిధ రాష్ట్రాల నుండి జిల్లాల నుండి గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు హాజరై ప్రశాంతతను, సుఖసంతోషాలను, ఐశ్వర్యం కోసం శ్రీ సర్వ లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకున్నారు.



# ఆగివున్న స్కూటర్ ను ఢీ కొట్టిన అశోక్ లే లాండ్ వాహానం

### ఒకరు మృతి




**వైస్సార్ కడప జిల్లా** కాజీపేట మండలం అగ్రహారానికి చెందిన వెల్దుర్తి బాలాంజనేయులు తన భార్య వెల్దుర్తి పిరాంబి నెరవాడ వెంగమాంబ ఉత్సవాలు జరుగుతున్నందున అమ్మవారిని దర్శించుకుని తిరుగు ప్రయాణం లో దుర్ఘటన బద్వేలు మైదుకూరు మధ్యలో డి అగ్రహారం దగ్గర ఇరువురు పక్కన ఆపుకుని ఉన్న సమయంలో వెనక నుండి వస్తున్న అశోక్ లేలాండ్ వాహనం ఢీకొనటంతో పి రాంబి అక్కడికక్కడే చనిపోయారు బాలాంజనేయులు కడప ఆసుపత్రికి తరలించారు ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని తెలిపారు

# వాట్సాప్ గ్రూపుల్లో అనుచిత వ్యాఖ్యలు చేస్తే కఠినమైన చర్యలు తప్పవు

### గ్రూప్ అడ్మిన్ పై చర్యలు

### ఒంటిమిట్ట సిఐ వెంకటేశ్వర్లు,హెచ్చరిక



**సిద్ధవటం, జూలై 11** సోషల్ మీడియా వాట్సాప్ గ్రూప్ లో రెచ్చగొట్టే ప్రసంగాలు వివాద స్పదమైన వ్యాఖ్యలు చేస్తే గ్రూప్ అడ్మిన్ లపై కఠినమైన చర్యలు తీసుకుంటామని ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు హెచ్చరించారు ఈ సందర్భంగా ఆయన శనివారం మాట్లాడుతూ సిద్ధవటం ,ఒంటిమిట్ట నందలూరు మండలాల సోషల్ మీడియా వాట్సాప్ గ్రూప్ లో ఒక నెల నుండి వివాదాస్పదమైన వ్యాఖ్యలు చేస్తున్నారని కొంతమంది గ్రూపులుగా విడిపోయి రెచ్చగొట్టే ప్రసంగాలు అసభ్యకరమైన పోస్టింగ్ పెట్టడం పట్ల ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా పోస్టింగ్ చేస్తున్నారని కొన్ని వాట్సాప్ గ్రూప్ లపై పోలీసుల నిఘా వేచి ఉంచామని గ్రూప్ అడ్మిన్ లపై చట్టరీత్యా చర్యలు తప్పవని పేర్కొన్నారు

# కల్లూరులో సర్ ప్రత్యేక ఓటర్ల క్యాంప్..

## పకడ్బందీగా పరిశీలించిన జేసీ నూరుల్ కమర్





**నంది పత్రిక కర్నూలు బ్యూరో :** ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం కర్నూలు జిల్లా కల్లూరు గ్రామ పరిధిలో శనివారం 'హ×=' (ప్రత్యేక సమగ్ర సవరణ) కార్యక్రమంలో భాగంగా ఓటర్ల ప్రత్యేక అవగాహన, దరఖాస్తుల స్వీకరణ క్యాంప్‌ను పకడ్బందీగా నిర్వహించారు. కల్లూరు పరిధిలోని పోలింగ్ స్టేషన్ నంబర్లు 100 నుండి 120 వరకు సంబంధించిన అన్ని బూత్‌ల పరిధిని ఒకే కేంద్రంగా అనుసంధానించి ఈ ప్రత్యేక క్యాంప్‌ను ఏర్పాటు చేశారు. ఈ కేంద్రంలో సంబంధిత బూత్ లెవెల్ అధికారులు (దీూా) అందరూ హాజరై ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరిస్తూ విధులు నిర్వహించారు. ఈ ప్రత్యేక క్యాంప్‌ను కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ & ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (జు=ా) నూరుల్ కమర్, అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ూజు=ా) మరియు డిప్యూటీ తహసీల్దార్ అందాల గారు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జేసీ నూరుల్ కమర్ ప్రతి బీఎల్ఓ టేబుల్ వద్దకు వెళ్లి ఓటర్ల ఎన్యూమరేషన్ ఫార్మ్‌ల నమోదు ప్రక్రియను, ప్రజలకు అందిస్తున్న సేవలను నిశితంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

**నిబంధనల ప్రకారం ఓటర్ల జాబితా ప్రక్షాళన:**

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. ఓటర్ల జాబితాలో ఎటువంటి తప్పులు లేకుండా పారదర్శకంగా రూపొందించడమే లక్ష్యంగా ఈ 'హ×=' ప్రక్రియ కొనసాగుతోందన్నారు. బీఎల్ఓలు క్షేత్రస్థాయిలో మరణించిన ఓటర్లు, డూప్లికేట్ (రెండు చోట్ల ఓటు ఉన్నవారు), గుర్తించలేని (ఖఅీఖఎఝఎశ్రీవ) ఓటర్లు, అలాగే శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వలస వెళ్ళిన (ూవతీఝఅవత్‌శ్రీఎ ూాష్ట్రఅట్‌వస) ఓటర్ల వివరాలపై ప్రత్యేక దృష్టి సారించి జాబితాను ప్రక్షాళన చేయాలని ఆదేశించారు. అదే సమయంలో కొత్త ఓటర్ల నమోదు, తప్పుల సవరణ, తొలగింపులకు సంబంధించిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం తక్షణమే స్వీకరించి ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఈ క్యాంప్‌నకు స్థానిక ప్రజలు భారీగా తరలివచ్చి తమ ఎన్యూమరేషన్ ఫార్మ్‌లను సమర్పించడంతో పాటు, ఓటరు జాబితా సవరణలపై అధికారుల నుండి అవసరమైన మార్గదర్శకాలను పొందారు. ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి ఈ విడత సవరణ కార్యక్రమాన్ని

అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.

# కడప జిల్లా పోలీస్

## ఈగల్ అవగాహన కార్యక్రమం

గౌరవనీయులైన కడప జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు, కడప డీఎస్పీ గారి ఉత్తర్వుల ప్రకారం, కడప టూ టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ గారి ఆధ్వర్యంలో యానాది కాలనీలో ఈగల్ (జూూ+ూజు) అవగాహన సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో ప్రజలకు డ్రగ్స్, గంజాయి మరియు ఇతర మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, వాటి వల్ల వ్యక్తి, కుటుంబం మరియు సమాజంపై పడే ప్రతికూల ప్రభావాల గురించి వివరించి అవగాహన కల్పించారు అలాగే మాదక ద్రవ్యాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే జూూ+ూజు టోల్ ఫ్రీ నంబర్ 1972 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు శ్రీ రామకృష్ణ గారు, శ్రీ రఫీ గారు, ఉమెన్ ఏఎస్ఐ శ్రీమతి లలితమ్మ గారు, ఈగల్ హెడ్ కానిస్టేబుల్ శ్రీ యాకోబ్ గారు, ఉమెన్ కానిస్టేబుల్ శ్రీమతి సెబిరున్ గారు పాల్గొన్నారు. అలాగే యానాది కాలనీ ప్రజలు, మహిళలు మరియు యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# పంట బీమాతో రైతుకు ధీమా..

## ఏఓ పవన్ కుమార్...



**బండి ఆత్మకూరు నంది పత్రిక జూలై 11 :** బండి ఆత్మకూరు మండలం పార్నపల్లి గ్రామంలో డ్రై సోయింగ్ పద్ధతిలో బిపిటి 3284 రకం మిని కిట్ల వరి సాగును మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ శనివారం పరిశీలించారు . ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ.. యాప్ ద్వారా యూరియా మరియు డిఏపి కొనుగోలులో రైతులకు ఓటీపీ ఇబ్బంది తొలగించడానికి బయోమెట్రిక్ పద్ధతిని ప్రభుత్వం యాప్ లో కల్పించిందని, కావున వేలిముద్ర ద్వారా ఎరువుల కొనుగోలు సులభతరంగా ఉంటుందని ఏఓ తెలిపారు. నంద్యాల జిల్లాలో యాప్ ద్వారా ఎరువుల కొనుగోలు బండి ఆత్మకూరు మండలం మొదటి స్థానంలో ఉన్నదని, ఇంకా రైతులు బయోమెట్రిక్ ద్వారా సులభతరంగా ఎరువులు కొనుగోలు చేయవచ్చని వారు తెలిపారు. దేవాదాయ భూములు నాన్ వెబ్ ల్యాండ్ మరియు ఇతర కౌలు సాగుదారులు యాప్ లో ఎరువులు సద్వినియోగం చేసుకోవాలని ఏఓ కోరారు.

**ఖరీఫ్ పంటలకు పంట బీమా చేయించుకోవాలి**

ఖరీఫ్ సీజన్లో సాగు చేసిన పంటలకు రైతులు తప్పని సరిగా పంటల బీమా చేయించుకోవాలని, ప్రభుత్వం 'ప్రధానమంత్రి ఫసల్ బీమా', 'వాతావరణ ఆధారిత బీమా' పథకాలకు నూతన మార్గదర్శకాలు విడుదల చేసిందని ఏఓ పవన్ కుమార్ తెలిపారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో బీమా పథకం రైతులకు ఎంతో మేలు చేస్తుందని, పంట బీమా కొరకు ఫార్మర్ ఐడి తప్పనిసరి అని వారు సూచించారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకంలో వరి పంట గ్రామం యూనిట్గా, మొక్కజొన్న, మినుము, కంది, మిరప పంటలు మండలం యూనిట్గా, సజ్జ, కొర్ర, ఉల్లి, ఆముదం, జొన్న పంటలు జిల్లా యూనిట్గా నిర్ధారించినట్లు ఏఓ వివరించారు. పంటల వారీగా ఎకరాకు చెల్లించాల్సిన ప్రీమియం వివరాలను ఆయన వెల్లడించారు. వరికి రూ. 800, మిరపకు రూ.2880, మొక్కజొన్నకు రూ. 660, ఉల్లికి రూ. 450, కందికి రూ.400, మినుము మరియు జొన్న పంటలకు రూ.190, సజ్జ మరియు ఆముదం పంటలకు రూ.160 చొప్పున ప్రీమియం చెల్లించి రైతులు తమ పేర్లను నమోదు చేసుకోవచ్చన్నారు. వరి పంటకు ఆగస్టు 15వ తేదీ వరకు, ఇతర పంటలకు జూలై 31 వరకు గడువు ఉందని పేర్కొన్నారు. అలాగే వాతావరణ ఆధారిత బీమా పథకం కింద వేరుశనగ, ప్రత్తి, అరటి పంటలను చేర్చినట్లు వివరించారు. ఈ పథకంలో ఎకరాకు వేరుశనగకు రూ.560, ప్రత్తికి రూ.1600 అరటికి రూ.2750 చొప్పున ప్రీమియం చెల్లించి జూలై 15వ తేదీలోగా రైతులు నమోదు చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు సమీపంలోని రైతు సేవా కేంద్రాల సిబ్బందిని సంప్రదించాలన్నారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల్లో తక్కువ నీటితో సాగు చేయగల ఆరుతడి పంటలు చిరుధాన్యాలు సాగు చేయాలని, ఖచ్చితమైన బోరుబావులు ఉన్న రైతులు మాత్రమే డ్రై సోయింగ్ పద్ధతిలో వరి సాగు చేయాలని ఏఓ కోరారు. తద్వారా నీరు ఎరువులు పురుగుమందుల ఖర్చులు ఆదా చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు వ్యవసాయ విస్తరణ సిబ్బంది పుష్పలత పలువురు రైతులు పాల్గొన్నారు.

# వినూత్న బోధనతో విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందిస్తున్న ఆదర్శ ఉపాధ్యాయురాలు శ్రీమతి టి. సుజాత



**టి. సుండుపల్లి,జులై 11 (నంది పత్రిక ):**జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జి. రెడ్డివారిపల్లిలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్న శ్రీమతి టి. సుజాత, (ఎమ్మెస్సీ కెమిస్ట్రీ) , బీఈడీ, వినూత్న బోధన, శాస్త్రీయ ఆలోచన పెంపొందించే కార్యక్రమాలు, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సేవలు, సామాజిక బాధ్యతతో కూడిన కార్యక్రమాల ద్వారా ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారు.తన తరగతి గదిని ప్రయోగశాలగా మార్చి, తక్కువ ఖర్చుతో తయారు చేసిన బోధనాభ్యాస సామగ్రి ( లో కాస్ట్,టి ఎల్ ఎమ్ )తో ప్రత్యక్ష శాస్త్రీయ ప్రయోగాలు నిర్వహిస్తూ క్లిష్టమైన భావనలను విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా బోధిస్తున్నారు. పాటలు, యాక్షన్ సాంగ్స్, కార్యకలాపాల ఆధారిత బోధన, విద్యార్థుల భాగస్వామ్యంతో నేర్చుకునే విధానాలను అమలు చేస్తూ పాఠ్యాంశాలను ఆసక్తికరంగా బోధిస్తున్నారు.విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించేందుకు సైన్స్ ప్రదర్శనలు, వినూత్న ప్రయోగాలు, తక్కువ ఖర్చుతో తయారుచేసిన బోధన పరికరాలు, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు, ప్లాస్టిక్ వ్యర్థాల పునర్వినియోగ ప్రాజెక్టులు, మొక్కల పెంపకం వంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్నారు. భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉద్యమంలో ఆమె సేవలు విశేషమైనవి. పాఠశాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ను బలోపేతం చేస్తూ విద్యార్థుల నమోదు ( ఎంన్రో రోల్మెంట్స్ డ్రైవ్స్ ), అవగాహన ర్యాలీలు, సేవా కార్యక్రమాలు, శిక్షణా శిబిరాలు, సోపాన్ పరీక్షలు, ప్రావీణ్య బ్యాడ్జ్ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ, నాయకత్వం, సేవాభావం, దేశభక్తి వంటి విలువలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు.భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉద్యమంలో ఆమె ప్రతిభను గుర్తించి, దేశంలోని అత్యున్నత శిక్షణా కేంద్రాలలో ఒకటైన మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని పచ్మర్హిలో నిర్వహించిన హిమాలయ వుడ్ బ్యాడ్జ్ కోర్సుకు ఎంపిక కావడం ఆమె సేవలకు నిదర్శనం. ఈ శిక్షణ ద్వారా నాయకత్వ నైపుణ్యాలు, శిక్షణా సామర్థ్యాలను మరింత అభివృద్ధి చేసుకుని విద్యార్థుల అభ్యున్నతికి వినియోగిస్తున్నారు.సాంకేతికతను బోధనలో వినియోగిస్తూ యూట్యూబ్ ద్వారా శాస్త్రీయ ప్రయోగాలు, వినూత్న బోధన పద్ధతులు, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యక్రమాలపై వీడియోలు రూపొందించి ఉపాధ్యాయులు, విద్యార్థులకు ఉపయోగపడే విద్యా వనరులను అందిస్తున్నారు. పాఠశాలసమాజ అనుసంధానానికి ప్రాధాన్యత ఇస్తూ తల్లిదండ్రుల సమావేశాలు, ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల నమోదు కార్యక్రమాలు, అవగాహన ర్యాలీలు, పరిశుభ్రత కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్నారు. విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధే లక్ష్యంగా నిస్వార్థ సేవ చేస్తున్న శ్రీమతి టి. సుజాతకు విద్యార్థులు, తల్లిదండ్రులు, సహచర ఉపాధ్యాయులు, గ్రామస్థుల నుంచి విశేష ప్రశంసలు లభిస్తున్నాయి. విద్యా రంగంలో ఆమె అందిస్తున్న విశిష్ట సేవలు, వినూత్న బోధన, సామాజిక సేవా కార్యక్రమాలు, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉద్యమంలో చేసిన విశేష కృషి మరువలేనివి



# ఎస్ఐఆర్ సర్ ప్రక్రియలో జాప్యానికి తావులేకుండా నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

**నంది పత్రిక కర్నూలు బ్యూరో :** ఎస్ఐఆర్ సర్ ప్రక్రియలో జాప్యానికి తావులేకుండా నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ఈఆర్ఓ, ఏఈఆర్ఓ, అదనపు ఏఈఆర్ఓ లను ఆదేశించారు.శనివారం ఎస్ఐఆర్ సర్ ప్రక్రియలో భాగంగా చేపడుతున్న ఈఎఫ్ (జుఖీ) డిజిటైజేషన్, అన్‌కలెక్టబుల్ డేటా ఎంట్రీలు, ఏఎస్‌డీడీ (అూఊణణ- ఆబ్సెంట్, షిఫ్టెడ్, డెత్, డూప్లికేట్) నమోదు తదితర పనుల పురోగతిపై కలెక్టర్ సంబంధిత ఈఆర్ఓ, ఏఈఆర్ఓ లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గడువు దగర పడుతోందని, ఈఎఫ్ డిజిటైజేషన్ శాతం, అన్‌కలెక్టబుల్ శాతం రెండింటిలోనూ ఆశించిన స్థాయిలో పురోగతి నమోదు కాలేదని కలెక్టర్ పేర్కొన్నారు. ఈఎఫ్ డిజిటైజేషన్ కనీసం 6 శాతం, అన్‌కలెక్టబుల్ పర్సంటేజ్ 3 శాతం మొత్తం కలిపి 9 శాతం వస్తుందని ఆశించడం జరిగిందని, అయినప్పటికీ కేవలం 5.5 శాతం రావడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. కేవలం మూడు రోజుల సమయం మాత్రమే ఉన్నప్పటికీ ఎస్ఐఆర్ (ూ×=) ప్రక్రియలో పురోగతి తక్కువగా ఉందని కలెక్టర్ ఈఆర్ఓ లను ప్రశ్నించారు. ఆబ్సెంట్, షిఫ్టెడ్, డెత్, డూప్లికేట్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, సంబంధిత ఎంట్రీలను పూర్తి చేయాలని, ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు నేరుగా పర్యవేక్షణ చేపట్టి పనులు వేగవంతం చేయాలని, ఏఎస్‌డీడీ (అూఊణణ) ఎంట్రీలతో సహా అన్ని అంశాల్లో 100 శాతం లక్ష్య సాధనకు కృషి చేయాలన్నారు. జిల్లాలో 61 నుండి 70 డిజిటైజేషన్ శాతంలో కర్నూలులో 154 పోలింగ్ కేంద్రాలలో, పాణ్యం లో 69 పోలింగ్ కేంద్రాలలో ఉన్నాయన్నారు.కలెక్టర్ సంబంధిత ఏఈఆర్ఓలు, అడిషనల్ ఏఈఆర్ఓలతో మాట్లాడుతూ 80 శాతం పురోగతి తీసుకొని రాకుండా కేవలం 61 శాతం మాత్రమే పురోగతి తెచ్చారని, అదే విధంగా అబ్సెంట్, షిఫ్టెడ్, డెత్, డూప్లికేట్ కేసులను ఒకేసారి పరిష్కరించి, సంబంధిత ఎంట్రీల అంశంలో జాప్యం జరుగుతోందని, ఈ ప్రక్రియలను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. డిజిటైజేషన్ ప్రక్రియలో కర్నూలు 71.23, పాణ్యం 74.90 శాతాలు ఉన్నాయన్నారు. బీఎల్ఓలను ఒకేచోట సమీకరించి, ఏఎస్‌డిడీ జాబితాల పరిశీలన, ధృవీకరణ, ఆన్‌లైన్ నమోదు పనులను వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ పాణ్యం, కర్నూలు ఈఆర్ఓ, అదనపు ఏఈఆర్ఓ లను ఆదేశించారు.అందుకు సంబంధించిన నివేదికలను 2 గంటలకు ఒక్కసారి పంపే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ను ఆదేశించారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోపు ప్రక్రియను పూర్తి చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని, కలెక్టర్ పేర్కొన్నారు.అదే విధంగా ఈఎఫ్ డిజిటైజేషన్, అన్‌కలెక్టబుల్ పర్సంటేజ్ లో, అబ్సెంట్, షిఫ్టెడ్, డెత్, డూప్లికేట్ ఎంట్రీలను పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఈఆర్ఓ, ఏఈఆర్ఓ లను ఆదేశించారు.. జూలై 21 వ తేదీన కేవలం డ్రాఫ్ట్ లిస్ట్ మాత్రమే పబ్లిష్ చేస్తున్నామని, అందులో ఏమైనా కరెక్షన్ ఉంటే క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్ సమయంలో ఫార్మ్ తీసుకొని కరెక్షన్ చేయవచ్చు అనే స్పష్టత బి ఎల్ ఓ లకు, వారి ద్వారా ప్రజలకు చేరే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.అన్ని నియోజకవర్గాల్లో గడువు లోపు సర్ ప్రక్రియ పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఈ ఆర్వో లు, ఏఈఆర్ఓ లను ఆదేశించారు.ఈ టెలి కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, డిఆర్ఓ సి. వెంకట నారాయణమ్మ, కర్నూలు మున్సిపల్ కమిషనర్ ఓబులేసు, ఆదోని ఇంచార్జి సబ్ కలెక్టర్ మధుసూదన్ రెడ్డి, పత్తికొండ ఆర్డీఓ ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనురాధ, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# వియత్నాంలో ఘోర విషాదం..!!



**పడవ ప్రమాదంలో కడపకు చెందిన ప్రముఖ మొబైల్ ఫోన్స్ వ్యాపారి ముడియం శ్రీధర్ మృతి**

**తెలుగు రాష్ట్రాల పర్యాటకులపై విషాదం..**

**ఘటనపై స్పందించిన జిల్లా కలెక్టర్**

**కడప/వియత్నాం, బ్యూరో చీఫ్ జూలై 11 నంది పత్రిక:** వియత్నాంలో జరిగిన ఘోర పడవ ప్రమాదం తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. ఓ ప్రముఖ మొబైల్ సంస్థ తన రాష్ట్రవ్యాప్త పంపిణీదారుల కోసం నిర్వహించిన విదేశీ పర్యటనలో భాగంగా వియత్నాం వెళ్లిన కడపకు చెందిన ప్రముఖ మొబైక్ వ్యాపారవేత్త ముడియం శ్రీధర్ ఈ ప్రమాదంలో మృతి చెందారు.కడపకు చెందిన ముడియం శ్రీధర్, నయిమ్‌తో కలిసి ఈ పర్యటనకు వెళ్లారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి సుమారు 25 నుంచి 28 మంది పంపిణీదారులు ఈ విహారయాత్రలో పాల్గొన్నారు. పర్యాటకులు ప్రయాణిస్తున్న పడవ ప్రమాదవశాత్తు బోల్తా పడటంతో ఈ విషాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో పలువురు భారతీయ పర్యాటకులు మృతి చెందినట్లు సమాచారం. మృతుల్లో ఎక్కువ మంది ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన వారేనని తెలుస్తోంది.ప్రమాద సమయంలో నయిమ్ సురక్షితంగా బయటపడగా, ఆయన అక్కడి పరిస్థితులను వీడియోల రూపంలో సామాజిక మాధ్యమాల ద్వారా పంపించారు. అలాగే శ్రీధర్ కుటుంబ సభ్యులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ ఘటనకు సంబంధించిన వివరాలను తెలియజేస్తున్నారు.కాగా... మృతుడు ముడియం శ్రీధర్ గత 25 సంవత్సరాలుగా 'కౌశిక్ కమ్యూనికేషన్స్' పేరుతో మొబైల్ వ్యాపార రంగంలో కొనసాగుతున్నారు. ఆయనకు కుమారుడు కౌశిక్ (18), కుమార్తె కిరణ్మయి ఉన్నారు.కడప జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఈ ఘటన పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టిందని తెలిపారు. ఈ ఘటనపై వియత్నాంలోని భారత రాయబార కార్యాలయం స్పందించింది. స్థానిక అధికారులతో కలిసి సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నామని, బాధిత కుటుంబాలకు సహాయం అందించేందుకు హో చి మిన్ నగరం, హనోయిలో ప్రత్యేక నియంత్రణ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించింది. ఈ ఘటనతో కడప జిల్లాలో విషాద ఛాయలు అలుముకున్నాయి. శ్రీధర్ మృతి వార్త తెలిసిన వెంటనే బంధువులు, స్నేహితులు, వ్యాపార వర్గాలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశాయి.



# బిజెపి ఎస్సీ మోర్చా నంద్యాల జిల్లా ఇన్‌చార్జ్‌గా వేల్పుల గోపాల్



**కర్నూల్ సిటీ నంది పత్రిక** బిజెపి ఎస్సీ మోర్చా నంద్యాల జిల్లా ఇన్‌చార్జ్‌గా వేల్పుల గోపాల్ నియామకం గూడూరులో ఘన సన్మానం భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, 2009 లో కోడుమూరు శాసనసభ నియోజకవర్గం నుండి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోడుమూరు అసెంబ్లీ కన్వీనర్ జిల్లా మజ్దూర్ మోర్చా అధ్యక్షులు కార్యదర్శి బాధ్యతలు చేపట్టినారు పార్టీ అధిష్ఠానం నంద్యాల జిల్లా ఎస్సీ మోర్చా ఇన్‌చార్జ్ గా నియమించింది. ఈ సందర్భంగా వేల్పుల గోపాల్ జాతీయ, రాష్ట్ర జిల్లా మండల పార్టీ నాయకత్వానికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియాజేశారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ నంద్యాల జిల్లాలో ఎస్సీ మోర్చాను మరింత బలోపేతం చేసేందుకు అంకితభావంతో పనిచేస్తానని అన్నారు. ఇప్పటికే బిజెపిలో వివిధ స్థాయిల్లో అనేక బాధ్యతలు నిర్వహించే అవకాశం తనకు లభించిందని, సామాన్య కార్యకర్తలను గుర్తించి వారికి అవకాశాలు కల్పించే ఏకైక పార్టీ రాజకీయ పార్టీ భారతీయ జనతా పార్టీ మాత్రమేనని తెలిపారు. సాధారణ కార్యకర్త కూడ అత్యున్నత స్థాయికి ఎదిగే అవకాశాలు ఓక బిజెపి లోనే లభిస్తాయని అందుకు నిదర్శనం భారత దేశ ప్రధాన మంత్రి ఎన్నో సంస్కరణలు దేశాన్ని దిశ దశ మార్చిన వ్యక్తి నరేంద్రమోడీ నని అన్నారు ఈ నియామకం మరోసారి రుజువు చేసిందన్నారు. ఈ సందర్భంగా గూడూరు మండల అధ్యక్షులు పొన్నకల్ వెంకటేష్ ఆధ్వర్యంలో వేల్పుల గోపాల్ ఘనంగా సన్మానించి చిరు జ్ఞాపికను హిందూ హృదయ సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేష్ నాయుడు యువ మోర్చా నాయకులు ఆనంద్ సీనియర్ నాయకులు గోరంట్ల శ్రీను వినయ్ ఉదయ్ తదితరులు పాల్గొని వేల్పుల గోపాల్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# గడువులోగా పంటల బీమా చేయించుకోండి: ఏవో స్వాతి

**వెలుగోడు, జులై 11 (నంది పత్రిక):** ఖరీఫ్ సీజన్ (2026-27)లో పంటలు సాగు చేస్తున్న వెలుగోడు మండల రైతులు ప్రకృతి వైపరీత్యాల వల్ల కలిగే నష్టాల నుంచి ఆర్థిక రక్షణ పొందేందుకు వీలుగా పంటల బీమా చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి (ఏవో) స్వాతి సూచించారు.ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, పర్యావరణ ఆధారిత పంటల బీమా పథకం అమలులో ఉంది. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద వరి పంటకు గ్రామాన్ని యూనిట్‌గా, ఇతర పంటలకు మండలాన్ని యూనిట్‌గా పరిగణిస్తారని పేర్కొన్నారు.వరి పంటకు ఎకరానికి రైతు ప్రీమియం రూ.800 కాగా, రూ.40 వేల బీమా రక్షణ ఉంటుందని, ఆగస్టు 15 వరకు గడువు తేదీ. జులై 30లోగా మొక్కజొన్నకు రూ.660, ఉల్లికి రూ.450, పప్పుధాన్యాలకు రూ.400, ఎర్ర మిరపకు రూ.280, జొన్నలు, మినుములకు రూ.190 చొప్పున, కొర్రలు, సజ్జలు, ఆముదం పంటలకు రూ.160 చొప్పున రైతుకు ప్రీమియం చెల్లించాల్సి ఉందని వివరించారు.

వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం కింద అరటికి ఎకరానికి రూ.2,750, పత్తికి రూ.1,600, వేరుశనగకు రూ.560 రైతు వాటా ప్రీమియంగా నిర్ణయించారని, ఈ పంటలకు జులై 15 చివరి తేదీ అని తెలిపారు.పంట రుణాలు తీసుకున్న రైతులకు సంబంధిత బ్యాంకుల ద్వారా ప్రీమియం మినహాయిస్తారని, రుణాలు తీసుకోని రైతులు సమీపంలోని ఎస్ఐఎస్‌సీ కేంద్రాలు లేదా పీఎంఎఫ్‌బీవై అధికారిక వెబ్‌సైట్ ద్వారా ప్రీమియం చేయించుకోవాలన్నారు.

రైతులు చివరి తేదీ వరకు వేచి చూడకుండా ముందుగానే పంటల బీమా చేయించుకుని ఆర్థిక భద్రత పొందాలని ఏవో స్వాతి తెలిపారు.

# అవుకు రిజర్వాయర్ లో అడుగంటిన నీరు





## వరి పంటపై రైతుల సంధిగ్ధం ఉన్న నీటిని తోడేస్తున్న సిమెంట్ ఫ్యాక్టరీలు వరుణ దేవుని పై ఆయకట్టు రైతుల ఆశ

**బనగానపల్లె జులై 11నందిపత్రిక** అవుకు రిజర్వాయర్ 4.72 టీఎంసీల సామర్థ్యం తో నిర్మించిన రిజర్వాయర్ నేడు నీరు లేక వెలవెల పోతుంది.దింతో రిజర్వాయర్ కింద ఉన్న ఆయకట్టు రైతులు వరి పంట వేయలా వద్దా అని మల్లగుల్లాలు పడుతున్నారు.రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు మాత్రం రిజర్వాయర్ కింద వరి పైరు వేయవద్దని రైతులను హెచ్చరిస్తున్నట్లు సమాచారం . అవుకు రిజర్వాయర్ కింద సుమారు 5000 ఎకరాల ఆయకట్టు ఉండగా రైతులు ఖరీఫ్, రబీ సీజన్లలో వరి పంటను సాగు చేయడం ఆనవాయితీ. అయితే ప్రస్తుతం రిజర్వాయర్లో అర టీఎంసీ నీరు కూడా లేకుండా వేలవేల పోతుంది.దింతో రైతులు వరి వేయకుండా ఆరుతడి పంటలు వేయాలని అధికారులు హెచ్చరిస్తున్నట్లు సమాచారము .ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరెడ్డి హయాంలో2006-07లో అప్పటి కోవెలకుంట్ల శాసనసభ్యులు చల్లా రామకృష్ణారెడ్డి పట్టుదలతో అవుకు రిజర్వాయర్ నిర్మాణం రూపుదిద్దుకుంది. ఆ ప్రాంతంలో గతంలో ఉన్న తిమ్మరాజు చెరువు,గొల్లలేరు కొత్తచెరువులను ఏకం చేసి 4.72 టీఎంసీల సామర్థ్యంతో రిజర్వాయర్ ను నిర్మించారు. కొండ మీద నుండి వచ్చే వర్షపు నీటితో పాటు ఎస్ ఆర్ బి సి కాలువ ద్వారా వచ్చే నీటితో రిజర్వాయర్లో నీటిని నిలువ చేస్తున్నారు.దీంతో రిజర్వాయర్ కింద ఉన్న గ్రామాలు సుమారు 5000 ఎకరాల్లో రెండు పంటలు పండిస్తున్నారు. అయితే ఇప్పుడా పరిస్థితి లేదు. ఒక వైపు వర్షాలు లేకపోవడం రిజర్వాయర్ లో నీరు అడుగంటడంతో ఆయకట్టు రైతులు ఆందోళన లో పడ్డారు. రిజర్వాయర్ లో అర టి ఎం సి నీరు కూడా లేక పోవడంతో రైతులు రైతు సంఘాలు ఏ పంట వేయాలా అని సంధిగ్ధంలో పడ్డారు. అయితే అధికారులు మాత్రం వరి పైరు వేయవద్దంటూ రిజర్వాయర్ కింద ఉన్న రైతులను హెచ్చరిస్తున్నారు.

**రివిట్మెంట్ లేకేజి పూడ్చేందుకు స్టోరేజి నీటిని కిందికి వదిలిన అధికారులు** రిజర్వాయర్ కట్టకు పడిన లికేజి ని పూడ్చేందుకు గత సంవత్సరం రిజర్వాయర్ లో ఉన్న నిటిని గాలేరు నగరి కాల్వ ద్వారా గండికోటకు వదిలారు. దింతో రిజర్వాయర్ ఖాళీ అయింది. వర్షాకాలం వచ్చేలోపు రివిట్మెంట్ లికేజీ పనులు పూర్తిచేయాలనీ ఇంజనీర్లు భావించి నీటిని దిగువకు వదిలారు.. అయితే ఈ ఏడు సరి అయిన వర్షాలు లేక శ్రీశైల జలాశయానికి వరద నీరు చేరలేదు దింతో శ్రీశైలం పైనున్న జలాశయాలు నారాయణపూర్, ఆల్మట్టి జలాశయలు పూర్తి స్థాయి నీటిమట్టముకు .చేరితేనే దిగువకు వరద వచ్చి శ్రీశైలం జలాశయం చేరుతాయి. అందుచేత రైతులు వరి వేసి నష్టపోకుండ ముందు జాగ్రత్తగా వరి పంట వేయవద్దని రైతులను హెచ్చరిస్తున్నట్లు సమాచారం. ఉన్న అర టీఎంసీ నీటిని తోడేస్తున్న సిమెంట్ ఫ్యాక్టరీలు రిజర్వాయర్ లో నిరులేక రైతులు ఇబ్బందులు పడుతుంటే కొత్త చెరువులో మిగిలి ఉన్న అర టీఎంసీ నీటిని కూడా పక్కనున్న సిమెంట్ ఫ్యాక్టరీ లు రాంకో అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీలు ప్రతిరోజు వాడుతున్నారు . రిజర్వాయర్లో ఇదివరకే వారు వేసుకున్న పైపుల ద్వారా నీటిని తోడేస్తున్నారు దీంతో రిజర్వాయర్ లో చుక్క నీరు లేకుండా అడుగంటి పోయే పరిస్థితి ఏర్పడిందని రైతులు వాపోతున్నారు.అవుకు రిజర్వాయర్ నుండి నీటిని శుద్ధిచేసి కొలిమిగుండ్ల, కోవెలకుంట్ల అవుకు మండలాల్లోని 36 గ్రామాలకు త్రాగునీటిని పైపులైన్ ద్వారా చేరవేస్తున్నారు. ఈ పరిస్థితి లో ఉన్న నీరు అడుగంటితే తీవ్ర తాగునీటి కొరత ఏర్పడే ప్రమాదం ఉందని పలువురు పేర్కొంటున్నారు.

# ఈర్నపాడులో పశుగ్రాస వారోత్సవాలు



**బండి ఆత్మకూరు నంది పత్రిక జూలై 11** : వెలుగోడు పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ వెంకటేశ్వర్లు శనివారం మండల పరిధిలో ఉన్న ఈర్నపాడు గ్రామాన్ని సందర్శించారు. పశుగ్రాస వారోత్సవాల సందర్భంగా జరిగిన ఒక సమావేశంలో ఏడి వెంకటేశ్వర్లు పాల్గొని ప్రసంగించారు.పశువుల అభివృద్ధికి నాణ్యమైన పశుగ్రాసం ఎంతో అవసరమని డాక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. పశుగ్రాస వారోత్సవాల సందర్భంగా ఈర్నపాడు గ్రామంలో డాక్టర్ జ్యోష్న దేవి ఆధ్వర్యంలో రైతులకు పశుగ్రాసం ప్రాధాన్యతను వివరించారు.పశువులకు సమతుల్య ఆహారం అందించడం ద్వారా పాల ఉత్పత్తి పెరగడంతో పాటు పశువుల ఆరోగ్యం మెరుగుపడుతుందని చెప్పారు. ముఖ్యంగా మేత కొరతను ఎదుర్కొనేందుకు ముందుగానే పశుగ్రాస పంటలను సాగు చేసి నిల్వ చేసుకోవాలని రైతులకు సూచించారు. పశుగ్రాస పంటల సాగు, సైలేజ్ తయారీ, మేత నిల్వ విధానాలపై రైతులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వం పశుసంవర్ధక రంగ అభివృద్ధికి అందిస్తున్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు.ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సిబ్బంది సమీరా,గ్రామ రైతులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలపై కర్నూలు నాల్గవ పట్టణ పోలీసుల దాడులు.

## ఇద్దరు నిర్వాహకులు, ఒక విటుడు అరెస్ట్.



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు 4వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉల్చాల రోడ్ దగ్గర ఉన్న ఆదిత్యనగర్ లో అసాంఘికకార్యకలాపాలు జరుగుతున్నాయనే విశ్వసనీయ సమాచారం మేరకు కర్నూలు నాల్గవ పట్టణ పోలీసులు దాడులు నిర్వహించారు. కర్నూలుకు చెందిన ఆర్గనైజర్స్ వంశీకృష్ణ, రామకృష్ణలతో పాటు, ఆదోనికి చెందిన విటుడు భరత్‌లను అరెస్ట్ చేశారు. ఈ ఘటన పై సంబంధిత చట్టాల కింద కేసు నమోదు చేసి, నిందితులను న్యాయస్థానం ఎదుట హాజరుపరచినట్లు , తదుపరి దర్యాప్తు కొనసాగుతోందని కర్నూలు 4వ పట్టణ సిఐ విక్రమ్ సింహా తెలిపారు.

# ఆరోగ్య శ్రీ పథకానికి పాతర వేస్తున్న కార్పొరేట్ హాస్పిటల్స్

## చర్యలు తీసుకోవడంలో విఫలమైన ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్




**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూల్ నగరంలో ఉన్న కార్పొరేట్ ప్రైవేట్, హాస్పిటల్స్ ముఖ్యంగా అమీలియా, మెడికవర్, కిమ్స్, హాస్పిటల్స్ ఆరోగ్యశ్రీ పథకానికి పాతరేస్తున్నాయని వాటిని అదుపు చేయడంలో ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ పూర్తిగా వైపల్యం చెందారని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు విమర్శించారు శనివారం వాడు స్థానిక సిఆర్ భవన్ నందు ఏఐవైఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు నాగరాజు, బిషన్న కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా కె శ్రీనివాసులు మాట్లాడుతూ కర్నూల్ నగరంలోని ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్స్ ఆరోగ్యశ్రీ పథకానికి పాతరేసే విధంగా ఆరోగ్యశ్రీ కింద అడ్మిషన్ తీసుకున్నప్పటికీ ప్రతి పేషెంట్ నుండి సర్జరీని బట్టి 15వేల నుండి 2 లక్షల వరకు వసూలు చేస్తున్నారని ముఖ్యంగా అమీలియా, మెడికవర్, కిమ్స్ హాస్పిటల్స్ యాజమాన్యాలు ఆర్ఎంపీ డాక్టర్ల ద్వారా ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్యం ఉంటూ రోగులను అడ్మిషన్ తీసుకున్న తర్వాత ఆరోగ్యశ్రీ ద్వారా వచ్చే డబ్బులు సరిపోవని మీరు మరికొంత అదనంగా పెట్టుకుంటే నాణ్యమైన, ఇంప్లాంటెన్స్, స్టన్స్ తో పాటు మెరుగైన వైద్య సేవలుఅందిస్తామంటూ వారికి మాయ మాటలు చెబుతూ లక్షలకు లక్షల దండుకుంటున్నారని దీనికి సంబంధించి గతంలో ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ దృష్టికి తీసుకువెళ్లిన ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు అమీలియా, మెడికవర్, కిమ్స్ హాస్పిటల్ లో ఆరోగ్య ఆరోగ్యశ్రీ ద్వారా అడ్మిషన్ తీసుకున్నప్పటికీ లక్షలకు లక్షలు డబ్బులు చెల్లించిన చాలామంది వివరాలు మా దృష్టికి రావడం జరిగిందని వాటిని ఆరోగ్య శ్రీ జిల్లా కోఆర్డినేటర్ దృష్టికి తీసుకెళ్లిన వారు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఇదే అదునుగా పై హాస్పిటల్స్ ఇష్ట రాజ్యాంగా డబ్బులు వసూలు చేస్తున్నాయని ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా వైద్యం అందించాల్సిన కార్పొరేట్ హాస్పిటల్స్ ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కుతా ఉన్న వైద్య అధికారులు పట్టించుకోవడంలేదని వీటి పైన ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో దసలవారీగా ఆందోళనలు చేస్తామని విలేకరుల సమావేశం తెలిపారు

కిమ్స్, మెడికవర్, అమీలియా, హాస్పిటల్స్ ఫీజుల దోపిడీ పైన అన్ని ఆధారాలతో సోమవారం నాడు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ కిఅర్జీ ఇవ్వడమే కాకుండా అవసరమైతే ఆయా హాస్పిటల్లో ముందు ప్రత్యక్ష ఆందోళన చేసి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి ప్రజలందరికీ ఆరోగ్య శ్రీ ద్వారా ఉచితంగా వైద్యం సేవలు అందించేంతవరకు ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు

# టీడీపీ ఎన్నారై జాతీయ కమిటీలో ఉమ్మడి కర్నూలు జిల్లాకు కీలక పదవులు





**కర్నూల్ సిటీ నందిపత్రిక** మంగళగిరి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇటీవల ప్రకటించిన టీడీపీ ఎన్నారై జాతీయ కమిటీలో ఉమ్మడి కర్నూలు జిల్లాకు చెందిన నాయకులకు కీలక బాధ్యతలు దక్కాయి. ఈ కమిటీలో భాగంగా డాక్టర్ పిల్లి గురు రాజా అధ్యక్షులుగా నియమితులు కాగా, షా ఫహద్ సయ్యద్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించారు. ఉమ్మడి కర్నూలు జిల్లాకు చెందిన ఇద్దరు నాయకులకు పార్టీలో ఇంతటి కీలకమైన పదవులు లభించడం పట్ల జిల్లాకు గర్వకారణమని జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు గుడిసె ఆది కృష్ణమ్మ పేర్కొన్నారు. ఈ సంధర్భంగా వారికి అభినందనలు తెలియజేశారు.

# కర్నూలు ఆర్టిసి బస్టాండ్ లో బంగారు గొలుసుల చోరీ కేసు చేధన



## ఇద్దరు మహిళలు అరెస్ట్ .
## 6.5 తులాల బంగారు ఆభరణాలు స్వాధీనం
## కర్నూలు నాల్గవ పట్టణ సిఐ విక్రమసింహా.

**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు నాల్గవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని కర్నూలు ఆర్టిసి బస్ స్టేషన్ లో జరిగిన రెండు బంగారు గొలుసుల చోరీ కేసులను కర్నూలు నాల్గవ పట్టణ పోలీసులు ఛేదించారు. ఇద్దరు మహిళలను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి సుమారు 6.5 తులాల బరువున్న రెండు బంగారు గొలుసులను స్వాధీనం చేసుకున్నారు. 11-06-2026 తేదీన గిద్దలూరుకు వెళ్లేందుకు కర్నూలు బస్ స్టేషన్‌లో బస్సు కోసం వేచి ఉన్న ఓ మహిళ మెడలోని బంగారు గొలుసును గుర్తుతెలియని వ్యక్తులు అపహరించారు. అలాగే, పెద్దపాడుకు చెందిన ఓ బ్యాంకు ఉద్యోగిని విధులకు వెళ్లేందుకు కర్నూలు బస్ స్టేషన్‌లో వేచి ఉన్న సమయంలో ఆమె మెడలోని బంగారు గొలుసును కూడా గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేశారు. బాధితుల ఫిర్యాదుల మేరకు పోలీసులు రెండు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా బస్ స్టేషన్ పరిసరాల్లోని సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించగా, ఈ చోరీలకు పాల్పడిన వారు తమిళనాడు రాష్ట్రంలోని జోలార్పేటకు చెందిన భాగ్య మరియు హన్నమ్మలుగా గుర్తించారు.నిందితులు ప్రస్తుతం బెంగళూరు, కుప్పం ప్రాంతాల్లో సంచరిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు కర్నూలు నాల్గవ పట్టణ సీఐ విక్రమసింహ ఆధ్వర్యంలో ఎస్ఐ శరత్ కుమార్, పోలీసు సిబ్బంది సుబ్బరాయుడు, మురళి ప్రత్యేక బృందంగా కుప్పం వెళ్లి, ప్యాలెస్ రోడ్ కుప్పం వద్ద భాగ్య, హన్నమ్మలను అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి చోరీకి గురైన సుమారు 6.5 తులాల బరువున్న రెండు బంగారు గొలుసులను స్వాధీనం చేసుకున్నామని కర్నూలు నాల్గవ పట్టణ సిఐ విక్రమసింహా తెలిపారు.

# పెద్ద తుంబలం గ్రామంలో గుడిసె ఆది కృష్ణమ్మ సేవాసమితి ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం

**కర్నూల్ సిటీ నంది పత్రిక** పెద్ద తుంబలం గ్రామంలో గుడిసె ఆది కృష్ణమ్మ సేవాసమితి ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామ పరిశుభ్రత, పారిశుద్ధ్య పరిరక్షణే లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రధాన రహదారులు, మురుగు కాలువలు, చెత్త పేరుకుపోయిన ప్రాంతాలను బుల్డోజర్ సహాయంతో పూర్తిస్థాయిలో శుభ్రం చేయించారు. చాలా కాలంగా అపరిష్కృతంగా ఉన్న కాలువల్లో పేరుకుపోయిన మురుగు, చెత్తను తొలగించడంతో గ్రామంలో నెలకొన్న పారిశుద్ధ్య సమస్యలకు గణనీయమైన పరిష్కారం లభించింది. ఈ సందర్భంగా గుడిసె ఆది కృష్ణమ్మ సేవాసమితి ప్రతినిధులు మాట్లాడుతూ, పరిశుభ్రమైన గ్రామాల నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు పరిశుభ్రతే మొదటి అడుగు అని, ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి స్వచ్ఛ భారత్ లక్ష్య సాధనకు సహకరించాలని పిలుపునిచ్చారు. ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న పారిశుద్ధ్య సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి సేవాసమితి నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజాసేవే లక్ష్యంగా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గుడిసె శ్రీరాములు, బెస్త ఓంకార్, పెద్దతుంబలం నరసప్ప, శ్రీనివాసులు, ఉసేనప్ప, మురళి, బజారప్ప, కపటి మాధవ, మల్లికార్జున, రాగప్ప, మహాదేవ, రాఘవరెడ్డి, బాబురావు, గనేకల బంగారు బాబు, ఎల్లప్ప, కుప్పగల్ హనుమంతు, ఆంజనేయులు, భరత్, వీరేష్, చంద్ర, పెద్ద చిట్టి, చిన్న చిట్టితో పాటు గ్రామ పెద్దలు, యువత, సేవాసమితి సభ్యులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# నంద్యాల జిల్లా సీనియర్ చదరంగం జట్ల ఎంపిక పోటీలు





**ప్రారంభించిన డాక్టర్ రామకృష్ణ రెడ్డి, డాక్టర్ రవి కృష్ణ**

**చదరంగం మేధో శక్తిని,ఏకాగ్రతను పెంచుతుంది: డాక్టర్ రామకృష్ణారెడ్డి**

**ఈనెల 18,19వ తేదీలలో నంద్యాలలో రాష్ట్రస్థాయి సీనియర్ చెస్ ఛాంపియన్షిప్ పోటీలు నిర్వహిస్తున్నాం: జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ**

నంద్యాల సిటీ బ్యూరో జులై 11 ( నంది పత్రిక ) నంద్యాల జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో శనివారం రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో నంద్యాల జిల్లా సీనియర్ చదరంగం జట్ల ఎంపిక పోటీలు నిర్వహించారు. నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని పోటీలు ప్రారంభించారు.

ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ చదరంగం మేధో శక్తిని,ఏకాగ్రతను ఇనుమడింప చేస్తుందని అన్నారు. తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యాలు విద్యార్థులను క్రీడలలో ప్రోత్సహించాలని కోరారు.

డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ చదరంగం క్రీడ వలన బాలలలో మానసిక వికాసం కలుగుతుందని,

క్రీడలు విద్యార్థులలో గెలుపు ఓటములను స్వీకరించే మనస్తత్వం, ఓటమి చెందాక తిరిగి గెలవాలనే పట్టుదల పెంచుతాయని అన్నారు. నిరంతర సాధన ద్వారా చదరంగంలో నైపుణ్యాన్ని మెరుగుపరుచుకోవాలని కోరారు.

నంద్యాల జిల్లా చెస్ సంఘం ప్రధాన కార్యదర్శి రామ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన వారు నంద్యాల లో ఈనెల 18,19వ తేదీలలోజరిగే రాష్ట్ర స్థాయి సీనియర్ చెస్ ఛాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. డాక్టర్ రామకృష్ణారెడ్డి,డాక్టర్ రవి కృష్ణ చెస్ బోర్డుపై పావులు కదిపి చదరంగం పోటీలను లాంచనంగా ప్రారంభించారు. 200 మంది పైగా చదరంగం క్రీడాకారులు జిల్లా నలుమూలల నుండి వచ్చి పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు సందీప్, మేడా చంద్రశేఖర్, జోనల్ చైర్మన్ సోమేశుల నాగరాజు,చెస్ సంఘం సంయుక్త కార్యదర్శులు ఇమామ్, రాజా రమేష్ చక్రవర్తి, కోచ్ లు అరుణ్, మాలిక్ భాషా, సురేష్, అధిక సంఖ్యలో క్రీడాకారులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాలు తనికి.





నంద్యాల సిటీ బ్యూరో జులై 11 ( నంది పత్రిక ) నంద్యాల మండలం లో పలు ఎరువుల దుకాణాలను నంద్యాల మండల వ్యవసాయ అధికారి ప్రసాదరావు తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీలో భాగంగా ప్రభుత్వ యాప్ ద్వారా డి. ఎ. పి , యూరియా పంపిణీ ప్రక్రియను పరిశీలించారు. అలాగే దుకాణాల లో స్టాక్ రిజిస్టర్, రశీదులు, పలు ధ్రువపత్రాలు , స్టాక్ నిల్వలు తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ డి.ఏ.పి మరియు యూరియా గత నెల నుండి ఆప్ ద్వారా అన్ని ప్రైవేటు దుకాణాలు, రైతు సేవా కేంద్రాల లో పారదర్శకంగా అర్హత కలిగిన అందరూ రైతులకు అనగా భూమి యజమానులు, కౌలు రైతులకు వారి పొలం విస్తీర్ణం , సాగు చేసిన పంటలకు అనుగుణంగా పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఇందులో పెద్ద, చిన్న రైతులని వ్యత్యాసం లేదని, పంట సాగు చేసిన రైతులు వారి ఆధార్ ద్వారా ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు పొందవచ్చునని, అలాగే ఓ.టి.పి సమస్యను తగ్గించడానికి రైతుల వేలిముద్ర ద్వారా కూడా ఎరువులు పొందే విధానం ప్రవేశపెట్టడం జరిగిందని, ఇప్పటివరకు ఈ పద్ధతి ద్వారా నంద్యాల మండలంలో 2677 మంది భూమి యజమాన రైతులకు మరియు 272 మంది కౌలు రైతులకు , 906 మెట్రిక్ టన్నుల యూరియా మరియు 369 మెట్రిక్ టన్నుల డి.ఏ.పి పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ఎరువుల డీలర్లు అందరూ యూరియా మరియు ఇతర ఎరువులను ఎం.అర్.పి. ధరలకే విక్రయించాలని, అలాగే యూరియా మరియు ఇతర ఎరువులతో వేరే ఉత్పత్తులను లింక్ గా ఇవ్వరాదని డీలర్లను ఆదేశించడం జరిగినది. స్టాక్ రిజిస్టర్ , భౌతిక నిల్వలు తేడాలు లేకుండా నిర్వహించాలని, అదేవిధంగా ప్రతీ రోజు స్టాక్ రిజిస్టర్ మరియు స్టాక్ బోర్డు అప్డేట్ చెయ్యాలని, ఎరువులు మరియు పురుగుమందులు కొన్న ప్రతి రైతు కి బిల్లు కచ్చితంగా ఇవ్వాలని తెలియజేశారు. అలాగే ఎరువులు కృత్రిమ కొరత సృష్టించి గరిష్ట చిల్లర ధర కన్నా ఎవరైనా ఎక్కువగా అమ్మినా, పై నిబంధనలు అతిక్రమించినా వారిపై ఎఫ్.సి.ఓ 1985 ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# అరుణోదయ సాంస్కృతిక ఉద్యమ నాయకుడు

# కామ్రేడ్ నాగన్నకు విప్లవ జోహార్లు

కోవెలకుంట్ల జులై 11నందిపత్రిక అరుణోదయ సాంస్కృతిక ఉద్యమ నాయకుడు కామ్రేడ్ నాగన్నకు కోవెలకుంట్ల అరునోదయ సమాఖ్య అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య,, రాయలసీమ కళా వేదిక,, కోయిలకుంట్ల తాలూకా యువ సమాఖ్య ఆధ్వర్యంలో వారి సంస్మరణ సభను కోవెలకుంట్ల గాంధీ సెంటర్లోని జి వి కొండారెడ్డి గ్రంథాలయంలో నిర్వహించడం జరిగినది . ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించి , అరుణోదయ కామ్రేడ్ నాగన్న కు విప్లవ జోహార్లు , ప్రజా కళలు వర్ధిల్లాలి , ఫాసిస్ట్ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాడుదాం , అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య వర్ధిల్లాలి , అమరవీరుల ఆశయాలను కొనసాగిద్దాం అంటూ నినాదాలు చేశారు .ఈ కార్యక్రమంలో ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాల అరుణోదయ జిల్లా సెక్రటరీ అప్పపోగుచిన్న సుబ్బయ్య, సభ్యులు కాశీ పురం రాజు అలవకొండ రాజు రాయలసీమ కళా వేదిక నాయకులు గుళ్ళదుర్తి గంగన్న అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య నాయకులు కరీం బాషా, బాలయ్య, యువ సమాఖ్య నాయకులు సుబ్బా రెడ్డీ రాంపుయ్య కామ్రేడ్ జీవీ కొండా రెడ్డీ స్మారక గ్రంథాలయం నిర్వాహకుడు జగన్ వడ్డెర సంఘం నేత సుబ్బరాయుడు, మైనార్టీ నాయకులు మాసుశీ,,గ్రంధాలయ పాఠకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఉమ్మడి తెలుగు రాష్ట్రాల వ్యవస్థాపక సభ్యులుగా ఉంటూ గత 50 సంవత్సరాలుగా అరుణోదయ సాంస్కృతిక ఉద్యమం , విప్లవ ఉద్యమంలో కొనసాగుతూ పీడిత ప్రజల గొంతునై ప్రజల వానిని పాటల రూపంలో ప్రభుత్వాలను ప్రశ్నిస్తూ ప్రజలను చైతన్యవంతం చేయడంలో ముందు వరుసలో ఉండేవారు . ఆయన ఎమర్జెన్సీ కాలంలో కూడా పార్టీలో పని



చేయడం జరిగినది. ఆయన విప్లవ ఉద్యమంలో అనేక ఆటుపోట్లకు ఆర్థిక ఇబ్బందులకు గురి అయిన ఎక్కడ రాజకీయంగా బలహీన పడకుండా రాజకీయ చైతన్యంతో పార్టీ సిద్ధాంతాన్ని ఆశయాలను మరణించేవరకు ఆచరించి కొనసాగడం జరిగినది . ఆయన మరణం అరుణోదయ సాంస్కృతిక ఉద్యమానికి , విప్లవ ఉద్యమానికి తీవ్ర నష్టం ఆయన ఆశయాలను మనం అందరం ముందుకు తీసుకెళ్లడం ద్వారానే వారికి నిజమైన నివాళులు అర్పించిన వారము అవుతామని తెలపడం జరిగినది ఈ కార్యక్రమంలో స్థానిక అరుణోదయ సంస్కృతి సమాఖ్య కమిటీ సభ్యులు పాల్గొన్నారు .

# బండి ఆత్మకూరులో పారిశుద్ధ్య పనులు



బండి ఆత్మకూరు నంది పత్రిక జూలై 11 : బండి ఆత్మకూరులో శనివారం పారిశుధ్య పనులను చేపట్టారు. వెలుగోడు మండలం వేల్పనూరు గ్రామం నుండి ప్రత్యేకంగా 13 మంది పారిశుధ్య కార్మికులను లభించి గ్రామంలో పారిశుధ్య పనులు నిర్వహించారు. మఠంపేట, శివాలయం, ఎర్రగుంట్ల రాస్తా ప్రాంతాలలో చాలా కాలం నుండి డ్రైనేజీలలో పూడిక పేర్కొని పోయింది. అడపా దడపాగా కురుస్తున్న వర్షాల కారణంగా వర్షపు నీరు రోడ్లపై ప్రవహిస్తు ఉండటంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడేవారు. కాల్వలలో మురుగునీటి ద్వారా దోమలు వ్యాప్తి చెంది ప్రజలు వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని అధికారులు గుర్తించారు. రెండు రోజుల క్రితం ఇన్చార్జి డిప్యూటీ ఎంపీడీవో చంద్రమౌళి, ఇన్చార్జి కార్యదర్శి వెంకట చౌడయ్య ఈ ప్రాంతాలను పరిశీలించారు. శనివారం పారిశుద్ధ్య కార్మికులను రప్పించి కాలువలను శుభ్రం చేసే పనులకు పూనుకున్నారు. మండల తాసిల్దార్, బండి ఆత్మకూరు గ్రామ స్పెషల్ ఆఫీసర్ పద్మావతమ్మ శివాలయం ప్రాంతాన్ని సందర్శించి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. చాలా రోజుల నుండి చేరుకొని పోయి ఉన్న కాలువలను అధికారులు పట్టించుకోని శుభ్రం చేయడం పట్ల ప్రజలు అధికారులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.



## క్రాంతి నగర్ బొమ్మల సత్రంలో రాష్ట్ర తెలుగుదేశం నాయకులు ఎన్ఎండి ఫయాజ్ పర్యటన..

### ప్రజా సమస్యల పరిష్కారానికి త్వరలో పనులు ప్రారంభం





నంద్యాల సిటీ బ్యూరో జులై 11 ( నంది పత్రిక ) నంద్యాల పట్టణంలోని క్రాంతి నగర్, బొమ్మల సత్రం ప్రాంతాల్లో రాష్ట్ర తెలుగుదేశం యువ నాయకుడు ఎన్ ఎండి ఫయాజ్ పర్యటించి స్థానిక ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో నెలకొన్న డ్రైనేజీ సమస్యలు, దెబ్బతిన్న రహదారులు, తాగునీరు, వీధి దీపాలు తదితర మౌలిక సదుపాయాల లోపాలపై ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించిన రాష్ట్ర తెలుగుదేశం యువ నాయకుడు మాట్లాడుతూ, సంబంధిత అధికారుల దృష్టికి ఈ సమస్యలను తీసుకెళ్లి, వీలైనంత త్వరగా అభివృద్ధి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ పర్యటన మరియు ప్రజా సమస్యలపై నిర్వహించిన ప్రెస్ మీట్ తెలుగుదేశం పార్టీ నాయకులు కొండ శ్రీనివాసులు యాదవ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.





## కౌలు రైతులకు ఏపీ ఏఐఎంయస్ ద్వారా ఎరువుల పంపిణీ... ఏఓ బి. కృష్ణారెడ్డి

### ప్రైవేటు ఎరువుల దుకాణాలు, పిఎసిఎస్, ఆర్ ఎస్ కె ఎస్ లలో యూరియా డిఎపి

జూపాడుబంగ్లా : జూలై: 11 :(నంది పత్రిక)జూపాడుబంగ్లా మండల పరిధిలోని రైతులకు ఏపీ ఏఐఎంఎస్ ద్వారా ఎరువుల పంపిణీ జరుగుతుందని శనివారం మండల వ్యవసాయ అధికారి బి. కృష్ణారెడ్డి తెలిపారు. రైతులకు ఖరీఫ్ సీజన్ లో అవసరమైన యూరియా,డిఎపి ఎరువులను ( అగ్రికల్చర్ ఇన్పుట్ మేనేజ్మెంట్ సిస్టం) ద్వారా రైతులకు కావలసిన ఎరువులను స్థానిక ప్రైవేటు ఎరువుల దుకాణాలలో, పీఏసీలలో రైతు సేవా కేంద్రాలలో సమృద్ధిగా ఉన్నాయని కావలసినవారు విక్రయ కొనుగోలు కేంద్రాల ద్వారా ఎరువులను చేయవచ్చు అన్నారు. ప్రస్తుతం ఓటీపీ సంబంధిత సాంకేతిక సమస్యలు లేవని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏపీ ఏఐ ఎంఎస్ ద్వారా ఎరువులు కొనుగోలు చేయవచ్చు అన్నారు. ప్రభుత్వం కౌలు రైతులకు కూడా ఎరువుల పంపిణీ సౌకర్యం కల్పించిందన్నారు. అర్హత కలిగిన కౌలు రైతులు ఏపీఎఐ ఎం ఎస్ ద్వారా యూరియా, డిఎపి పొందవచ్చు అన్నారు. రైతులు ఎరువులపై ఎలాంటి ఆందోళనకు గురికావలసిన అవసరం లేదన్నారు. ఎరువుల నిలువలను ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షించిందన్నారు. పంటలను బట్టి యూరియా మరియు డిఏపి బస్తాలు యాప్ ద్వారా కేటాయింపు చేయడం ఆయన రైతులకు తెలిపారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన ద్వారా ,పత్తి మరియు వేరుశనగ పంటలకు ఈనెల 15 తేదీ వరకు పంటల బీమా చేసుకొనుటకు చివరి అవకాశం కల్పించారు. రైతులు సొంతంగా మీసేవ గాని సి ఎస్ సి సెంటర్ నందు బీమా చేసుకోవచ్చునని మండల వ్యవసాయ అధికారి బి. కృష్ణారెడ్డి తెలిపారు.



# జిల్లాలో సామాజికపారదర్శకంగా ఎరువుల పంపిణీ..!!

## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

## ఏ పీ ఏ ఐ ఎం ఎస్ 2.0తో రైతులకు సకాలంలో యూరియా, డీఏపీ అందుబాటులోకి..

## రైతులు నష్టపోకుండా.. బ్లాక్ మార్కెటింగ్‌కు అడ్డుకట్ట..

## అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక



**కడప,బ్యూరో చీఫ్ జూలై 11: నంది పత్రిక** రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏ పి ఏ ఐ ఎం ఎస్ 2.0 విధానం ద్వారా జిల్లాలో యూరియా, డీఏపీ ఎరువుల పంపిణీ పూర్తిగా పారదర్శకంగా, అవినీతి రహితంగా సాగుతోందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు.రైతులు ఎరువుల కొరతపై ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, జిల్లాలో అవసరానికి మించి నిల్వలు అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేశారు.జూన్ 8 నుంచి జిల్లాలోని 274 ప్రైవేటు ఎరువుల విక్రయ కేంద్రాలు, 11 డీసీఎంఎస్ కేంద్రాలు, 8 పీఏసీఎస్ కేంద్రాలు, 393 రైతు సేవా కేంద్రాల ద్వారా ఏ పి ఏ ఐ ఎం ఎస్ 2.0 సహాయంతో ఎరువుల పంపిణీ కొనసాగుతోందన్నారు. ఇప్పటివరకు 1,26,614 యూరియా సంచులు (5,697.72 మెట్రిక్ టన్నులు), 17,134 డీఏపీ సంచులు (771.09 మెట్రిక్ టన్నులు) కలిపి మొత్తం 1,43,748 ఎరువుల సంచులు రైతులకు పంపిణీ చేయగా, 32,959 మంది రైతులు లబ్ధి పొందినట్లు వెల్లడించారు. రైతు సేవా కేంద్రాల ద్వారానే 16,036 మంది రైతులకు ఎరువులు అందించినట్లు తెలిపారు.

**రైతుల హక్కులు కాపాడే వ్యవస్థ...** ఏపీ ఏఐఎంఎస్ 2.0 వల్ల రైతుల భూమి, పంట వివరాల ఆధారంగానే ఎరువులు అందుతాయని, అర్హులైన రైతులకే ప్రయోజనం చేరుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి కొనుగోలు డిజిటల్ రూపంలో నమోదవుతుండటంతో అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్, దుర్వినియోగానికి పూర్తిస్థాయిలో అడ్డుకట్ట పడుతుందన్నారు. రైతు ఎప్పుడు, ఎక్కడ, ఎంత ఎరువు కొనుగోలు చేశారనే సమాచారం భద్రంగా నమోదు కావడంతో భవిష్యత్తులో ప్రభుత్వ పథకాల అమలుకూ ఇది ఉపయోగపడుతుందని వివరించారు.

**కౌలు రైతులకు కూడా సమాన అవకాశం..** ఆండ్రాయిడ్ ఫోన్ లేని రైతులకు కూడా బయోమెట్రిక్ పరికరాల ద్వారా సులభంగా ఎరువులు అందేలా ఏర్పాట్లు చేశామని కలెక్టర్ తెలిపారు. కౌలు రైతులు, ఇనాం, దేవాదాయ, వెబ్‌ల్యాండ్‌లో లేని భూముల్లో సాగు చేస్తున్న రైతులకు కూడా ప్రత్యేక విధానంలో ఎరువులు అందిస్తున్నామని, ఇప్పటికే 815 ఎకరాలకు అవసరమైన యూరియాను ఈ విధానంలో పంపిణీ చేసినట్లు వెల్లడించారు.

**పుష్కలంగా నిల్వలున్నాయ్.. రైతులు ఆందోళన చెందవద్దు..** జిల్లాలో ప్రస్తుతం 13,884.385 మెట్రిక్ టన్నుల యూరియా, 3,491.436 మెట్రిక్ టన్నుల డీఏపీ నిల్వలు మార్క్‌ఫెడ్ గిడ్డంగులు, రైతు సేవా కేంద్రాలు, ప్రైవేటు డీలర్ల వద్ద అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. రైతులకు అవసరమైన సమయంలో ఎరువులు అందేలా ప్రభుత్వం ముందస్తు ప్రణాళికతో నిల్వలను నిర్వహిస్తోందని చెప్పారు.

**గ్రామాల వరకు అవగాహన కార్యక్రమాలు...**

ఏ పి ఏ ఐ ఎం ఎస్ 2.0పై రైతులకు పూర్తి అవగాహన కల్పించేందుకు రైతు సేవా కేంద్రాలు, మండల వ్యవసాయ కార్యాలయాల్లో పోస్టర్లు, కరపత్రాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఇటీవల నిర్వహించిన 'రైతన్న మీకోసం' కార్యక్రమంలో గ్రామాల వారీగా రైతులకు వివరించామని, ఈ నెల 14 నుంచి ప్రారంభమయ్యే 'పొలం పిలుస్తోంది' కార్యక్రమంలో కూడా ప్రత్యక్షంగా రైతులకు అవగాహన కల్పించనున్నట్లు వెల్లడించారు.

**అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు...** పి ఏ ఐ ఎం ఎస్ 2.0లో నమోదు చేయకుండా ఎరువులు విక్రయించడం, గరిష్ఠ చిల్లర ధర కంటే ఎక్కువ ధరకు అమ్మడం, రైతులను బలవంతంగా ఇతర వస్తువులు కొనుగోలు చేయించడం వంటి చర్యలను ప్రభుత్వం ఏమాత్రం సహించదని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. ఇప్పటివరకు ప్రత్యేక బృందాలు 242 ఎరువుల దుకాణాలను తనిఖీ చేయగా, 2 డీలర్ల లైసెన్సులు సస్పెండ్, 8 మందికి షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు.

**అధిక ధరలకు విక్రయిస్తే ఫిర్యాదు చేయండి..** ఎవరైనా అధిక ధరలకు ఎరువులు విక్రయించినా, బలవంతపు అమ్మకాలు చేసినా లేదా ఏపీ ఏఐఎంఎస్ 2.0 నిబంధనలు ఉల్లంఘించినా వెంటనే మండల వ్యవసాయ అధికారి, సహాయ వ్యవసాయ సంచాలకులు లేదా జిల్లా వ్యవసాయ అధికారికి ఫిర్యాదు చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి కోరారు. అవసరమైతే 8500277776 టోల్‌ఫ్రీ నంబర్‌కు సమాచారం అందించాలని సూచించారు. రైతులకు నాణ్యమైన ఎరువులు సకాలంలో, పారదర్శకంగా అందించేందుకు జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందని జిల్లా కలెక్టర్ రైతులకు భరోసా ఇచ్చారు.

# ఎస్ఐఆర్ - 2026 ప్రక్రియను వేగవంతంగా, నాణ్యతతో పూర్తి చేయాలి

### ఎన్యూమరేషన్ ఫారమ్‌ల డిజిటలైజేషన్‌లో ఖచ్చితత్వానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలి

### పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల బ్యూరో, జూలై 11(నంది పత్రిక):-** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నంద్యాల జిల్లాలో చేపడుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్-2026) కార్యక్రమాన్ని నిర్దేశిత గడువులోగా వేగవంతంగా, పారదర్శకంగా, నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం నంద్యాల పట్టణంలోని ఎం.ఎస్. నగర్ ప్రాంతంలో కొనసాగుతున్న ఎన్యూమరేషన్ ఫారమ్‌ల డిజిటలైజేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా 111 నుంచి 115 వరకు, అలాగే 125వ పోలింగ్ స్టేషన్ పరిధిలో చేపడుతున్న డిజిటలైజేషన్ పనుల పురోగతిని క్షుణ్ణంగా పరిశీలించి, నమోదు ప్రక్రియ, డేటా అప్‌లోడ్ విధానం, పత్రాల ధృవీకరణ తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు. డిజిటలైజేషన్ ప్రక్రియలో ప్రతి ఎన్యూమరేషన్ ఫారమ్‌ను అత్యంత జాగ్రత్తగా పరిశీలించి, ఎలాంటి పొరపాట్లు లేకుండా నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఓటర్ల వివరాల నమోదులో ఖచ్చితత్వం అత్యంత కీలకమని, చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ఎన్నికల జాబితాపై ప్రభావం చూపే అవకాశం ఉన్నందున ప్రతి దశలో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని సూచించారు. అనంతరం నంద్యాల పట్టణంలోని 108, 149 నుంచి 152 వరకు ఉన్న పోలింగ్ కేంద్రాలను కూడా జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. అక్కడ కొనసాగుతున్న ఎస్ఐఆర్-2026 కార్యక్రమం అమలు తీరును పరిశీలించి, ఎన్యూమరేషన్ ఫారమ్‌ల సేకరణ, డిజిటలైజేషన్, రికార్డుల నిర్వహణ, పెండింగ్ వివరాల పరిష్కారం వంటి అంశాలపై అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ఎన్యూమరేషన్ ఫారమ్‌ల డిజిటలైజేషన్‌ను నిర్దేశించిన కాలపట్టిక ప్రకారం వేగవంతం చేయడంతో పాటు, ప్రతి నమోదును క్షుణ్ణంగా పరిశీలించి మాత్రమే ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఫీల్డ్ స్థాయిలో పనిచేస్తున్న సిబ్బంది పరస్పర సమన్వయంతో పనిచేసి, ప్రతిరోజూ నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయాలని, పెండింగ్ లేకుండా ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని ఆదేశించారు. ఎస్ఐఆర్-2026 కార్యక్రమం విజయవంతం కావడానికి అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తు.చ తప్పకుండా అమలు చేస్తూ ప్రజలకు పారదర్శకమైన, విశ్వసనీయమైన ఓటరు జాబితా అందించే దిశగా కృషి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సూచించారు. ఈ తనిఖీలో మున్సిపల్ కమిషనర్ శేషన్న, నంద్యాల అర్బన్ తహశీల్దార్ శ్రీనివాసులుతో పాటు సంబంధిత ఎన్నికల శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# జూలై 14లోగా ఎన్యూమరేషన్ ఫారమ్‌లు సమర్పించాలి

## ప్రత్యేక డ్రైవ్‌ను సద్వినియోగం చేసుకొని ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలి

## అర్హులందరి పేర్లు ఓటరు జాబితాలో ఉండేలా ప్రతి ఒక్కరూ సహకరించాలి

## జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి

**నంద్యాల బ్యూరో, జూలై 11(నంది పత్రిక):-** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్-2026) కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసేందుకు ప్రతి అర్హత కలిగిన ఓటరు తన ఎన్యూమరేషన్ ఫారమ్‌ను తప్పనిసరిగా సమర్పించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పిలుపునిచ్చారు. జూలై 14తో ఈ ప్రత్యేక కార్యక్రమం ముగియనున్నందున మిగిలిన రోజులను సద్వినియోగం చేసుకొని ప్రజలు పూర్తి స్థాయిలో సహకరించాలని ఆమె కోరారు. శనివారం వీడియో సందేశం ద్వారా జిల్లా ప్రజలను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, నంద్యాల జిల్లాలో ప్రస్తుతం 14,05,443 మంది ఓటర్లు నమోదై ఉన్నారని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, ఖచ్చితత్వం, విశ్వసనీయతను మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో భారత ఎన్నికల సంఘం దేశవ్యాప్తంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని చేపట్టిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బూత్ లెవెల్ అధికారులు ప్రతి ఓటరు ఇంటికి వెళ్లి రెండు ఎన్యూమరేషన్ ఫారమ్‌లను అందజేస్తున్నారని తెలిపారు. ఒక ఫారమ్‌ను ఓటరు స్వీకరించినట్లు అక్నాలెడ్జ్ చేయగా, రెండవ ఫారమ్‌ను అవసరమైన వివరాలతో పూరించి తిరిగి బూత్ లెవెల్ అధికారులకు అందజేయాల్సి ఉంటుందని వివరించారు. అందిన ఫారమ్‌లన్నింటినీ డిజిటలైజ్ చేసి తుది ఓటరు జాబితా తయారీకి వినియోగిస్తామని తెలిపారు. ఫారమ్‌ను తిరిగి సమర్పించని పక్షంలో సంబంధిత ఓటరు పేరు రాబోయే డ్రాఫ్ట్ ఎలక్టోరల్ రోల్‌లో నమోదు కాకపోయే అవకాశం ఉందని స్పష్టం చేశారు. జిల్లాలో ఇప్పటివరకు 10,90,722 ఎన్యూమరేషన్ ఫారమ్‌లు ఓటర్ల నుంచి తిరిగి అందగా వాటిని విజయవంతంగా డిజిటలైజ్ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అలాగే బూత్ లెవెల్ ఏజెంట్ల సహకారంతో మరణించిన వారు, డూప్లికేట్ నమోదులు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన ఓటర్లను గుర్తించి, అలాంటి 55,449 ఫారమ్‌లను కూడా డిజిటలైజ్ చేసినట్లు వెల్లడించారు. ప్రస్తుతం ఇంకా 2,59,272 ఎన్యూమరేషన్ ఫారమ్‌లు ఓటర్ల నుంచి అందాల్సి ఉందన్నారు. మిగిలిన ఫారమ్‌ల సేకరణను వేగవంతం




చేసేందుకు శనివారం, ఆదివారం జిల్లావ్యాప్తంగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో బూత్ లెవెల్ అధికారులు, బూత్ లెవెల్ ఏజెంట్లు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు.

జూలై 14 గడువు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రతి ఓటరు బాధ్యతగా స్పందించి తమ ఎన్యూమరేషన్ ఫారమ్‌ను వెంటనే సంబంధిత బూత్ లెవెల్ అధికారికి అందజేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి విజ్ఞప్తి చేశారు. ప్రతి అర్హత కలిగిన ఓటరు పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా ప్రజలు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీలు, బూత్ లెవెల్ ఏజెంట్లు, అధికారులు సమిష్టిగా సహకరించాలని కోరారు. పారదర్శకమైన, సమగ్రతతో కూడిన, తప్పులులేని ఓటరు జాబితా రూపకల్పనలో ప్రతి ఓటరి భాగస్వామ్యం అత్యంత కీలకమని, ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి ఓటు విలువైనదని కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు.

# తారు రోడ్డుపై పారుతున్న నీరు.. పట్టించుకోని ఆర్‌అండ్‌బీ అధికారులు!

### రోడ్డుపై అడ్డంగా పైపు.. వాహనదారులకు ప్రమాదకరంగా రాళ్లు, కర్రలు

### ప్రజాధనంతో నిర్మించిన రహదారి దెబ్బతినే ప్రమాదం





**వెలుగోడు, జులై 11 (నంది పత్రిక):** వెలుగోడుఆత్మకూరు ప్రధాన రహదారిపై నిబంధనలకు విరుద్ధంగా రోడ్డుపై పైపులు ఏర్పాటు చేసి పొలాలకు నీటిని తరలిస్తున్న ఆర్‌అండ్‌బీఐ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెలుగోడులోని ఎస్ఎన్ఎస్ఆర్ డిగ్రీ కళాశాల దాటిన తర్వాత ఫారెస్ట్ రేంజ్ కార్యాలయం సమీపంలో ఓ రైతు రోడ్డుకు ఒకవైపు ఉన్న బావి నుంచి మోటారు ద్వారా రోడ్డుకు అవతలి వైపు ఉన్న పొలానికి నీటిని తరలించేందుకు తారు రోడ్డు అడ్డంగా పైపు ఏర్పాటు చేసినట్లు స్థానికులు తెలిపారు. పైపు నుంచి లీకవుతున్న నీరు రోడ్డుపైనే పారుదల లక్షలాది రూపాయల ప్రజాధనంతో నిర్మించిన డాంబర్ రహదారి దెబ్బతినే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.అదనంగా పైపు వద్ద రాళ్లు, కర్రలు ఏర్పాటు చేయడంతో ముఖ్యంగా రాత్రి వేళల్లో ద్విచక్ర వాహనదారులకు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రయాణికులు చెబుతున్నారు. నిత్యం వాహనాల రాకపోకలు సాగించే ప్రధాన రహదారిపై ఇలాంటి పరిస్థితి నెలకొన్నా అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ఇప్పటికైనా ఆర్‌అండ్‌బీ అధికారులు, స్పందించి రోడ్డుపై అడ్డంగా ఏర్పాటు చేసిన పైపును తొలగించడంతో పాటు రోడ్డుపై నీరు పారకుండా చర్యలు చేపట్టాలని,నిబంధనలు ఉల్లంఘిస్తున్న వారిపై తగిన చర్యలు చేపట్టాలని రహదారిని కాపాడాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.

# ఖరీఫ్-2026 సాగును వేగవంతం చేసి లక్ష్యాలను అధిగమిద్దాం

## రైతులకు విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ సేవలు సకాలంలో అందేలా అధికారులు నిరంతరం అప్రమత్తంగా పనిచేయాలి

## జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా



**నంద్యాల బ్యూరో, జూలై 11(నంది పత్రిక):-** నంద్యాల జిల్లాలో ఖరీఫ్-2026 సీజన్ వ్యవసాయ పనులు సజావుగా కొనసాగుతున్నాయని, రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, సాంకేతిక సేవలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందించేందుకు వ్యవసాయ శాఖతో పాటు అనుబంధ శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని శనివారం జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. జిల్లాలో ఖరీఫ్-2026 సీజన్‌లో మొత్తం 2,20,230 హెక్టార్లలో వివిధ పంటలు సాగు చేయడమే లక్ష్యంగా నిర్ణయించగా, జూలై 10 నాటికి 64,535 హెక్టార్లలో సాగు పూర్తై, గత ఖరీఫ్ ఇదే కాలంతో పోలిస్తే గణనీయమైన పురోగతి నమోదైందన్నారు. గత ఏడాది ఇదే సమయానికి 40,785 హెక్టార్లలో మాత్రమే సాగు ఉండగా, ఈ ఏడాది దాదాపు 23,750 హెక్టార్లు అధికంగా సాగు నమోదవడం రైతుల ఉత్సాహాన్ని ప్రతిబింబిస్తోందన్నారు. వ్యవసాయానికి అవసరమైన విత్తనాలు, ఎరువులు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. జిల్లాకు కేటాయించిన 54,488 మెట్రిక్ టన్నుల యూరియా ఎరువులలో, జూలై 11 నాటికి 49,783 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు అందుబాటులోకి తీసుకువచ్చామని పేర్కొన్నారు. ప్రస్తుతం జిల్లాలో 35,560 మెట్రిక్ టన్నుల యూరియా ఎరువుల నిల్వలు ఉండగా, అవసరానికి అనుగుణంగా సరఫరా కొనసాగుతోందని కలెక్టర్ తెలిపారు. ఇప్పటివరకు 14,223 మెట్రిక్ టన్నుల యూరియా ఎరువులను రైతులు వినియోగించుకున్నారని తెలిపారు. రైతు సేవా కేంద్రాలలో 933 మెట్రిక్ టన్నులు, మార్క్‌ఫెడ్ గోదాములలో 17,279 మెట్రిక్ టన్నులు, రిటైల్/హోల్ సేల్ విక్రయ కేంద్రాలలో 17,348 మెట్రిక్ టన్నుల యూరియా ఎరువుల నిలువలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. రైతులు ఇబ్బందులు పడకుండా బయోమెట్రిక్ విధానం ద్వారా ఎరువుల పంపిణీ పారదర్శకంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే ఎరువులను నిర్ణీత ధరలకే విక్రయించేలా ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నామని, అధిక ధరలకు విక్రయించడం, అక్రమ నిల్వలు, నకిలీ ఎరువుల విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ వివరించారు. జిల్లాలోని అన్ని రైతు సేవా కేంద్రాలు, ఎరువుల విక్రయ కేంద్రాల్లో రైతులకు ఎలాంటి కొరత లేకుండా అవసరమైన నిల్వలు ఉండేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఎవరైనా డీలర్లు కృత్రిమ కొరత సృష్టించిన లేదా మళ్ళీటపులకు పాల్పడినా ఎరువుల నియంత్రణ చట్టం 1985 ప్రకారం వారి లైసెన్సులు రద్దుచేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతోందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో అత్యధికంగా మొక్కజొన్న 20,039 హెక్టార్లు, కంది 18,252 హెక్టార్లు, మినుము 8,370 హెక్టార్లు, సోయాబీన్ 6,004 హెక్టార్లు, పత్తి 5,205 హెక్టార్లు విస్తీర్ణంలో సాగు జరిగినట్లు కలెక్టర్ తెలిపారు. అలాగే వేరుశనగ 3,131 హెక్టార్లు, సజ్జ 1,901 హెక్టార్లు, ఆముదం 1,050 హెక్టార్లు, కొర్ర 279 హెక్టార్లు, పొద్దుతిరుగుడు 152 హెక్టార్లు, వరి 118 హెక్టార్లు, చెరకు 18 హెక్టార్లు, పెసలు 16 హెక్టార్లలో సాగు నమోదైందన్నారు. వర్ష పరిస్థితులకు అనుగుణంగా రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటించి శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపట్టాలని ఆమె సూచించారు. ఖరీఫ్ సీజన్‌ను విజయవంతం చేయడంలో ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేసి రైతులకు నాణ్యమైన సేవలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు.

# ఆరోగ్యకరమైన, సంతోషకరమైన కుటుంబాన్ని నిర్మిద్దాం





## ఆరోగ్యం పట్ల ప్రజల్లో అవగాహన కలిగిద్దాం. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం బ్యూరో చీఫ్ జూలై 11 నంది పత్రిక** ఆరోగ్యకరమైన, సంతోషకరమైన కుటుంబాలే సమాజానికి శ్రేయస్కరమని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం పశ్చిమగోదావరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రకాష్ చౌక్ నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు భారీ అవగాహన ర్యాలీని నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్య అతిథిగా విచ్చేసి, జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ దేశ ప్రగతికి, కుటుంబాల ఆర్థిక సుస్థిరతకు ఆరోగ్యవంతమైన జనాభా ఎంతో కీలకమని అన్నారు. తల్లి, బిడ్డ ఇద్దరు ఆరోగ్యం బాగుండాలంటే ఒక కాన్పుకు, మరో కాన్పుకు మధ్య కొంత ఎడం పాటించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. "పిల్లల మధ్య ఎడమ పాటిద్దాం - ఆరోగ్యకరమైన సంతోషకరమైన కుటుంబాన్ని నిర్మిద్దాం" అనే నినాదంతో ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టటం జరిగిందని అన్నారు. ఆరోగ్యకరమైన, సంతోషకరమైన కుటుంబాలే సమాజానికి ముఖ్య మని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో గర్భవతులకు, స్త్రీలకు అందుబాటులో ఉన్న ఉచిత వైద్య సేవలను, సలహాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రజల్లో ఆరోగ్యం పట్ల అవగాహన కలిగించే విధంగా ప్లకార్డులు ప్రదర్శిస్తూ, స్లోగన్లతో ర్యాలీ జరిగింది. జూలై 11వ తేదీ నుంచి 18వ తేదీ వరకు ప్రజల్లో ఆరోగ్యం పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఉచితంగా వైద్యంతోపాటు మందులను కూడా అందించడం జరుగుతుందని ప్రతి మహిళ తరచూ వైద్యశాలలకు వెళ్లి ఆరోగ్యాన్ని పరీక్షించుకోవాలని అన్నారు. ఏమైనా ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే సంబంధిత వైద్యున్ని సంప్రదించి నివారణ చికిత్సలు పొందాలని అన్నారు. మహిళలు ఆరోగ్యం పట్ల అవగాహనతో పాటు ప్రతిరోజు శారీరక వ్యాయామం, యోగా, మంచి పౌష్టిక కాహారం తీసుకోవాలని అన్నారు. తల్లులు తమ బిడ్డల ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు వైద్యునితో సంప్రదించి సలహాలు తీసుకోవాలని అన్నారు. ప్రస్తుత కాలంలో జనాభా బాగా తగ్గిపోతున్నందున ప్రతి కుటుంబంలో కనీసం ఇద్దరు లేదా ముగ్గురు సంతానం కలిగి ఉండేలా తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఆరోగ్యకరమైన సంతానాన్ని జన్మనిస్తే రాబోయే తరాల వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఈ ర్యాలీలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం. రవిబాబు, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి దేవసుధ, శ్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి సుజాత లక్ష్మి, సిడిపిఓ లక్ష్మీకాంతం, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, నర్సింగ్ విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు..

## సూర్య ఆరోగ్య ఆయిల్ యూనిట్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**మొగల్తూరు బ్యూరో చీఫ్ జూలై 11. నంది పత్రిక** సూర్య ఆరోగ్య ఆయిల్ యూనిట్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి. మండల కేంద్రమైన మొగల్తూరు లో నూతనంగా ఏర్పాటు చేసిన సూర్య ఆరోగ్య ఆయిల్ యూనిట్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి శనివారం పరిశీలించారు. హైడ్రాలిక్ మిషన్ నుండి ఆయిల్ సేకరించే విధానాన్ని ఆమె యూనిట్ నిర్వాహకులు గొల్ల డేవిడ్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత జీవన శైలిలో ఆయిల్ ఫుడ్ తినాలంటేనే ప్రజలు భయపడిపోతున్నారని అటువంటి పరిస్థితుల్లో వినియోగదారుల సమక్షంలోనే స్వచ్ఛమైన ఆయిల్ తీసి ఇచ్చే కేంద్రం గ్రామీణ ప్రాంతమైన మొగల్తూరులో ఏర్పాటు అవ్వడం అభినందనీయం అన్నారు. వినియోగదారులకు మంచి సేవలందించాలని ఈ సందర్భంగా నిర్వాహకులు డేవిడ్ కు కలెక్టర్ సూచించారు.



## ఎస్ ఐ ఆర్ సర్వే ను వేగవంతం చేయండి. తహసిల్దార్ చంద్రశేఖర్ నాయక్

**జూపాడుబంగ్లా: జులై :11: (నంది పత్రిక)** మండలంలో సర్ కార్యక్రమాన్ని ఇప్పటిదాకా దాదాపు 87.65 శాతము పూర్తయినట్లు తహసిల్దార్ చంద్రశేఖర్ నాయక్ తెలిపారు. స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ చంద్రశేఖర్ నాయక్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని11 రెవిన్యూ గ్రామపంచాయతీల పరిధిలో మొత్తం 30657 ఓట్లు ఉండగా, అందులో25562 లను స్థానిక బి ఎల్ ఓల ద్వారా ఆన్లైన్లో నమోదు చేయడం జరిగిందన్నారు. ఎస్ ఐ ఆర్ కార్యక్రమానికి మూడు రోజులు మాత్రమే గడువు ఉన్నట్లు త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన తెలిపారు. ప్రతిరోజు మండల ఉన్నతాధికారులు ప్రతి గ్రామపంచాయతీలలో జరుగుతున్న సర్ కార్యక్రమాన్ని పర్యవేక్షణ చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అన్ని గ్రామ పంచాయతీల్లో కూడా శరవేగంగా ఎస్ ఐ ఆర్ సర్వే నిర్వహించాలని బిఎల్ఓ లకు సూచించారు.



# ఆళ్లగడ్డలో నారా లోకేష్ పర్యటన ఏర్పాట్లపై

## ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సమీక్ష



**ఆళ్లగడ్డ ప్రతినిధి జులై 11 నంది పత్రిక** ఈ నెల 15వ తేదీన ఆళ్లగడ్డకు విచ్చేయనున్న రాష్ట్ర మంత్రి నారా లోకేష్ పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లను ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ స్వయంగా పరిశీలించారు. రాష్ట్ర మంత్రి లోకేష్ బృందం సభ్యులు, ఆళ్లగడ్డ డీఎస్పీ శ్రీనివాసులు, సీఐలు నాగరాజారావు, బివి రమణ మరియు సంబంధిత అధికారులతో కలిసి పర్యటన రూట్ మ్యాప్‌ను క్షుణ్ణంగా పరిశీలించారు. సమావేశ వేదిక ఏర్పాటు, ప్రజల రాకపోకలు, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లు, పార్కింగ్ తదితర అంశాలపై అధికారులతో సమగ్రంగా చర్చించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, కార్యక్రమం విజయవంతంగా జరిగేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సూచించారు. ప్రతి ఏర్పాటును ముందుగానే పూర్తి చేసి, పర్యటనను విజయవంతం చేయాలని అధికారులకు, పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు.



## సమయం లేదు మిత్రమా ఎమ్మెల్యే బుడ్డ రాజశేఖర్ రెడ్డి



**నంది పత్రిక ఆత్మకూరు..** నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం బూత్ కన్వీనర్లకు తెలియజేయడమే మనగా ఈనెల 14వ తారీఖున ఎస్ ఐ ఆర్ ప్రక్రియ సమయం చివరి రోజు కానందున బిఎల్వోలు , బీఈవోలు బూత్ కన్వీనర్లు మండల నాయకులు గ్రామ నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి ఎస్ఐఆర్ ఓటర్ నమోదు పక్రియ ను పూర్తి చేయవలెను అలా కాకుండా మా ఇంటి దగ్గరికి వస్తారు మా ఓటర్లు నమోదు చేస్తారు అని నిర్లక్ష్యం చేయకుండా మీ ఓటును ఎస్ ఐ ఆర్ ప్రక్రియను పూర్తి చేసి డిజిటలైజేషన్ చేసుకోవాల్సిందిగా తెలియజేయుచున్నాను అలా కాకుండా మీరు ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేయకుంటే మీ ఓటు మీరు కోల్పోతారు దీనికి ఎవరు బాధ్యులు కారు కావున శ్రీశైలం నియోజకవర్గం బిఎల్వోలు బి ఏ ఓ లు బూత్ కన్వీనర్లు ప్రజలు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేయడం జరిగింది

## సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి



**బనగానపల్లె జులై 11నందిపత్రిక** రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి శనివారం సాయంత్రం రూ. సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. 60 మంది నిరుపేద లబ్ధిదారులకు మొత్తం రూ. 59,42,204- ఆర్థిక సహాయాన్ని పంపిణీ చేశారు. చెక్కుల పంపిణీ అనంతరం వైద్య సహాయం పొందిన రోగుల ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో క్షేత్రస్థాయిలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్న తీరుపై మంత్రి ఆరా తీశారు. పేదల పాలిట కల్పతరువుగా సీఎంఆర్ఎఫ్ నిలుస్తోందని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సీఎంఆర్ఎఫ్ ద్వారా నిరుపేదలను ఆదుకుంటున్నామని తెలిపారు. రాష్ట్రంలో సీఎంఆర్ఎఫ్ ద్వారా వేలాది కుటుంబాలకు అండగా నిలుస్తున్న ఘనత గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారిదేనని అన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదల పాలిట సీఎంఆర్ఎఫ్ వరంగా మారిందని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు.

## గంగమాసు వీరయ్య మృతికి మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి నివాళి



**కాశినాయన, జూలై 11: (నంది పత్రిక):** వైయస్సార్ కడప జిల్లా, శ్రీ అవధూత కాశినాయన మండలం కేశవనాయనకొట్టాల గ్రామానికి చెందిన గంగమాసు వీరయ్య మృతిచెందిన విషయం తెలుసుకున్న వెంటనే మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి వారి స్వగృహానికి వెళ్లి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పోతిరెడ్డి నాగార్జున రెడ్డి మాట్లాడుతూ, గత 40 సంవత్సరాలుగా గంగమాసు వీరయ్య తమ కుటుంబంతో ఎంతో ఆప్యాయత, అభిమానంతో పాటు రాజకీయంగా కూడా తమ వెంటే నిలిచారని గుర్తు చేసుకున్నారు. సుమారు పది రోజుల క్రితం వీరయ్య అనారోగ్యంతో ఉన్నారని తెలుసుకుని ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించి, కొద్దిసేపు మాట్లాడిన విషయాన్ని స్మరించుకున్నారు. వీరయ్య మృతి తమకు ఎంతో బాధ కలిగించిందని పేర్కొంటూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో లక్కినేని ఓబయ్య, వెంకటసుబ్బయ్య, మాలకొండరెడ్డి, వెంకట్ రెడ్డి, వెంకట్ కొండారెడ్డి, సుధాకర్‌తో పాటు పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొని వీరయ్యకు నివాళు లర్పించారు.



## ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా తొట్టిగారిపల్లిలో అవగాహన ర్యాలీ



**బద్వేల్, జులై 11 (నంది పత్రిక ):** వైయస్సార్ కడప జిల్లా బద్వేల్ మండలం తొట్టిగారిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ జి. రాజేష్ కుమార్, డాక్టర్ శశివర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ జి. రాజేష్ కుమార్ మాట్లాడుతూ, జనాభా పెరుగుదల వల్ల కలిగే సామాజిక, ఆర్థిక, ఆరోగ్యపరమైన ప్రభావాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. "పిల్లల మధ్య సరైన విరామం పాటిద్దాం ఆరోగ్యవంతమైన, సంతోషకరమైన కుటుంబాన్ని నిర్మిద్దాం" అనే సందేశాన్ని ప్రజలకు వివరించారు. సరైన సమయంలో గర్భం ధరించడం, పిల్లల మధ్య తగినంత విరామం ఉండడం వల్ల తల్లి, బిడ్డ ఇద్దరి ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. అలాగే కుటుంబ నియంత్రణ కోసం అందుబాటులో ఉన్న తాత్కాలిక గర్భనిరోధక పద్ధతులైన కండోమ్, ఛాయా, మాలా-ఎన్, అంతరా ఇంజెక్షన్, ఈసీ పిల్, పీపీఐయూసీడీ/కాపర్-టీ వంటి పద్ధతులను అవసరానికి అనుగుణంగా వినియోగించుకోవాలని సూచించారు. జనాభా నియంత్రణ ప్రతి కుటుంబ ఆరోగ్యానికి, ముఖ్యంగా మహిళల శ్రేయస్సుకు అత్యంత అవసరమని పేర్కొన్నారు. చిన్న కుటుంబం వల్ల ఆరోగ్యపరంగా, ఆర్థికపరంగా కలిగే ప్రయోజనాలపై గ్రామీణ ప్రాంతాల్లో మరింత అవగాహన పెరగాల్సిన అవసరం ఉందన్నారు. కుటుంబ నియంత్రణపై సరైన అవగాహన పెంపొందించడం ద్వారా తల్లిశిశు ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు, దేశ అభివృద్ధికి కూడా తోడ్పాటు అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శశివర్ధన్ రెడ్డి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కె. చంద్రావతి, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి. వెంగయ్య, హెల్త్ సూపర్వైజర్ సులోచన, హెల్త్ అసిస్టెంట్ వి. జనార్దన్ రావు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

# 13వ తేదీ (సోమవారం) పోలవరం రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను అధికార్లు సమన్వయంతో పనిచేసి విజయవంతం చెయ్యాలి.





**ఎక్కడ ఏఒక్క చిన్న పొరపాట్లకు తావులేకుండా పగడ్బందీగా ఏర్పాట్లు పూర్తిచెయ్యాలి.**
**గత అనుభవాలను బేరీజు వేసుకుని ఏర్పాట్లును ఆదివారం సాయంత్రానికి పూర్తి చెయ్యాలి.**
**పోలవరం ప్రాజెక్టు పనులను పరిశీలించి, ఇంజనీరింగు బృందానికి దిశానిర్దేశం.**
**వివిధ శాఖలు అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించిన జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ...**
**జిల్లా కలెక్టరుతో పాటు పోలవరం జిల్లా కలెక్టరు కె.దినేష్ కుమార్, జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివకిషోర్, ముఖ్యమంత్రి భద్రతా అధికారులు, జిల్లా జాయింటు కలెక్టరు డా.యం.జె.అభిషేక్ గౌడ పాల్గొన్నారు.**

**ఏలూరు/పోలవరం, జూలై 11:** రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను త్వరితగతిన పూర్తిచెయ్యాలని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. పోలవరం మండలం పోలవరం ప్రాజెక్టులో శనివారం హెలిప్యాడ్ ప్రాంతాన్ని, ఇసిఆర్ డ్యామ్ గ్యాప్ 1, 2, పోలవరం హైడ్రో ఎలక్ట్రికల్ ప్రాజెక్టు ( పవరు హౌసు), తదితర ముఖ్యమంత్రి పరిశీలించే ప్రాజెక్టు పనులను నిశితంగా పరిశీలించారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై పోలవరం జిల్లా కలెక్టరు కె.దినేష్ కుమార్, జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివకిషోర్, ముఖ్యమంత్రి భద్రతా అధికారులు, జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడలతో కలిసి జిల్లా అధికారులతో సమావేశ మందిరంలో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ నెల 13వ తేదీ (సోమవారం ) ఉదయం తూర్పుగోదావరి ధవళేశ్వరం గేట్లు ప్రారంభోత్సవ పర్యటన చూసుకుని, మధ్యాహ్నం పోలవరం మండలం పోలవరం ప్రాజెక్టు పనులు ఏరియల్ సర్వేచేసి, హెలికాప్టర్ ద్వారా మధ్యాహ్నం 12.55 ని. లకు విచేస్తారన్నారు. ఇసిఆర్ డ్యామ్ గ్యాప్ -1, 2, పోలవరం హైడ్రో ఎలక్ట్రికల్ ప్రాజెక్టు ( పవరు హౌసు), తదితర ప్రాజెక్టు పనులను బస్సులో ప్రయానిస్తూ, ఇంజనీరింగు బృందంతో మాట్లాడుతూ, ఫోటో ఎగ్జిబిషన్ ను, ఇందుకు సంబంధించిన మ్యాపులను ముఖ్యమంత్రి స్వయంగా పరిశీలిస్తారన్నారు. అనంతరం ఇంజనీరింగు బృందం, మెగా ప్రతినిధులు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తారని, అనంతరం పాత్రికేయులు సమావేశాన్ని నిర్వహిస్తారని తెలిపారు. సాయంత్రం 5.10 హెలికాప్టరులో బయలు దేరివెళ్ళతారని కలెక్టర్ తెలుపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను శాఖలు వారీగా కేటాయించిన విధులు అత్యంత బాధ్యతతో నిర్వహించాలన్నారు. ఎక్కడ ఏ ఒక్క చిన్న పొరపాట్లకు తావులేకుండా పగడ్బందీగా ఏర్పాట్లు పూర్తిచెయ్యాలని అన్నారు. గత అనుభవాలను బేరీజు వేసుకుని ఏర్పాట్లును ఆదివారం సాయంత్రానికి పూర్తిచేసి, పూర్తిస్థాయిలో నివేదికలు సమర్పించాలని అన్నారు. పర్యటన అత్యంత పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తిచేసి, పర్యటన పూర్తయ్యే వరకు అధికారులకు కేటాయించిన విధులు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. ప్రస్తుతం మట్టినమూనాలు బట్టి, వర్షపాతాన్ని బేరీజు వేసుకుని వాహనాలు ఎక్కడ దిగిపోకుండా రెండు క్రేన్లుతో ఏర్పాట్లు చెయ్యాలన్నారు. వివిధ శాఖలు అధికారులు తమకు కేటాయించిన పనులు పూర్తి చేసి, పిట్ నెస్ సర్టిఫికెటు ఇవ్వాలని అన్నారు. ఎక్కడ ఎటువంటి లోటు లేకుండా చల్లటి రక్షిత మంచినీరు, మజ్జిగ ప్యాకెట్లు, అందరికి అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. అన్ని మందులు, పాముకాటు విరుగుడు మందు, మరియు ఓఆర్ఎస్ ప్యాకెట్స్, వైద్యశిబిరాలలో సిద్ధం చేసుకుని, వైద్య సిబ్బందితో వైద్యాధికారులకు హాజరు కావాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివకిషోర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను పూర్తి చేస్తున్నామన్నారు. హెలిప్యాడ్, ముఖ్యమంత్రి స్వయంగా పరిశీలించే ప్రదేశాలను, కాన్వాయ్ మార్గాలను క్షుణ్ణంగా తనిఖీ చేసామని అన్నారు. పర్యటనలో ఏటువంటి అంతరాయం లేకుండా సాఫీగా సాగేందుకు భద్రతా ప్రణాళికలు పటిష్టంగా అమలుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రోడ్డుకు ఇరువైపులా బాంబు డిస్పోజల్ టీమ్, డాగ్ స్క్వాడ్, స్పెషల్ పార్టీ పోలీసులతో మొత్తం పోలవరం ప్రాంతం జల్లెడ పడుతున్నామని అన్నారు. బ్యారికేడింగు, రోప్ పార్టీ, పార్కింగు ప్లేసులు సిద్ధం చేశామని తెలిపారు. ఈ ప్రక్రియ పూర్తయ్యేంత వరకు నిరంతరం గట్టినిఘా కొనసాగుతుందని తెలిపారు. విధుల్లో పాల్గొనే ప్రతి ఒక్కరూ ఫోటోతో కూడిన పాసును ధరించాలని అన్నారు. మీడియా సోదరులు ఓపెన్ టాప్ వాహనం ఎక్కేదప్పుడు, దిగేదప్పుడు తగు జాగ్రత్తగా తీసుకోవాలని అన్నారు. అనధికార డ్రోన్లు తిరగకుండా గట్టినిఘా పెట్టామని, సీసీ కెమెరాళ పర్యవేక్షణతో పోలీసులు కంట్రోలు రూమ్ ఉంటుందని అన్నారు. పోలవరం ప్రాజెక్టు పనులు పరిశీలన చేసే ప్రముఖులకు హెల్మెట్లు తప్పనిసరిగా ఇచ్చి, ధరించేలా చూడాలని అన్నారు. అనధికార వాహనాలు, ట్రక్కులు తిరగకూడదని, పార్కింగు చెయ్యకూడదని స్పష్టం చేశారు. వర్షం చినుకులు పడితే ముందస్తు జాగ్రత్తగా గొడుగులు, రైయిన్ కోట్లు తగినన్ని ఉంచాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పోలవరం ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటరు & ఎక్స్ అఫీషియో జాయింటు కలెక్టరు వి.అభిషేక్, అసిస్టెంటు కలెక్టరు సి.హెచ్.శ్రావణ్ కుమార్ రెడ్డి, ఇరిగేషన్ యస్ఇ ఆర్.రామచంద్ర రావు, ఏఎస్పీ వై.ప్రసాదరావు, ఆర్డీవో యం.వి.రమణ, ఐటిడిఏ పివో కె.రాములు నాయక్, ఇంజనీరింగు బృందం, మెగా ప్రతినిధులు బృందం, వివిధ శాఖలు జిల్లా, డివిజన్, మండల అధికారులు, పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.







## ఆళ్లగడ్డలో క్రికెట్ కిట్లను క్రీడాకారులకు పంపిణీ చేసిన డాక్టర్ ఏ.వి. రామ సుబ్రమణ్యం..



**ఆళ్లగడ్డ ప్రతినిధి జులై 11 నంది పత్రిక** ఆళ్లగడ్డ పట్టణంలోని ప్రభుత్వ క్రీడా మైదానంలో శనివారం డాక్టర్ ఏ.వి.ఆర్ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఆర్ ఆర్ అకాడమీ క్రీడాకారులకు క్రికెట్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రాము సుబ్రమణ్యం మాట్లాడుతూ నా తండ్రి గారైన దివంగత అమరావతి లక్ష్మీనారాయణ జ్ఞాపకార్థం ఆర్.ఆర్. అకాడమీ క్రీడాకారులకు శనివారం ప్రభుత్వ క్రీడ మైదానం లో క్రికెట్ కిట్టులను పంపిణీ చేయడం జరిగింది. అన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులు భవిష్యత్తులో రాష్ట్ర స్థాయిలో కాకుండా ఇంటర్నేషనల్ లెవెల్ లో ఆళ్లగడ్డకు గుర్తింపు తేవాలని క్రీడాకారులకు, డాక్టర్ రామ సుబ్రమణ్యం కోరారు. అనంతరం ఆర్ఆర్ అకాడమీ నిర్వహించిన ఫ్రెండ్లీ ఓల్డ్ ఫ్రెండ్స్ క్రికెట్ మ్యాచ్ లో సీనియర్ క్రికెట్ క్రీడాకారులు ఏ వి ఆర్ సుబ్రహ్మణ్యం, వినోద్ కుమార్, సుబ్బారెడ్డి, డాక్టర్ సుదర్శన్ రెడ్డి,భువన శేఖర్ బ్రహ్మం,కోచ్ సుబ్బరాయుడు, క్రీడాకారులు క్రికెట్ మ్యాచ్ లో పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన రెడ్యం దంపతులు.



**ఖాజీపేట నంది పత్రిక ప్రతినిధి** తవ్వా సర్వేశ్వరమ్మ, తుమ్మల గోవిందమ్మ, బిజివేముల వెంకట సుబ్బమ్మ,పాత కుంట ఈశ్వర రెడ్డి లను పరామర్శించిన రెడ్యం దంపతులు..ఖాజీపేట మండలం, దుంపలగట్టు కు చెందిన తవ్వా సర్వేశ్వరమ్మ వెన్నుముక శస్త్ర చికిత్స చేయించుకుని కడప నగరం లోని హిమాలయ ఆసుపత్రిలో ఉంది.. దుంపలగట్టుకు చెందిన తుమ్మల గోవిందమ్మ వెన్నుముక శస్త్ర చికిత్స చేయించుకుని కడప నగరంలోని హిమాలయ ఆసుపత్రిలో ఉంది. నంధ్యాలంపేట పంచాయితీ, కొత్తపల్లె కు చెందిన బిజివేముల వెంకట సుబ్బమ్మ గుండె జబ్బుతో నగరంలోని వేదాంత ఆసుపత్రిలో ఉంది.దువ్వూరు మండలం, నారాయణ పల్లెకు చెందిన పాతకుంట ఈశ్వర్ రెడ్డి రోడ్డు ప్రమాదంలో గాయాలై కడప నగరంలోని యం.యం. ఆసుపత్రిలో ఉన్నాడు.పై తెలిపిన వారందరినీ శనివారం సాయంత్రం వైయస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకట సుబ్బారెడ్డి,ఆయన సతీమణి శ్రీమతి రెడ్యం లక్ష్మీ ప్రసన్నలు వారిని పరామర్శించి,జరిగిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. సంబంధిత వైద్యులు డా॥క్రాంతి, డా॥శ్రవణ్ కుమార్ రెడ్డి,డా॥ఆబిద్ లతో రెడ్యం మాట్లాడి... సరైన వైద్యసేవలు అందించాలని కోరారు.

## రేపటిలోగా నూరు శాతం డిస్ట లైజెషన్ పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం బ్యూరో చీఫ్,జూలై 11, నంది పత్రిక** జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి శనివారం భీమవరం పట్టణంలోని 29,30, 37 వ వార్డు సచివాలయాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా సర్ ప్రక్రియలో భాగంగా ఎ న్యుమరేషన్ పారాల పంపిణీ, డిజిటలైజేషన్ ప్రగతి , ఓటర్ల మైగ్రేషన్ తదితర వివరాలు బిఎల్ఓ లను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ ఆన్లైన్లో యాప్ ఓపెన్ చేసి, ఓటర్ల సంఖ్య, ఎన్యుమరేషన్ పారాల పంపిణీ, డిజిటలైజేషన్ వివరాలు స్వయంగా పరిశీలించారు. ఎన్యూమరేషన్ పారాల పంపిణీ పూర్తి చేయడం జరిగిందని, డిజిటలైజేషన్ 75% పూర్తి చేయడం జరిగిందని బి ఎల్ ఓ జిల్లా కలెక్టరుకు వివరించారు. రేపటిలోగా నూరు శాతం డిస్టలైజేషన్ పూర్తిచేయాలని బిఎల్ఓ ఆదేశించారు. 18 సంవత్సరాలు నిండిన యువత ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని, ఏ ఒక్కరు మిస్ అవ్వకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, బిఎల్ఓ లు, బిఎల్ ఎ లు తదితరులు పాల్గొన్నారు.



# కరోనాకు అడ్డుకట్ట వేయండి

**కలెక్టర్, డీఎంహెచ్ వోకు ఫోన్లో జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత ఆదేశం**
**కేసులు నమోదైన ప్రాంతాల్లో కొవిడ్ నిబంధనలు అమలు చేయండి**
**రద్దీ ప్రాంతాల్లో మాస్క్ ధరించడం తప్పనిసరి చేయండి**
**వియత్నాంలో కడప వాసి దుర్మరణంపై మంత్రి సవిత దిగ్భ్రాంతి**
**బాధిత కుటుంబానికి అండగా ఉంటాం**
**ఎప్పటికప్పుడు విదేశాంగ అధికారులతో మాట్లాడుతున్నాం : మంత్రి సవిత**

**కడప బ్యూరో చీఫ్ జూలై 11 నంది పత్రిక** జిల్లాలో కరోనా మహమ్మారి వ్యాప్తి చెందకుండా అడ్డుకట్ట వేయాలని జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత ఆదేశించారు. అదే సమయంలో కరోనా నివారణపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, కొవిడ్ -19 నిబంధనలు అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సీహెచ్ శ్రీధర్ ను, డీఎంహెచ్ వో రవిబాబును ఫోన్లో ఆదేశించారు. ఈ మేరకు శనివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. కడపలో ఎనిమిది కరోనా కేసులు నమోదు కావడమే కాకుండా ఇద్దరు మృతి చెందడంపై జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత ఆందోళన వ్యక్తంచేశారు. తక్షణమే కరోనా కేసులు నమోదైన ప్రాంతాల్లో కొవిడ్ -19 నిబంధనలు అమలు చేయాలని ఆదేశించారు. స్థానికుల్లో కరోనా నివారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. రద్దీగా ఉండే ప్రదేశాలు, ఆసుపత్రుల వద్ద మాస్క్ లు వాడకం తప్పనిసరి చేయాలన్నారు. జ్వరం, దగ్గు, ఇతర కోవిడ్ లక్షణాలున్న వారిని గుర్తించి ఐసోలేషన్ వార్డుకు తరలించాలన్నారు. కలెక్టర్ శ్రీధర్, డీఎంహెచ్ వో రవిబాబు మాట్లాడుతూ, ఎనిమిది కరోనా కేసులు మినహా కొత్తగా కేసులు నమోదు కాలేదన్నారు. ప్రస్తుత కరోనా వెరియంట్ వ్యాప్తిపై శాంపిళ్లను పూణే ల్యాబ్ కు పంపామన్నారు. ప్రస్తుతం నమోదైన కరోనా వేగవంతంగా వ్యాప్తి చెందుతుందా... నెమ్మదిగా సోకుతుందా..? అనేది ల్యాబ్ నుంచి వచ్చే రిపోర్టులో వెల్లడవుతుందన్నారు. ఇప్పటికే కరోనా కేసులు నమోదైన ప్రాంతాల్లో పారిశుధ్య పనులు చేపట్టామని, బ్లీచింగ్ వెదజల్లామని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, కరోనా నమోదైన కుటుంబాల్లో సభ్యులకు కూడా తక్షణమే పరీక్షలు నిర్వహించి, పాజిటివ్ నమోదయితే వారిని కూడా ఐసోలేషన్ వార్డుకు తరలించాలన్నారు. నెగిటివ్ వస్తే... కొద్ది రోజుల పాటు వారి ఇళ్లల్లోనే ఐసోలేషన్ లో ఉంచాలని తెలిపారు. మరో మరణం సంభవించకుండా, ప్రస్తుతం ఐసోలేషన్ వార్డులో ఉన్నవారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మేరకు కోవిడ్-19 టీకాలు అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ సీహెచ్ శ్రీధర్ ను, డీఎంహెచ్ వో రవిబాబుకు మంత్రి సవిత ఫోన్లో స్పష్టంచేశారు.

**వియత్నాం బాధిత కటుంబానికి అండగా ఉంటాం**

వియత్నాం సందర్శనకు వెళ్లిన కడప వాసి, ఆ దేశంలో జరిగిన బోటు ప్రమాదంలో మృతి చెందడంపై జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ఆ దేశంలో జరిగిన బోటు ప్రమాదంలో ముడియం శ్రీధర్ సహా 15 మంది మృత్యు వాతపడడం బాధాకరమన్నారు. సంతోషంగా ముగియాల్సిన విదేశీ టూర్ విషాదంగా ముగియడంపై ఆమె ఆవేదన వ్యక్తంచేశారు. బాధిత కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని మంత్రి సవిత వ్యక్తంచేశారు. శ్రీధర్ కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. ఇప్పటికే విదేశాంగ అధికారులతో, ఢిల్లీ భవన్ అధికారులతో మంత్రి నారా లోకేశ్ మాట్లాడారని తెలిపారు. ఏపీకి చెందిన టూరిస్ట్ లతో పాటు శ్రీధర్ మృతదేహాన్ని కూడా స్వస్థలానికి రప్పిస్తామన్నారు. ఎప్పటికప్పుడు వియత్నాం, ఢిల్లీలోని ఏపీ భవన్ అధికారులతో మాట్లాడుతున్నామని మంత్రి సవిత తెలిపారు.



# రైతుల సంక్షేమం హమాలీల అభ్యున్నతే మా లక్ష్యం.





## ఎమ్మెల్యే డా. పీవీ పార్థసారథి వాల్మీకి ఆదోని మార్కెట్ యార్డ్ సమగ్ర అభివృద్ధికి రూ.10 కోట్లతో ప్రతిపాదనలు

## రైతులకు ఆధునిక వ్యవసాయంపై ప్రతి నెల అవగాహన సదస్సులు.

**నంది పత్రిక ఆదోని ప్రతినిధి** ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి, రైతులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఆదోని శాసనసభ్యులు డా. పీవీ పార్థసారథి వాల్మీకి పేర్కొన్నారు. శనివారం ఆదోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో నిర్వహించిన పాలకమండలి సాధారణ సమావేశానికి ఎమ్మెల్యే డా. పీవీ పార్థసారథి వాల్మీకి ముఖ్య అతిథిగా హాజరై, పాలకమండలి సభ్యులతో మార్కెట్ యార్డ్ అభివృద్ధి, రైతులు, హమాలీల సంక్షేమంపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, రైతులతో పాటు మార్కెట్ యార్డ్‌లో పనిచేస్తున్న హమాలీల అభ్యున్నతికి అవసరమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌ను ఆధునికీకరించి, రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాలను మరింత మెరుగుపరిచేందుకు సుమారు రూ. 10 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపిస్తున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ప్రతిపాదనలకు ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించి మార్కెట్ యార్డ్ అభివృద్ధికి కృషి చేస్తామని స్పష్టం చేశారు. మారుతున్న కాలానికి అనుగుణంగా రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించి తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించేలా చర్యలు చేపట్టాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఇందులో భాగంగా ప్రతి నెల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తలతో రైతులకు ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించాలని పేర్కొన్నారు. అదేవిధంగా సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని, సేంద్రియ పద్ధతుల్లో పండించిన పంట ఉత్పత్తుల విక్రయానికి ప్రత్యేక స్టాళ్లు ఏర్పాటు చేయడంతో పాటు రైతులకు ప్రభుత్వ కొనుగోలు అవకాశాలు కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

పాలకమండలి సమావేశంలో అజెండాలోని వివిధ అంశాలపై విస్తృతంగా చర్చించారు. మార్కెట్ కమిటీ ఆదాయంవ్యయం, పెన్షన్ నిధుల జమ, మార్కెట్ నిధుల నిర్వహణ, విద్యుత్ బిల్లుల చెల్లింపులు, షాపుల అద్దెల వసూళ్లు, ట్రేడింగ్ లైసెన్సుల మంజూరు, లైసెన్సుల పునరుద్ధరణ, కమిషన్ ఏజెంట్ లైసెన్సులు, పెండింగ్ బకాయిల వసూళ్లు తదితర అంశాలపై చర్చించి అవసరమైన తీర్మానాలను పాలకమండలి ఆమోదించింది. రైతుల ప్రయోజనాలే ప్రథమ ప్రాధాన్యతగా, మార్కెట్ యార్డ్ అభివృద్ధి విషయంలో పారదర్శకతతో, బాధ్యతాయుతంగా పనిచేయాలని ఎమ్మెల్యే డా. పీవీ పార్థసారథి వాల్మీకి పాలకమండలి సభ్యులకు సూచించారు. ఈ సమావేశంలో ఆదోని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి శారద, వైస్ చైర్మన్ ఆదూరి విజయ్ కృష్ణ, మార్కెట్ కమిటీ కార్యదర్శి గోవిందు, పాలకమండలి డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# మన ఓటు మన హక్కు.. ప్రజాస్వామ్యానికి రక్షణ కవచం

### ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి



**నంది పత్రిక ఆదోని ప్రతినిధి** ఈరోజు ఆలూరు నియోజకవర్గం ఆలూరు మండలం మొలగవల్లి గ్రామంలో, ఆలూరు పట్టణం నందు బూత్ నెంబర్ 133,134,135 బూత్ లో ఎస్ ఐ ఆర్ వెరిఫికేషన్ ప్రక్రియను పరిశీలించిన ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి. ఈరోజు ఆలూరు మండలం మొలగవల్లి గ్రామం ఆలూరు లో జరుగుతున్న వెరిఫికేషన్ ప్రక్రియను ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి గ్రామానికి సంబంధించిన నాయకులు కార్యకర్తలతో కలిసి పలు పోలింగ్ బూత్‌లను సందర్శించి, వెరిఫికేషన్ ప్రక్రియ సక్రమంగా జరుగుతున్న తీరును పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి మాట్లాడుతూ ప్రతి ఓటు ఎంతో విలువైనది ప్రతి ఓటరు తమ ఓటు వివరాలను తప్పనిసరిగా పార్టీ లు మీమీ బి ఎల్ ఓ ల సహకారంతో అవసరమైన వెరిఫికేషన్ పూర్తి చేయాలి. ప్రజా స్వామ్యాన్ని పరిరక్షించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత. ఓటు హక్కును కాపాడుకోవడంలో ప్రతి ఒక్కరూ చైతన్యంతో ముందుకు రావాలనీ పిలుపునిచ్చారు. పార్టీ అందుబాటులోకి తీసుకువచ్చిన మై బూత్ మై ఓటర్ యాప్ సూచించారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మద్దతుదారుల ఓట్లు తొలగించకుండా బిఎల్ఎ లు అప్రమత్తంగా ఉంటూ ఓటర్లకు అవగాహన కల్పించాలని సూచించారు. ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారం అందజేయడంలో అలసత్వం ప్రదర్శించకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని బిఎల్ఎ లకు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి తెలిపారు. బి ఎల్ ఎ లకు క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలు, సందేహాలను నివృత్తి చేసి వారికి తగిన సూచనలు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి చేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి నాయకులు కార్యకర్తలు, పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు ఒక వరం.





## అమరావతి నగర్ వార్డుకు పెద్ద ఎత్తున సియం రిలీఫ్ ఫండ్.

## అమరావతి నగర్ వార్డ్ ఇంచార్జ్ మాజీ కౌన్సిలర్ లలితమ్మ.

**నంది పత్రిక ఆదోని ప్రతినిధి** ఆదోని మున్సిపాలిటీ పరిధిలోని 35వ వార్డు అమరావతి నగర్ కాలనీకి దాదాపు 5లక్షల 90వేల రూపాయలు సియం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ పివి పార్థసారథి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగిందని అమరావతి నగర్ మాజీ కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ తెలిపారు. ఈరోజు ఉదయం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయములో వివిధ రోగాలకు సంబంధించి సొంత డబ్బులతో వైద్య చేయించుకున్న ఆదోని నియోజకవర్గ ప్రజలు ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పివి పార్థసారథి కార్యాలయం ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధికి అప్లై చేసుకోవడం జరిగిందని లలితమ్మ వివరించారు. అందులో భాగము ఈరోజు 68 మంచిది చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టి ఎమ్మెల్యే పార్థసారథి చేతుల మీదుగా అందచేయడం జరిగిందని. అందులో భాగముగానే మా అమరావతి నగర్ వార్డుకు సంబంధించిన ఆరుమందికి 5 లక్షల 90వేల రూపాయల చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని లలితమ్మ తెలిపారు. అత్యవసర సమయాలలో సొంత ఖర్చులతో వైద్యం చేయించుకున్న ప్రజలు హాస్పిటల్ నుండి అన్ని రసీదులు తీసుకుని ఎమ్మెల్యే కార్యాలయంలో అందచేస్తే ముఖ్యమంత్రి సహాయ నిధికి పంపించి డబ్బులు వచ్చేల ఎమ్మెల్యే డాక్టర్ పివి పార్థసారథి ప్రయత్నం చేస్తారని అలాగే ముఖ్యమంత్రి సహాయ నిధి అనేది అప్పులు చేసుకుని వైద్యం చేయించుకున్న వారికి ఎంతో మేలు చేస్తుందని లలితమ్మ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమములో బిజెపి నాయకులు ఉపేంద్ర, పరుశురాం, మహాదేవ, నాగార్జున,బోయచంద్ర, దుర్గా ప్రసాద్ మొదలైన వారు పాల్గొన్నారు.

# వియత్నాం బోటు ప్రమాద ఘటనపై సీఎం చంద్రబాబు తీవ్ర విచారం

### ప్రమాదంలో రాష్ట్రానికి చెందిన ముగ్గురు మృతి చెందడంపై ఆవేదన వ్యక్తం చేసిన సీఎం

### బాధితులకు అవసరమైన పూర్తి సహాయం అందించాలని అధికారులకు ఆదేశం



**అమరావతి, బ్యూరో చీఫ్ జూలై 11 నంది పత్రిక** వియత్నాంలో జరిగిన పర్యాటక బోటు ప్రమాదంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ముగ్గురు పర్యాటకులు మృతి చెందడం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. రాష్ట్రం నుంచి మొత్తం 33 మంది వియత్నాం పర్యటనకు వెళ్లగా, వారిలో 19 మంది ప్రమాదానికి గురైన బోటులో ఉన్నారు. ఈ ప్రమాదంలో కడప జిల్లాకు చెందిన ముడియం శ్రీధర్, కృష్ణా జిల్లాకు చెందిన గెల్లి జయలక్ష్మి, సత్యసాయి జిల్లాకు చెందిన నల్లపేట ఆదిశేషయ్య రవి తేజ మృతి చెందారు. కృష్ణా జిల్లాకు చెందిన గెల్లి కిశోర్ తీవ్ర అస్వస్థతతో ఐసీయూలో చికిత్స పొందుతున్నారు. మిగిలిన వారందరూ సురక్షితంగా ఉన్నారు. విహారయాత్రకు వెళ్లిన రాష్ట్రానికి చెందిన ముగ్గురు ప్రాణాలు కోల్పోవడం అత్యంత విషాదకరమని ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదంలో గాయపడిన వారికి అత్యుత్తమ వైద్య సేవలు అందేలా చూడాలని, ప్రాణాలతో బయటపడిన వారిని సురక్షితంగా రాష్ట్రానికి తీసుకురావడానికి అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రభుత్వం తరఫున అన్ని విధాలా అండగా ఉండాలని, వారికి అవసరమైన సహాయ సహకారాలు వెంటనే అందించాలని సీఎం ఆదేశించారు. ఢిల్లీలోని ఏపీ భవన్ అధికారులు వియత్నాం ప్రభుత్వ అధికారులు, అక్కడి భారత రాయబార కార్యాలయంతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ సహాయక చర్యలను వేగవంతం చేయాలని సూచించారు. అలాగే మృతదేహాలను స్వదేశానికి త్వరితగతిన తరలించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

# ఎన్నారై టీడీపీ అధ్యక్షుడిగా డాక్టర్ గురురాజా నియామకం



## సీనియర్ టిడిపి నేత న్యాయవాది కాకర్ల రమేష్ చౌదరి

## డాక్టర్ గురు రాజా కోవెలకుంట్ల నివాసి కావడం మా అదృష్టం

## న్యాయవాది కాకర్ల రమేష్ చౌదరి

## వివిధ దేశాల ఎన్నారైలు గురు రాజాకుఅభినందనలు

**దొర్నిపాడు జూలై 11 నంది పత్రిక** పౌరుషాల రేనాటి గడ్డ దానధర్మాలకు ,సేవలకు పేరెన్నిగన్న కోయిలకుంట్ల నివాసి డాక్టర్ గురురాజా సేవలకు గుర్తింపుగా టిడిపి జాతీయ అధ్యక్షుడు రాష్ట్రముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ఆయనను ఎన్నారై టిడిపి అధ్యక్షుడిగా నియమించడంపట్ల బుర్ర రెడ్డి పల్లె గ్రామ సీనియర్ టిడిపి నాయకుడు న్యాయవాది కాకర్ల రమేష్ చౌదరి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసులకు అభినందనలు తెలిపారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికా, కెనడా,యునైటెడ్ కింగ్డమ్,ఆస్ట్రేలియ,ఆసియ, ఆఫ్రికా తదితర దేశాల్లోని ఎన్నారైలు టిడిపి పార్టీ నాయకులు కార్యకర్తలు డాక్టర్ గురు రాజా నియామకాన్ని స్వాగతించి అభినందనలు తెలిపారని ఆయన అన్నారు డాక్టర్ గురు రాజా నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం కావాలని కోరుకుంటున్నానన్నారుప్రపంచానికి దూరంగా ఉన్నా టిడిపిపార్టీ కొరకు తెరవెనుక విశేషంగా పనిచేసిన డాక్టర్ గురు రాజా సేవలనుగుర్తించి పార్టీ అధిష్టానం ప్రవాస తెలుగు వారిలో ఆయనకున్న అనుబంధం లక్ష్యాలను దృష్టిలో పెట్టుకొని ఇంత పెద్ద బాధ్యతను అప్పగించిందన్నారు,దశాబ్దలుగా ప్రజలకుసేవ చేస్తున్నఆయన సేవలకు గుర్తింపుగా ఈ నియామకం అన్నారు ఈ సందర్భంగా జిల్లా ప్రజలు టిడిపి నాయకులు కార్యకర్తలు సంతోషంవ్యక్తపరిచారన్నారు ,టీడీపీ గ్లోబుల్ ఎన్నారై చీఫ్ డాక్టర్ గురు రాజా కోవెలకుంట్ల నివాసి అని చెప్పుకోవడంమాకు చాలాగర్వకారణంగాఉంది అన్నారు. దాదాపు30సంవత్సరాల క్రింద వృత్తి రీత్యా. అమెరిక లొ డాక్టర్ గసేవలు అందిస్తూ స్థిరపడ్డ. డాక్టర్ గురు రాజాత నమాతృదేశం, తనకుజన్మ ఇచ్చిన ప్రాంతం. ఋణం తీర్చు కోవాలన్నా. సంకల్పం తోడాక్టర్ గురు రాజా తన బాల్య మిత్రులతో. కలిసి. గురు రాజా మిత్ర మండలి స్థాపించి.గత 30సంవత్సరాలుగ కోవెలకుంట్ల మండల కేంద్రమే కాకుండాఇతర గ్రామాలలోవందల కుటుంబాల పేద మహిళలకు వృత్తినైపుణ్యం లోశిక్షణఇచ్చి,శిక్షణతో కూడిన. అందుకు సరిపడ వస్తువులతో పాటు వారికి. ఆర్థిక సహాయంచేసి వారి కుటుంబాలఆర్థిక భివృద్ధికి చేయూత



ఇచ్చిన ఘనత. డాక్టర్ గురు రాజా కె చెందుతుందన్నారు. టీడీపీ యువగళంసభ్యులు. కాకర్ల శ్రీనివాస చౌదరి,లింగుట్ల రాజేష్, యమ్ రమేష్ చౌదరి హుస్సేన్ వలి, బత్తుల సురేష్, మోహన్ రావ్, వెంకట రావ్, జకూర్ హుస్సేన్, మనోహర్,కానాల హుస్సేన్ భాష, కాకర్ల సురేష్, బత్తుల పెద్దయ్య. డాక్టర్ గురురాజకు. శుభాకాంక్షలు తెలిపారు.



# పర్యావరణ సమతుల్యత, వనరుల సంరక్షణ అందరి బాధ్యత.. డాక్టర్ ప్రత్యూష

**చాగలమర్రి జూలై 11 నంది పత్రిక** జనాభా పెరుగుదలకు అనుగుణంగా, పర్యావరణ సమతుల్యత వనరుల సంరక్షణ అందరి బాధ్యత అని ప్రభుత్వ వైద్యశాల వైద్యులు డాక్టర్ ప్రత్యూష అన్నారు. శనివారం ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకొని వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ ప్రత్యూష మాట్లాడుతూ పెరుగుతున్న జనాభా వలన కలిగే సవాళ్లు, సమాజంపై దాని ప్రభావం ఉంటుందన్నారు. కుటుంబ నియంత్రణ లింగ సమానత్వం పై ప్రజలు అవగాహన కలిగి ఉండేందుకు సిబ్బంది ప్రతి గ్రామంలో అవగాహన కల్పించాలన్నారు. జనాభాలో భారతదేశం మొదటి స్థానంలో ఉండగా, చైనా దేశం రెండో స్థానంలో ఉందని, తృతీయ స్థానంలో అమెరికా ఉందన్నారు. తల్లి శిశు ఆరోగ్యం కోసం గర్భధారణ మధ్య సరైన విరామం సరైన సమయం అవసరం అన్నారు. తల్లికి కలిగే ప్రయోజనాలు, శిశువుకు కలిగే ప్రయోజనాలు, కుటుంబానికి కలిగే ప్రయోజనాల గురించి తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ విజయభారతి మాట్లాడుతూ పెరుగుతున్న యాంత్రికరణకు అనుగుణంగా మానవ శక్తి అవసరమని ఆరోగ్యకరమైన జనాభా అవసరమని వారిని ఎంతో జ్ఞానయుక్తంగా పెంచడానికి తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలన్నారు. మానసిక శారీరక పరిపుష్టి పొంది పెరగడానికి మంచి వాతావరణాన్ని శిశువులకు కల్పించాలన్నారు. హెల్త్ అసిస్టెంట్ మనోహర్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సురేంద్రబాబు, ఆరోగ్య కార్యకర్తలు ఉమాదేవి, వసంత, గార్లెట్, హెచ్ఐవి లింక్ వర్కర్ విజయలక్ష్మి, ఆశ వర్కర్లు పెద్దక్క శాంతకుమారి, లక్ష్మీదేవి,



# ఎస్ఐఆర్‌లో నిర్లక్ష్యానికి తావులేదు





ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను అత్యంత ప్రాధాన్యంగా చేపట్టాలని, ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం సహించేది లేదని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి స్పష్టం చేశారు. ఈ నెల 14వ తేదీలోపు నమోదు ఫారాల డిజిటలైజేషన్‌ను వంద శాతం పూర్తి చేసి, అర్హులైన ఏ ఒక్క ఓటరూ ఓటు హక్కు కోల్పోకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. శనివారం హనుమకొండ పట్టణంలోని గాంధీనగర్, అశోక్ కాలనీ, గోకుల్‌నగర్, లష్కర్ సింగారం, లష్కర్ బజార్ తదితర ప్రాంతాల్లోని పలు పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, ఎస్ఐఆర్ నమోదు ఫారాల స్వీకరణ, డిజిటలైజేషన్ పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బూత్ లెవల్ అధికారులతో (బీఎల్ఓలు) మాట్లాడి ఫారాల స్వీకరణ, డిజిటలైజేషన్, పెండింగ్ వివరాలను సమీక్షించారు. లష్కర్ బజార్ పరిధిలో డిజిటలైజేషన్ పురోగతి ఆశించిన స్థాయిలో లేకపోవడంతో సంబంధిత బీఎల్ఓను కలెక్టర్ మందలించారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన గడువులను తప్పనిసరిగా పాటించాలని, విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి రోజు అందిన దరఖాస్తులను అదే రోజు డిజిటలైజ్ చేసి పెండింగ్ లేకుండా చూడాలని, పనుల్లో నాణ్యతతో పాటు వేగం కూడా ఉండాలని సూచించారు. డిజిటలైజేషన్ శాతం తక్కువగా ఉన్న పోలింగ్ కేంద్రాలను జిల్లా స్థాయి అధికారులు ప్రతిరోజూ సందర్శించి సమీక్షించాలని, సమస్యలను వెంటనే పరిష్కరించి లక్ష్యాన్ని సాధించాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రభుత్వ ఉద్యోగులు, ఐకేపీ ఏపీఎంలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, వీఓఏలు, రిసోర్స్ పర్సన్ల సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. సంబంధిత సిబ్బంది బీఎల్ఓలకు సహకరించి గడువులోగా ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరూ ఓటు హక్కును కోల్పోకూడదని, ప్రతి అర్హ ఓటరిని గుర్తించి వారి దరఖాస్తులను సకాలంలో స్వీకరించి డిజిటలైజేషన్ పూర్తి చేయడం అధికారుల బాధ్యత అని కలెక్టర్ స్పష్టం చేశారు. నేడు, రేపు ప్రత్యేక కార్యాచరణతో అధికారులు, సిబ్బంది పూర్తి స్థాయిలో ఎస్ఐఆర్ కార్యక్రమంలో పాల్గొని పెండింగ్ లేకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ తనిఖీల్లో హనుమకొండ ఆర్డీఓ వెంకటేష్, తహసీల్దార్ రవీందర్ రెడ్డి, ఎన్నికల సూపర్వైజర్లు, బూత్ లెవల్ అధికారులు పాల్గొన్నారు.

# పిల్లల మధ్య సరైన అంతరం.. ఆరోగ్యకర కుటుంబానికి బాట







కుటుంబాలు ఆరోగ్యంగా, ఆర్థికంగా బలోపేతం కావాలంటే పిల్లల మధ్య 2--3 సంవత్సరాల సరైన వ్యవధి ఉండేలా అర్హులైన దంపతులకు తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతులపై విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా. ఏ. అప్పయ్య సూచించారు. ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం హనుమకొండ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి ఆధ్వర్యంలో జనాభా అవగాహన ర్యాలీ, మానవహారం నిర్వహించారు. అనంతరం ఆర్ఎంఓ డా. మంజుల అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రపంచ జనాభా 830 కోట్లకు చేరుకోగా, భారతదేశంలో 147 కోట్ల జనాభాతో ప్రపంచంలోనే తొలి స్థానంలో ఉందన్నారు. ఈ ఏడాది నినాదమైన "పిల్లల మధ్య సరైన అంతరం ఉంటే కుటుంబాలు ఆరోగ్యకరంగా, నైపుణ్యంగా ఉంటాయి" అనే అంశానికి అనుగుణంగా వైద్య సిబ్బంది ఇతర ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకుని బాల్య వివాహాల నియంత్రణ, వివాహిత దంపతులకు గర్భధారణ ప్రణాళిక, కాన్పుల మధ్య వ్యవధి, తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతులపై అవగాహన కల్పించాలని సూచించారు. తెలంగాణలో సగటు సంతానోత్పత్తి రేటు 1.6కు చేరిందని, ఒకరు లేదా ఇద్దరు పిల్లలకే పరిమితమవుతున్న కుటుంబాలకు మెరుగైన ఆరోగ్య రక్షణ అందించడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. డా. మంజుల మాట్లాడుతూ ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలు, ఆసుపత్రుల్లో యుక్తవయస్సు నుంచి వివాహితులు, గర్భిణులకు కౌన్సెలింగ్, పరీక్షలు, ప్రసవ సేవలు, ప్రసవానంతర సేవలతో పాటు తాత్కాలిక, శాశ్వత కుటుంబ నియంత్రణ పద్ధతులు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రసవం అనంతరం ఆసుపత్రిలోనే పీ.పీ.ఐయూసీడీ అమర్చుకునే అవకాశం ఉందని వివరించారు. డా. ఎం. లక్ష్మీరెడ్డి, ప్రోగ్రాం అధికారి డా. రుబీనా తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతులు, కౌన్సెలింగ్ విధానాలపై వివరించారు. కుటుంబ నియంత్రణ పద్ధతులను అనుసరించిన మౌనిక--మహేష్ దంపతులను సన్మానించి రూ.1,000 నగదు ప్రోత్సాహకం అందజేశారు. ట్యూబెక్టమీ శస్త్రచికిత్సలు అధికంగా నిర్వహించిన డా. ఎం. లక్ష్మీరెడ్డి, తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతుల అమలులో ప్రగతి సాధించిన గోపాలపూర్ పీహెచ్‌సీ వైద్యాధికారి డా. విజేందర్ రెడ్డి, ఫార్మసీ అధికారి సతీష్‌కుమార్‌లను మెమొంటోలతో సత్కరించారు. సమావేశంలో అదనపు డీఎంహెచ్‌వో డా. టి. మదన్‌మోహన్‌రావు, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. జ్ఞానేశ్వర్, ప్రోగ్రాం అధికారి డా. రుబీనా, వైద్యాధికారి డా. గీత, జిల్లా మాస్ మీడియా అధికారి వి. అశోక్‌రెడ్డి, గణాంక అధికారి విజయలక్ష్మి, హెల్త్ ఎడ్యుకేషన్ అధికారులు, హెల్త్ సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థుల కోసం మార్పాటి కుటుంబం చేయూత



మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులో ఉండాలనే మానవతా దృక్పథంతో మార్పాటి కుటుంబ సభ్యులు ముందుకొచ్చి 80 లీటర్ల సామర్థ్యం గల వాటర్ కూలర్‌ను పాఠశాలకు విరాళంగా అందించారు.విద్యార్థుల ఆరోగ్యం, సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకుని చేసిన ఈ సేవ స్థానికంగా ప్రశంసలు అందుకుంటోంది. ఈ సందర్భంగా మార్పాటి వెంకటరాజి రెడ్డి, జయప్రకాశ్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన సౌకర్యాల కల్పనలో తమ వంతు సహకారం ఎల్లప్పుడూ కొనసాగుతుందని, రానున్న రోజుల్లో కూడా విద్యార్థుల సంక్షేమం కోసం అవసరమైన సహాయం అందిస్తామని తెలిపారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎన్. భాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయులు సుధారాణి, ప్రదీప్ కుమార్, రాజేంద్రం, మోహన్, శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొని దాతలను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు కూడా దాతలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ, ఈ వాటర్ కూలర్ తమకు ఎంతో ఉపయోగపడుతుందని ఆనందం వ్యక్తం చేశారు.

## ఎస్ఐఆర్ ఓటర్ల సవరణ ప్రక్రియను పరిశీలించిన ఎర్రబెల్లి ప్రదీప్ రావు



వరంగల్ తూర్పు నియోజక వర్గంలోని 41వ డివిజన్ పరిధి లోని 196, 197 పోలింగ్ బూత్‌లలో జరుగుతున్న సమ గ్ర ఓటరు సవరణ ప్రక్రియ (ఎస్ ఐ ఆర్)ను రాష్ట్ర బీజేపీ నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు శనివారం పరిశీలిం చారు. డివిజన్ అధ్యక్షుడు కర్నె వాసుదేవ్ ఆధ్వర్యంలో, బూత్ అధ్యక్షులు పోలిపాక జనార్ధన్, మైదం సుదర్శన్ సమన్వయంతో, బీఎల్ఏలు , బీఎల్‌వోలు నిర్వహిస్తున్న ఓటర్ల సవరణ కార్యక్రమాన్ని ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా బూత్ అధ్యక్షులు, బీఎల్ఏలు, బీఎల్‌వోలకు పలు సూచనలు చేశారు. ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లకు సర్ ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించాలని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని, అలాగే మరణించిన వారి పేర్లు, అనర్హులు మరియు నకిలీ ఓట్లను నిబంధనల ప్రకారం తొలగించే ప్రక్రియను పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు కర్నె రవీందర్, మంద బాబురావు, మిట్టపల్లి కపిల్, శేర్ల అనిల్, బైరి నాగరాజు, కందిమల్ల మహేష్, దీన్ దయాల్, సాంబరాజు, బక్కి రంజిత్, ఆరే కార్తీక్, గోపి తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణలో తొలిసారి సాంకేతిక విద్యకు నాంది




రంగారెడ్డి జిల్లా జన్వాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మూడు హ్యూమనాయిడ్ రోబో టీచర్లు త్వరలో బోధన ప్రారంభించనున్నాయి. ఇండస్ ఇంటర్నేషనల్ స్కూల్ భాగస్వామ్యంతో అమలవుతున్న ఈ కార్యక్రమం ద్వారా ఆధునిక బోధన, మెంటరింగ్, నాయకత్వ నైపుణ్యాల అభివృద్ధి, సాంకేతిక ఆధారిత విద్యకు కొత్త దిశ లభించనుంది. దీంతో జన్వాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలంగాణ లో ఈ సదుపాయం పొందిన తొలి ప్రభుత్వ పాఠశాలగా నిలవనుంది. తెలంగాణలో ప్రభుత్వ విద్యకు సాంకేతికతను మరింత చేరువ చేసే మరో కీలక అడుగు పడింది. సుమారు 750 మంది విద్యార్థులు చదువుతున్న రంగారెడ్డిజిల్లా జన్వాడలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో త్వరలో మూడు హ్యూమనాయిడ్ రోబోటిక్ టీచర్లు సేవలందించనున్నారు. సాధారణ తరగతి గదుల్లోనే ఈ రోబో టీచర్లు బోధనలో భాగమవ్వడం ద్వారా తెలంగాణలో ఈ తరహా సదుపాయం అందుకున్న తొలి ప్రభుత్వ పాఠశాలగా జన్వాడ జెడ్పీహెచ్ఎస్ నిలవనుంది. ఈ కార్యక్రమానికి మద్దతుగా ఇండస్ ఇంటర్నేషనల్ స్కూల్ హైదరాబాద్ తెలంగాణ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం ఎంఓయూ కుదుర్చుకుంది. జూలై 8న జరిగిన కార్యక్రమంలో పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ ఈ. నవీన్ నికోలస్, ఇండస్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపల్ ఫరీదా ఫ్రాజ్ తమ సంస్థల తరఫున ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. ఈ భాగస్వామ్యం ద్వారా విద్యార్థులకు ఆధునిక బోధనతో పాటు విద్యా సహకారం, మెంటరింగ్, నాయకత్వ నైపుణ్యాల అభివృద్ధి, పలు విద్యా కార్యకలాపాలు నిర్వహించనున్నారు. అలాగే ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు కలిసి సర్వీస్ లెర్నింగ్, స్కూల్ ట్విన్నింగ్ కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం కల్పించనున్నారు.

### ప్రభుత్వవిద్యకు సాంకేతికత ను చేరువ చేసే మరో కీలక అడుగు

తెలంగాణలో ప్రభుత్వ విద్యకు సాంకేతికతను మరింత చేరువ చేసే మరో కీలక అడుగు పడింది. సుమారు 750 మంది విద్యార్థులు చదువుతున్న రంగారెడ్డిజిల్లా జన్వాడలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో త్వరలో మూడు హ్యూమనాయిడ్ రోబోటిక్ టీచర్లు సేవలందించనున్నారు. సాధారణ తరగతి గదుల్లోనే ఈ రోబో టీచర్లు బోధనలో భాగమవ్వడం ద్వారా తెలంగాణలో ఈ తరహా సదుపాయం అందుకున్న తొలి ప్రభుత్వ పాఠశాలగా జన్వాడ జెడ్పీహెచ్ఎస్ నిలవనుంది. ఈ కార్యక్రమానికి మద్దతుగా ఇండస్ ఇంటర్నేషనల్ స్కూల్ హైదరాబాద్ తెలంగాణ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదుర్చుకుంది జూలై 8న జరిగిన కార్యక్రమంలో పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ ఈ. నవీన్ నికోలస్, ఇండస్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపల్ ఫరీదా ఫ్రాజ్ తమ సంస్థల తరఫున ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. ఈ భాగస్వామ్యం ద్వారా విద్యార్థులకు ఆధునిక బోధనతో పాటు విద్యా సహకారం, మెంటరింగ్, నాయకత్వ నైపుణ్యాల అభివృద్ధి, పలు విద్యా కార్యకలాపాలు నిర్వహించనున్నారు. అలాగే ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు కలిసి సర్వీస్ లెర్నింగ్, స్కూల్ ట్విన్నింగ్ కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం కల్పించనున్నారు. ఈ సందర్భంగా ఇండస్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపల్ ఫరీదా ఫ్రాజ్ మాట్లాడుతూ,ప్రతి విద్యార్థి తన పూర్తి సామర్థ్యాన్ని వెలికితీయడానికి అవసరమైన నాణ్యమైన విద్యను అందించే స్థిరమైన నమూనాను రూపొందించాలన్న తెలంగాణ ప్రభుత్వ లక్ష్యానికి మేము భాగస్వాములమవుతున్నందుకు సంతోషంగా ఉంది అని తెలిపారు. ఇండస్ స్కూల్స్ కమ్యూనిటీ స్కూల్ ప్రాజెక్ట్ హెడ్ శామ్యూల్ జోసెఫ్ తెలిపిన వివరాల ప్రకారం, గత ఎనిమిది నెలలుగా జన్వాడ పాఠశాల అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. పాత భవనం శిథిలావస్థలో ఉండటంతో పాటు విద్యార్థులకు సరిపడా మరుగుదొడ్లు కూడా లేకపోవడంతో, కొత్తగా జీ ప్లస్ 2 భవనాన్ని నిర్మించారు. విశాలమైన తరగతి గదులు, మెరుగైన మౌలిక సదుపాయాలతో విద్యార్థులకు అనుకూల వాతావరణాన్ని ఏర్పాటు చేశారు ఇదే తరహా అభివృద్ధి కార్యక్రమాన్ని ఐదేళ్ల క్రితం కొండకల్ ప్రభుత్వ పాఠశాల లో కూడా చేపట్టామని శామ్యూల్ జోసెఫ్ తెలిపారు. అక్కడ ప్రాథమిక పాఠశాలను పునర్నిర్మించడంతో పాటు ఉన్నత తరగతుల విద్యార్థుల కోసం సైన్స్ ల్యాబ్‌లు, కంప్యూటర్ ల్యాబ్‌లు, గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. జన్వాడ పాఠశాలను ఎంపిక చేయడానికి ఇండస్ స్కూల్ క్యాంపస్‌కు సమీపంలో ఉండటమే కాకుండా, పెద్ద సంఖ్యలో విద్యార్థులు చదువుతుండటం, మెరుగైన విద్యా వసతులు అవసరమవడం ప్రధాన కారణాలని ఆయన వివరించారు. రోబోటిక్ టీచర్ల ప్రవేశం, ఆధునిక మౌలిక సదుపాయాల కల్పనతో జన్వాడ జెడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలల్లో సాంకేతిక ఆధారిత విద్యకు ఆదర్శంగా నిలవనుందని విద్యాశాఖ అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## నేను రాగలిగితే, నువ్వెందుకు రాలేవు?": ఉద్యోగికి మేనేజర్ సమాధానంపై తీవ్ర

పుణెలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో, వరద నీటిలో చిక్కుకున్న ఓ ఉద్యోగి 'వర్క్ ఫ్రమ్ హోమ్' అనుమతి కోరగా, దానికి అతని మేనేజర్ ఇచ్చిన సమాధానం ప్రస్తుతం సోషల్ మీడియాలో తీవ్ర చర్చకు దారితీసింది. "నేను కార్యాలయానికి రాగలిగినప్పుడు, నువ్వు ఎందుకు రాలేవు?" అంటూ సదరు మేనేజర్ బాధ్యతారాహిత్యంగా బదులివ్వడంపై నెటిజన్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల తాను నివసించే ప్రాంతం జలమయమైందని, సురక్షితంగా కార్యాలయానికి చేరుకునే పరిస్థితి లేదని ఆ ఉద్యోగి తన మేనేజర్‌కు వాట్సాప్ ద్వారా వివరించాడు. సెలవు తీసుకోకుండా ఇంటి నుంచే విధులకు హాజరవుతానని విజ్ఞప్తి చేశాడు. అయితే, అందుకు మేనేజర్ స్పందిస్తూ, "ఏదో ఒక మార్గం చూసుకొని రావాల్సిందే" అని సమాధానమిచ్చినట్లు రెడిట్‌లోని 'ఇండియన్ వర్క్‌ప్లేస్' సబ్-రెడిట్‌లో పోస్ట్ చేసిన స్క్రీన్‌షాట్ల ద్వారా వెల్లడైంది. ఈ ఘటన జరిగిన రెండు నెలల తర్వాత కూడా సదరు మేనేజర్ ప్రవర్తనలో మార్పు రాలేదని, పనివేళలు ముగిసిన తర్వాత కూడా సందేశాలు పంపుతూ తన వ్యక్తిగత సమయానికి కనీస గౌరవం ఇవ్వడం లేదని బాధితుడు మరో పోస్టులో ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ వాట్సాప్ సంభాషణపై నెటిజన్లు తీవ్రంగా స్పందిస్తున్నారు. విపత్కర సమయాల్లో ఉద్యోగుల భద్రతకే ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని పలువురు సూచిస్తున్నారు. పుణె, గురుగ్రామ్ వంటి నగరాల్లో వర్షాల కారణంగా కొన్ని కంపెనీలు వర్క్ ఫ్రమ్ హోమ్‌ను ప్రోత్సహిస్తున్నప్పటికీ, ఇలాంటి ఘటనలు పునరావృతం కావడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

# అన్నదానం నుంచి స్వయం ఉపాధి వరకు.. అభయ ఫౌండేషన్ ఆదర్శ సేవలు





వరంగల్ నగరంలోని గొర్రెకుంటలో నూతనంగా నిర్మించిన గృహ సముదాయంలో అభయ ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం నిత్యాన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ట్రస్ట్ చైర్మన్ అంబు కీర్తి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, స్థానికులు, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు అండగా నిలుస్తూ అభయ ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని కొని యాడారు. నిత్యాన్నదానం తో ఆకలితో అలమటించే పేదలకు భరోసా కల్పించ డంతో పాటు, విద్య, ఉపా ధి, వైద్య రంగాల్లోనూ సేవలను విస్తరించడం ఆదర్శప్రాయమని పేర్కొ న్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ ఇలాంటి సేవా కార్యక్రమాలకు చేయూ తనిస్తే మరింత మందికి మేలు జరుగుతుందని అభిప్రాయపడ్డారు. ట్రస్ట్ చైర్మన్ అంబు కీర్తి మాట్లాడుతూ అభయ ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ప్రతిరోజూ పేదలకు నిత్యాన్నదానం నిర్వహించడం జరుగుతోందన్నారు. అంతేకాకుండా మహిళలకు స్వయం ఉపా ధి కల్పించే ఉద్దేశంతో కుట్టు మిషన్ శిక్షణ, హోమ్ ఫుడ్స్ తయారీ, పేపర్ ప్లేట్స్ తయారీ వంటి పలు ఉపాధి శిక్షణ కార్యక్రమాలను నిర్వహి స్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణల ద్వారా మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించే అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. పేద విద్యార్థులకు అవసరమైన స్టేషనరీ, పుస్తకాలు, విద్యా సామగ్రిని అందించడంతో పాటు ఆర్థిక సహాయం కూడా అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే ప్రత్యేక అవసరాలు ఉన్న ఆటిజం విద్యార్థులకు స్పీచ్ థెరపీ చికిత్సను కూడా ట్రస్ట్ ఆధ్వర్యంలో అందిస్తున్నామని వెల్లడించారు. ఇప్పటివరకు ట్రస్ట్ ద్వారా పేద కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ, పేదల వివాహాలకు ఆర్థిక సహాయం, దహన సంస్కారాల నిర్వహణకు చేయూత, వివిధ స్వయం ఉపాధి కార్యక్రమాల ద్వారా జీవనోపాధి కల్పించడం వంటి అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో మరింత విస్తృతంగా సేవా కార్యక్రమాలను చేపట్టి సమాజంలోని బలహీన వర్గాలకు అండగా నిలుస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేందర్, ఏఈఓ మోతే వేణు, అంబు ప్రసన్న, పోలేపాక శ్రీలేఖ, అభయ ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో జప్తులో ఉన్న ద్విచక్ర వాహనాలను తీసుకెళ్లాలి



వరంగల్, హనుమకొండ, కాజీపేట (ట్రై-సిటీస్) ప్రాంతాలకు చెందిన వాహనదారులకు వరంగల్ ట్రాఫిక్ పోలీసులు కీలక విజ్ఞప్తి చేశారు. గతంలో వివిధ ట్రాఫిక్ ఉల్లంఘనల కారణంగా జప్తు చేసి వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో ఉంచిన ద్విచక్ర వాహనాల యజమానులు తమ వాహనాలను వెంటనే స్వాధీనం చేసుకోవాలని సూచించారు. ద్విచక్ర వాహనాలు చిన్నపాటి ట్రాఫిక్ ఉల్లంఘనలు లేదా ఇతర కారణాలతో పోలీస్ స్టేషన్‌లో జప్తు చేయబడి ఉంటే, ఆయా వాహనాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ (ఆర్‌సీ), బీమా, డ్రైవింగ్ లైసెన్స్ తదితర అవసరమైన పత్రాలను సమర్పించి వాహనాలను తీసుకెళ్లాలని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. అలాగే డ్రంకెన్ డ్రైవ్, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపడం, పెండింగ్ చలాన్లు లేదా ఇతర ట్రాఫిక్ కేసులు ఉన్న వాహనదారులు ముందుగా వాటిని పరిష్కరించుకుని అనంతరం తమ వాహనాలను స్వాధీనం చేసుకోవాలని సూచించారు. ట్రై-సిటీస్ పరిధిలోని వాహనదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పోలీస్ స్టేషన్‌లో ఉన్న తమ వాహనాలను త్వరితగతిన తీసుకెళ్లాలని వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కోదూరి సుజాత విజ్ఞప్తి చేశారు.

## వరంగల్ చౌరస్తాలో ఘనంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు



భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలను వరంగల్ చౌరస్తాలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు శనివారం ఘనంగా నిర్వహించారు. శివనగర్ మండల అధ్యక్షుడు మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ షా, రాష్ట్ర నాయకులు గందే నవీన్‌తో పాటు పలువురు జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ నూరేళ్లు ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షిస్తూ నాయకులు కేక్ కట్ చేసి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం స్థానిక ప్రజలకు మిఠాయిలు, పండ్లను పంపిణీ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ బండి సంజయ్ కుమార్ రాజకీయ ప్రస్థానం ప్రతి కార్యకర్తకు స్ఫూర్తిదాయకమని అన్నారు. సాధారణ కార్యకర్తగా రాజకీయ జీవితం ప్రారంభించి, తన కృషి, పట్టుదల, ప్రజా సమస్యలపై నిరంతర పోరాటంతో జాతీయ ప్రధాన కార్యదర్శిగా, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా ఎదగడం గొప్ప విషయమని పేర్కొన్నారు. తెలంగాణలో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి ఆయన చేసిన అలుపెరగని కృషి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన ఉద్యమాలు పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ మార్గదర్శకంగా నిలుస్తాయని కొనియాడారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులను అధిరోహిస్తూ దేశానికి, రాష్ట్రానికి మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తాబేటి వెంకట్ గౌడ్, జిల్లా నాయకులు గడల కుమార్, బైరి నాగరాజు, కనుకుంట్ల రంజిత్ కుమార్, ఫైర్డ్ ఆనంద్, అంకాల జనార్ధన్, బైరి శ్యాంసుందర్, నోముల రతన్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మదాసు రాజు, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు కూచన క్రాంతి కుమార్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు ఎర్రగోళ్ల భరత్ వీర్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు టేకుమట్ల రేణుక, మడిపెల్లి నాగరాజు, మండల అధ్యక్షులు విప్ప సుధాకర్, బండి సుజాత, వైట్ల గణేష్, బొడకుంట్ల శివ, సుమన్, పిట్టల వెంకన్న, మెంగని నరేష్, శ్రీనాథ్, శ్రీధర్, అశోక్, అమర్, సుర శ్రీను, కృష్ణ, వీరన్న, సుంచు కేశవ్, రాజ్‌కుమార్, ముత్తినేని శ్రీను, జన్ను ప్రభాకర్, మామిడాల సతీష్‌తో పాటు బీజేపీ, బీజేవైఎం కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం, అల్పాహారం అందించాలి



ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం,అల్పాహారం అందించాలని ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ నేతలు మాదాసి సురేష్, దళిత బహుజన ఫ్రంట్(డిబీఎఫ్) జిల్లా కార్యదర్శి మాదాసి సుదర్శన్, ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు (డిఎస్పి) బాగాజీ రజనీకాంత్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం మండలంలోని నాగయ్యపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం అందిస్తున్న అల్పాహారాన్ని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను రక్షించే బాధ్యత పౌరులందరు తీసుకొని విద్యార్థుల సంఖ్యను పెంచడానికి కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. విద్యార్థుల చేత భారత రాజ్యాంగ పీఠికను చదివించారు. అలాగే అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. అంగన్వాడి కేంద్రం ద్వారా పంపిణీ చేసే పప్పు బాలామృతం కోడిగుడ్లను పరిశీలించగా పప్పు పుచ్చిపోయి రంగు మారడంతో పాటు, కోడిగుడ్లు చాలా చిన్నవిగా ఉన్న విషయాన్ని గమనించి ఐసిడిఎస్ సూపర్వైజర్ కు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేసి కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అంగన్వాడి కేంద్రం ద్వారా బాలింతలకు, చిన్న పిల్లలకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని అన్నారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జినుక సాంబలక్ష్మి అశోక్, మాజీ వార్డు సభ్యులు మాదాసి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దేవేందర్ రెడ్డి అంగన్వాడీ కార్యకర్త ఆనోద, ఆయా భాగ్యలక్ష్మి, ప్రజా సంఘాల నాయకులు మాదాసి బిక్షపతి, డాక్టర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా జిల్లావ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు




ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలోని అన్ని పట్టణ ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో జూలై 11 నుంచి 18వ తేదీ వరకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఇంచార్జ్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ఐ. ప్రకాష్ తెలిపారు. ఈ ఏడాది ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా “పిల్లలకు సరైన అంతరం ఉంటే కుటుంబాలు ఆరోగ్యంగా, సంతోషంగా ఉంటాయి” అనే అంశాన్ని ప్రధానంగా తీసుకుని ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కీర్తినగర్‌లో నిర్వహించిన అవగాహన ర్యాలీ, సమావేశంలో ప్రోగ్రామ్ అధికారి (ఎన్‌సీడీ) డా. సయ్యద్ ఇక్తాదార్ అహ్మద్ పాల్గొని మాట్లాడారు. కుటుంబ ఆరోగ్యం, తల్లి-శిశు సంక్షేమం కోసం పిల్లల మధ్య తగినంత కాన్పుల అంతరం పాటించడం అత్యంత అవసరమని ఆయన అన్నారు. సరైన కుటుంబ నియంత్రణ పద్ధతులను అనుసరించడం ద్వారా తల్లి ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు శిశు వుల ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు కూడా దోహదపడుతుందని వివరించారు. దంపతులు తమ అవసరాలకు అనుగుణంగా తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతులను వినియోగించుకోవాలని సూచించారు. పురుషుల కోసం కండోమ్‌లు, మహిళల కోసం ఓరల్ కాంట్రాసెప్టివ్ మాత్రలు, ఛాయ మాత్రలు, అంతర ఇంజెక్షన్, కాపర్-టి, ఐయూసీడీ వంటి సురక్షితమైన కుటుంబ నియంత్రణ పద్ధతులు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో పూర్తిగా ఉచితంగా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రజలు సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలను సంప్రదించి వైద్యుల సలహాలు తీసుకుని తగిన సేవలను వినియోగించుకోవాలని కోరారు.అదేవిధంగా కుటుంబ నియంత్రణ శాశ్వత పద్ధతులైన పురుషులకు నో-స్కాల్పెల్ వెసెక్టమీ, మహిళలకు ట్యూబెక్టమీ వంటి సేవలు కూడా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. కుటుంబ పరిస్థితులు, ఆరోగ్య పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని వైద్యుల సూచన మేరకు సరైన కుటుంబ నియంత్రణ విధానాన్ని ఎంచుకోవాలని దంపతులకు సూచించారు. జిల్లాలోని అన్ని ఆరోగ్య కేంద్రాల్లో వారం రోజుల పాటు ర్యాలీలు, అవగాహన సదస్సులు, కౌన్సెలింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తూ కుటుంబ నియంత్రణ, తల్లి-శిశు ఆరోగ్యం, జనాభా నియంత్రణ ప్రాధాన్యతపై ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు డా. హుస్సేన్, స్టాటిస్టికల్ అధికారి ప్రసన్న, డిప్యూటీ డెమో వెంకటేశ్వర్లు, సి.ఓ. విఠల్, ఇతర ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## గుజరాత్‌లో కొండపై ఉన్న 11 ఏళ్ల బాలుడిని ఎత్తుకెళ్లి చంపేసిన సింహం

గుజరాత్‌లోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం గిర్నార్ కొండపై పెను విషాదం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులతో కలిసి దర్శనానికి వెళ్లిన 11 ఏళ్ల బాలుడిపై సింహం దాడి చేసి ప్రాణాలు తీసింది. శనివారం తెల్లవారుజామున వందలాది మంది భక్తులు చూస్తుండగానే ఈ దారుణ ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదం నేపథ్యంలో అటవీ శాఖ అధికారులు గిర్నార్ యాత్రను తక్షణమే నిలిపివేశారు. ఖేడా జిల్లాకు చెందిన మయూర్ చౌహాన్ (11) తన కుటుంబ సభ్యులతో కలిసి గిర్నార్ కొండను ఎక్కుతుండగా ఈ ప్రమాదం సంభవించింది. శనివారం ఉదయం యాత్ర మార్గంలోని 50వ మెట్టు సమీపానికి చేరుకోగానే, పొదల్లో మాటు వేసిన సింహం ఒక్కసారిగా బాలుడిపై దాడి చేసి అడవిలోకి లాక్కెళ్లింది. కుటుంబ సభ్యులు, తోటి యాత్రికులు భయంతో కేకలు వేసినప్పటికీ ఫలితం లేకపోయింది. సమాచారం అందుకున్న అటవీ శాఖ అధికారులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని గాలింపు చర్యలు చేపట్టారు. దాడి జరిగిన ప్రాంతానికి సుమారు 100 మీటర్ల దూరంలో బాలుడి శరీర భాగాలను గుర్తించారు. అనంతరం ఆ ప్రాంతంలో సంచరిస్తున్న మూడు సింహాలను అధికారులు బంధించి, సక్కర్‌బాగ్ జూకు తరలించారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com